
జనసేనకు ఒడా చైర్మన్..

మరో కీలకమైన ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఒడా) చైర్మన్ పదవి చర్చకు రాగా దానిని జనసేనకు ఇవ్వాల్సి ఉంటుందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మిగతా వారి దృష్టికి తీసుకురాగా అందరూ అంగీకరించినట్లు సమాచారం. అయితే ఒడా చైర్మన్ అభ్యర్థి ఎవరన్నది జనసేన పార్టీ సూచన మేరకు ఇవ్వాలన్న అభిప్రాయానికి వచ్చారు.

" అభివృద్ధి పనులు, పార్టీ కార్యక్రమాలు, నామినేటెడ్ పోస్టులు ఇలా ఏ విషయంలోనైనా అందరం ఐక్యంగా ముందుకు పోదాం. ఒక్కమాటపై నడుద్దాం.. ఇదీ అమరావతిలోని మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించి జరిగిన కీలక భేటీలో నేతల మధ్య సాగిన చర్చ. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, అందుకు ఒక ప్రణాళిక ప్రకారం కార్యాచరణ ఉండాలని అందరూ నిర్ణయించారు. అలాగే సహకార, సాగునీటి సంఘాల ఎన్నికలు, పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు జిల్లా స్థాయిలో ఉండే పలు రకాల పదవులపై విస్తృత చర్చ సాగింది. నామినేటెడ్ పదవుల విషయంలో అన్ని ప్రాంతాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. "


అమరావతిలోని మంత్రి గొట్టిపాటి క్యాంపు కార్యాలయంలో సమావేశమైన ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు

- అమరావతిలో మంత్రి గొట్టిపాటి క్యాంపు ఆఫీసులో ప్రత్యేక సమావేశం
- 12 జిల్లా స్థాయి పోస్టుల్లో ఒడా చైర్మన్ పదవి జనసేనకు
- మిగిలిన పదవులు అన్నిప్రాంతాలకూ ప్రాధాన్యం
- మంత్రి నిమ్మలతో కలిసి 29న వెలిగొండ సందర్శన
- సహకార, సాగునీటి సంఘాల ఎన్నికలపైనా దృష్టి
- భారీగా పార్టీ సభ్యత్వం చేర్పించాలని నిర్ణయం

ఐక్యంగా

ఏకాభిప్రాయంతో కీలక పదవులు

మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల నిర్ణయం

ఒంగోలు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : 'ఉమ్మడి జిల్లాకు సంబంధించి అభివృద్ధి అంశాలపైనా, రాజకీయ కార్యక్రమమైనా, నామినేటెడ్ పదవులైనా ఏ అంశంలోనైనా ఐక్యంగానే సాగాలి. ఏకాభిప్రాయంతోనే కీలక పదవుల ఎంపిక జరిగేలా చూడాలి' అని ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు నిర్ణయించుకున్నారు. అమరావతిలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఉమ్మడి జిల్లా టీడీపీ నేతల ప్రత్యేక సమావేశం జరిగింది. మంత్రులు రవికుమార్, డాక్టర్ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఏలూరి సాంబశివరావు, ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఇన్‌చార్జిలు గుడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మిలతో పాటు ఎంపీ మాగుంట తరఫున సురేష్‌రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్‌లు ఈ భేటీలో పాల్గొన్నారు. జిల్లాకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చ సాగింది.

మిగతా పదవుల్లోనూ..

మిగిలిన పదవులు విషయంలో అన్ని ప్రాంతాలకు సమప్రాధాన్యత దక్కేలా అందులో ఒక్కొక్క నియోజకవర్గానికి ఒకటి ఉండేలా చూడాలన్న నిర్ణయానికి వచ్చిన వారు తదనుగుణంగా అందరూ ఐక్యంగా ఏకాభిప్రాయంతో ఆయా పదవులకు పేర్లను ప్రతిపాదించి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని, సీఎం ఏ నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నారు. ప్రస్తుతం సాగునీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా ఆ అంశంపై దృష్టిపెట్టాలని మంత్రులు, మిగిలిన నేతలకు సూచించారు.

ఎన్నికలు వచ్చాకే పీడీసీసీబీ చైర్మన్

ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉండే పీడీసీసీ బ్యాంకు, డీసీఎంఎస్, ఒడా చైర్మన్లతో పాటు గ్రంథాలయ, పొగాకు సమాఖ్య, కోల్ సొసైటీ, వక్ఫ్‌బోర్డు తదితర 12 సంస్థల చైర్మన్ల నియామకాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి. అందులో కొన్ని ఎన్నికల ద్వారా, మరికొన్ని నామినేటెడ్ పద్ధతిలో భర్తీ అయ్యేవి ఉండగా కీలకమైన పీడీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ల ఎంపికపై చర్చలో డీసీసీబీకు చైర్మన్‌గా డాక్టర్ కామేపల్లి సీతారామయ్యకు అవకాశం ఇవ్వాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అందరికీ విజ్ఞప్తి చేశారు. ఆ విషయంలో

మిగతా 6వ పేజీలో...

న్యాయం కావాలి

- భర్త మోసం చేశాడంటూ పిల్లలతో కలిసి వివాహిత నిరసన
- కలెక్టరేట్ ఎదుట ఆకస్మిక ఆందోళన
- సర్దిచెప్పి స్టేషన్‌కు తీసుకెళ్లిన ఎస్ఐ

6

డీఆర్వోగా ఓబులేష్ నియామకం



ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో)గా బి.చిన్న ఓబులేష్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. నెల్లూరు జిల్లా టీజీపీ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఓబులేష్‌ను ఇక్కడ డీఆర్వోగా నియమించారు. ఇక్కడ డీఆర్వోగా పనిచేస్తున్న రామిశెట్టి శ్రీలతను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులైన ఓబులేష్ నాలుగు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో ఆయన జిల్లాలో పనిచేశారు. కందుకూరుతోపాటు కొద్దికాలం పాటు జిల్లా రెవెన్యూ అధికారిగా కూడా పనిచేసిన అనుభవం కూడా ఉంది.

కంభం ఎస్‌డీసీ బదిలీ

వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో కంభం ఆర్‌అండ్‌ఆర్ యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న దేశిరెడ్డి నాగజ్యోతి బదిలీ అయ్యారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు ఆర్డీవోగా ఆమెను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

డీఈవో సుభద్ర బదిలీ


బదిలీ అయిన సుభద్ర


డీఈవోగా కిరణ్ కుమార్

విద్యాశాఖాధికారిగా కిరణ్‌కుమార్

ఒంగోలు విద్య, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర బదిలీ అయ్యారు. ఆమెకు ఎక్కడా పోస్టింగ్‌దక్కలేదు. ఆమెను ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని అధికారులు చెప్పారు. ఈ మేరకు పాఠశాల విద్యా ముఖ్యకార్యదర్శి కోన శశిధర్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. కొత్త డీఈవోగా గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ సీనియర్ అధ్యాపకులు ఎ.కిరణ్‌కుమార్‌ను నియమించారు.

తీవ్ర వ్యతిరేకత, అనేక ఆరోపణలు

డీఈవో సుభద్ర పనితీరుపై జిల్లాలో తీవ్ర వ్యతిరేకత వచ్చిన విషయం తెలిసిందే. ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు ఆమె పనితీరుతో విసిగిపోయారు. అవినీతి ఆరోపణలూ తక్కువేమి కాదు. పాఠశాలల ప్రారంభ అనుమతులు, గుర్తింపు ఉత్తర్వుల కోసం డీఈవో భారీ మొత్తంలో వసూలు చేసినట్లు పాఠశాల విద్య ఆర్జేడీ లింగేశ్వరరెడ్డికి ఫిర్యాదు అందింది. దీనిపై ఆయన డీఈవోకు సంజాయిషీ నోటీసులు జారీచేశారు. అనర్హులకు ఉత్తమ సేవా అవార్డులకు సిఫార్సు చేసి కలెక్టర్‌తో మాటపడ్డారు. విజయవాడ వరద బాధితుల కోసం సేకరించిన విరాళాల్లో గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ పాఠశాల విద్య కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి స్వయంగా ఒంగోలు వచ్చి విచారణ నిర్వహించి కమిషనర్‌కు నివేదిక సమర్పించారు. జిల్లాలోని రాజకీయ నాయకులు కూడా డీఈవో బదిలీ కోసం ఎదురుచూశారు. ఆమెను సెలవుపై వెళ్లాలని కూడా ఆదేశించారు. అలాగే కార్యాలయ సిబ్బందిని సైతం ఆమె ఇబ్బంది పెట్టారు. ఈ నేపథ్యంలో అందరూ డీఈవో

మిగతా 6వ పేజీలో...

వంటింటి ధమాకా



- జిల్లాలో మహిళలకు ఉచిత గ్యాస్
- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకం అమలు
- జిల్లావ్యాప్తంగా 6.56లక్షల మందికి లబ్ధి
- ఎన్నికల హామీని అమలు చేస్తున్న చంద్రబాబు

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలుకు రంగం సిద్ధమైంది. అందుకు అవసరమైన కసరత్తును కూడా పూర్తిచేశారు. దీపావళి నుంచి మహిళలకు పండుగ కానుకగా ముఖ్యమంత్రి ఇవ్వనున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నిరకాల నిత్యావసర సరుకుల ధరలతోపాటు గ్యాస్ ధరలు కూడా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాల పేరుతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా

మిగతా 6వ పేజీలో...

ఎరువుల కొరత రానివ్వొద్దు



కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

6

ఎక్సైజ్ నిధులు గోల్‌మాల్‌పై కేసు నమోదు

కానిస్టేబుల్ రమణతోపాటు మరో ఎనిమిది మందిపై ఫిర్యాదు

నెలకు కోటి



కాసులు కురిపిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా

దందా యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకోని అధికారులు

గిద్దలూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో రేషన్‌బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. మామూళ్ల మత్తులో పడి అధికారులు ఈ దందావైపు కన్నెత్తి చూడడం మానేశారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ మద్దతుదారులు వారికి తెలిసిన వ్యాపారులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. నియోజకవర్గం మొత్తం మీద ప్రతినెలా కోటి రూపాయలకు పైగానే అక్రమార్కులు లాభం పొందుతున్నట్లు తెలిసింది.

కిలో రూ.15 వరకు కొనుగోలు

గతంలో రేషన్‌బియ్యాన్ని వినియోగదారుల నుంచి కిలో రూ.10, నుంచి రూ.12 వరకు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ఆ ధరలు పెరిగాయి. బయట మార్కెట్‌లో మంచి బియ్యం, సన్నబియ్యం రేట్లు ఆకాశాన్ని తాకాయి. దీంతో రేషన్ బియ్యానికి కూడా డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం కిలో రేషన్ బియ్యాన్ని రూ.14 నుంచి రూ.15 వరకు వినియోగదారుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు కిలో రూ.18 రూపాయల ప్రకారం లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రూ.18కి కొనుగోలు చేసిన బియ్యాన్ని మిల్లర్లకు రూ.22 నుంచి రూ.23 వరకు విక్రయిస్తున్నారు.


కంభంలో పట్టుబడిన బియ్యం లారీ(ఫైల్)

నెల్లూరు, కాకినాడ పోర్టులకు తరలింపు

మిల్లర్లు వాటిని పాలిష్ చేసి నెల్లూరు, కాకినాడ పోర్టుల ద్వారా, కర్ణాటక నుంచి ఇతర ప్రాంతాలకు మళ్లించి సొమ్ము చేసుకుంటున్నారు. వినియోగదారుల నుంచి కిలోల వంతున కొనుగోలు చేసే చిరు వ్యాపారులు వందలమంది ఉండగా వీరికి నెలకు మొత్తం మీద రూ.25లక్షల దాకా మిగులుతోంది. చిరువ్యాపారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే బడా వ్యాపారులకు నెలకు రూ.35 లక్షల వరకు మిగులుతున్నట్లు తెలిసింది. ఈ బడా వ్యాపారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే మిల్లర్లకు రూ.40 లక్షల వరకు మిగులుతున్నట్లు అంచనా. అంటే సుమారు నెలకు కోటి రూపాయల మేర అన్ని విభాగాల లోనూ,

మిగతా 6వ పేజీలో...

ఎస్సీ కార్పొరేషన్‌లో రూ.4.2 కోట్ల విలువైన వాహనాలకు తుప్పు



అల్లుకున్న నిర్లక్ష్యం

7



బౌద్ధ ఆరామం.. అజరామరం

- 1965లో బయట పడిన స్థూపం ఆనవాళ్లు
- విశ్రాంతి కోసం బౌద్ధక్షేత్ర నిర్మాణం
- 1972లో పురావస్తు శాఖకు అప్పగింత
- హీనయాన క్షేత్రంగా గుర్తింపు

7

నెలకు కోటి

(5వ పేజీ తరువాయి)

వ్యాపారులకు రేషన్‌బియ్యం ద్వారా ఆదాయం లభిస్తున్నట్లు కనిపిస్తుంది. గత వైసీపీ హయాంలో రేషన్‌బియ్యం అక్రమార్కులు ఎక్కువగా కడప జిల్లాకు తరలించి అమ్ముకునేవారు. ప్రభుత్వం మారగానే కడప జిల్లా వ్యాపారులు కొద్దికాలం నుంచి ఈ ప్రాంతంలోని రేషన్‌బియ్యం కొనడం ఆపేశారు. ప్రస్తుతం సింగరాయకొండ, నంద్యాల ప్రాంతాలకు చెందిన బడా వ్యాపారులు ఈ ప్రాంతం నుంచి రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి నెల్లూరు పోర్టుకు తరలిస్తున్నట్లు తెలిసింది.

ఇక్కడే ప్యాకింగ్

వినియోగదారుల నుంచి వివిధ మార్గాలలో సేకరించిన రేషన్‌బియ్యాన్ని బేస్తవారపేట, కంభం ప్రాంతాలలోని రెండు రైస్‌మిల్లులలో కొంత స్టాక్‌ను పాలిష్ చేస్తున్నట్లు తెలిసింది. పాలిష్ చేసిన రేషన్‌బియ్యాన్ని 25 కిలోల కొత్త బ్యాగులలో నింపి దర్జాగా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. ఇటీవల గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యాపారులు గిద్దలూరు ప్రాంతంలో సేకరించిన రేషన్‌బియ్యాన్ని యథేచ్ఛగా కొనుగోలు చేస్తున్నారు. ఆ ప్రాంతంలోని కొన్ని రైస్‌మిల్లులలో ప్యాకింగ్ చేయించుకుని మిని, పెద్ద లారీలలో, అర టిపండ్ల లోడు జీపులలో నంద్యాల, గుంటూరు ప్రాంతాలకు తరలించి లబ్ధిపొందుతున్నారు. గతంలో రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసిన అక్రమార్కులు ఇతర జిల్లాలకు తరలించి మిల్లర్లకు అమ్ముకుని లబ్ధిపొందే వారు. కానీ ప్రస్తుతం బడా వ్యాపారులే ఇక్కడకు వచ్చి స్థానిక అక్రమార్కుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. వీరికి డబ్బులు కూడా వెంటనే చెల్లిస్తుండడంతో స్థానిక అక్రమార్కులకు సులభంగానే డబ్బులు పొందుతున్నారు. దీంతో రేషన్‌బియ్యాన్ని కొని అమ్మితే వెంటనే డబ్బు వస్తోంది. దీంతో ఈ అక్రమ వ్యాపారం చేసే వారి సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది. నియోజకవర్గం మొత్తం మీద ఇతర ప్రాంతాలకు ప్రతినెలా సుమారు 750 టన్నుల మేర తరలిపోతుండగా మరో 500 టన్నుల రేషన్‌బియ్యం మాత్రం ఇక్కడి హోటళ్ల యజమానులు దోశ పిండిగా మార్చి, చిరువ్యాపారులు బోండాలు తినుబండారాల కింద మార్చి జీవనం సాగిస్తున్నారు. కేవలం 40 శాతం మంది మాత్రమే రేషన్‌బియ్యాన్ని సొంత అవసరాలకు వినియోగిస్తుండగా మిగతా 60 శాతం ఇలా అక్రమ పద్ధతిలో తరలిపోతోంది.

డీఈవో సుభద్ర బదిలీ

(5వ పేజీ తరువాయి)

ఎప్పుడు బదిలీ అవుతుందా అని ఎదురుచూశారు. వారి ఎదురుచూపులు ఫలించి సుభద్ర బదిలీ అయ్యారు. ఆమెపై ఆరోపణల నేపథ్యంలోనే పోస్టింగ్ కూడా ఇవ్వలేదని సమాచారం. వెంటనే రిలీవ్ అయ్యి పోస్టింగ్ కోసం ప్రభుత్వానికి రిపోర్టు చేయమని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కొత్త డీఈవోగా కిరణ్‌కుమార్

నూతన డీఈవోగా గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ సీనియర్ అధ్యాపకులు ఎ.కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. కిరణ్‌కుమార్ బోయపాలెం డైట్‌లో లెక్చరర్‌గా సుదీర్ఘకాలం పనిచేశారు. జిల్లాలో షైనంపాడు డైట్ లెక్చరర్‌గా, ప్రిన్సిపాల్‌గా, మార్కాపురం, పర్చూరు ఉపవిద్యాధికారిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. గుంటూరు జిల్లా సత్తెనపల్లి ఉపవిద్యాధికారిగా, సర్వశిక్షా అభియాన్‌లో ఏఎంఓగా కూడా కిరణ్‌కుమార్ పనిచేశారు.

అర్చక పరీక్షల దరఖాస్తు గడువు పెంపు

ఒంగోలు(కల్చరల్), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ దేవదాయశాఖ నిర్వహించే ఆగమ పరీక్షల దరఖాస్తు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పెంచినట్లు ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ (అర్చక) సంఘం జిల్లా అధ్యక్షుడు పణతుల మాధవశర్మ, ప్రధాన కార్యదర్శి స్వర్ణ సురేష్, కోశాధికారి బడ్డిపూడి ఉమాశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయం కావాలి

● భర్త మోసం చేశాడంటూ పిల్లలతో కలిసి వివాహిత నిరసన ● కలెక్టరేట్ ఎదుట ఆకస్మిక ఆందోళన ● సర్దిచెప్పి స్టేషన్‌కు తీసుకెళ్లిన ఎస్ఐ

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంటే ఇద్దరు ఆడ పిల్లలు పుట్టిన తర్వాత భర్త మోసం చేశాడు. తనను వదిలేసి మరో మహిళతో ఉంటున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జరుగుమల్లి మండలం కామేపల్లికి చెందిన కనపర్తి హర్షవర్ధిని ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ఇన్‌గేటు వద్ద ఆకస్మికంగా తన ఇద్దరు పిల్లలతో కలిసి కూర్చొని న్యాయం చేయాలని గురువారం మధ్యాహ్నం 12గంటలకు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా హర్షవర్ధిని మాట్లాడుతూ తాను కామేపల్లికి చెందిన నవీన్‌ను ప్రేమించి వివాహం చేసుకున్నానని తెలిపారు. ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన తర్వాత తనను వదిలేసి మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తమను అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని కన్నీరుపెట్టుకున్నారు. ఈ విషయంపై పలు పర్యాయాలు ఎస్పీకి, సింగరాయకొండ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. దీంతో తాను విధి లేక కలెక్టరేట్ ఎదుట బైఠాయించాల్సి వచ్చిందని తెలిపారు. తనకు న్యాయం చేసి ఆదుకోవాలని విన్నవించారు. ఈ విషయం తెలిసిన వెంటనే టూటౌన్ ఎస్ఐ శ్రీనివాసరావు అక్కడికి చేరుకొని హర్షవర్ధినితో మాట్లాడారు. న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆందోళనను విరమించాలని సూచించారు. ఈ విషయమై ఎస్ఐ సంబంధిత అధికారులతో మాట్లాడారు. వారికి హోటల్‌లో భోజనాలు పెట్టించి టుటౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నవీన్‌పై ఇప్పటికే రౌడీషీట్ నమోదైందన్నారు. నవీన్‌కు వివాహ సమయంలో ఇచ్చిన కట్నం డబ్బులు, బంగారం ఇప్పించాలని కోరిందని ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.



ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న హర్షవర్ధిని

మోటార్ బైక్‌లు, గంజాయి అమ్మకాల దొంగల ముఠా అరెస్ట్

● 2 కేజీల సరుకు స్వాధీనం ● రూ.7 లక్షల విలువగల 13 వాహనాలు సీజ్ ● వివరాలు వెల్లడించిన సీఐ హజరత్తయ్య

సింగరాయకొండ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మోటార్ బైక్‌లను చోరీ చేసి అమ్మేస్తూ.. తద్వారా వచ్చే నగదు తమ చెడు వ్యసనాలకు సరిపోక గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను సింగరాయకొండ సీఐ చావా హజరత్తయ్య, ఎస్సై బి. మహేంద్ర అరెస్ట్ చేశారు. వారి నుంచి 2 కేజీల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రూ.7 లక్షల విలువగల 13 మోటార్ బైక్‌లను సీజ్‌చేశారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో గురువారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ ఆ కేసు వివరాలు చెప్పారు. ఆయన మాటల్లోనే.. చిలకలూరిపేటకు చెందిన కుంభా గోపి, ఉయ్యాల రవి, గుంటూరు జిల్లా తెనాలి టౌన్‌కు చెందిన చుక్కా నాగగోపిచంద్, కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామానికి చెందిన కోడూరి సుబ్బారెడ్డి, పంగలూరికి చెందిన రాగిబోయిన వాసుబాబు చెడు వ్యసనాలకు బానిసై మోటార్ బైక్‌ల దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరు పలు కేసుల్లో జైలు జీవితాన్ని గడిపివచ్చారు. వారిలో కుంభా గోపి, ఉయ్యాల రవి ఇరువురు కలిసి 12 బైక్‌లు దొంగతనం చేశారు. వీటిల్లో ఐదింటిని మోటుమాల గ్రామానికి చెందిన కోడూరి సుబ్బారెడ్డి, మూడింటిని పంగులూరికి చెందిన రాగిబోయిన వాసుబాబుకి, ఒక్కొక్క బైక్‌ను రూ.5వేల నుంచి రూ.10 వేలు వరకూ విక్రయించారు. తద్వారా వచ్చిన నగదు తమ ఖర్చులకు, జల్సాలతోపాటు కేసులు వాదించే లాయర్ ఫీజులకు సరిపోవడంలేదని రూటుమార్చి గంజాయి అక్రమ అమ్మకాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో వీరికి తెనాలికి చెందిన చుక్కా నాగ గోపిచంద్ గంజాయి అమ్మకాలకు జతకలిశాడు. నాలుగు రోజుల క్రితం గోపి, రవి ఆంధ్రా- ఒరిస్సా సరిహద్దుకు వెళ్లి కేజీ రూ.2వేల చొప్పున 2కేజీల గంజాయిను కొనుగోలు చేశారు. గురువారం గోపి, రవి, నాగ గోపిచంద్ ముగ్గురు కలిసి స్థానిక జాతీయ రహదారిపై (రన్‌వే) పోలేరమ్మ గుడి సమీపంలో గంజాయిను చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ఒక్కొక్క ప్యాకెట్‌ను రూ.200కు విక్రయించడానికి సిద్ధం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 2కేజీల గంజాయి, 4 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు తెలిపిన సమాచారం మేరకు కోడూరి సుబ్బారెడ్డి వద్ద 5, వాసుబాబు వద్ద 3 బైక్‌లను సీజ్ చేసి ఇరువురును అదుపులోకి తీసుకున్నారు.ఈ ముఠాను చాకచక్యంగా పట్టుకున్నందుకు సీఐ, ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బందిని ఎస్పీ దామోదర్, డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ హజరత్తయ్య,

అర్హులైన వీఆర్వోలకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నియామకం ద్వారా గ్రామరెవెన్యూ అధికారులుగా నియమితులైన వీఆర్వోలకు ఉద్యోగోన్నతులు కల్పించాలని ఏపీ డైరెక్టు రిక్రూట్‌మెంట్ వీఆర్వోస్ అసోసియేషన్ నాయకులు కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. 2012, 2014 రిక్రూట్‌మెంట్ ద్వారా రెవెన్యూ అధికారులుగా ఉద్యోగాలు పొందామని, అప్పటి నుంచి ఎలాంటి రిమార్కు లేకుండా పని చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2022లో మొదటి విడతగా 38 మందికి ఉద్యోగోన్నతలు వచ్చాయని తెలిపారు. ఉద్యోగోన్నతి పొందిన నాటి నుంచి రెండేళ్లలోపు సర్వే పరీక్ష, డిపార్ట్‌మెంట్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించాలన్నారు. లేనిపక్షంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా రివర్షన్ తీసుకోవాల్సి ఉందని జేసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నిబంధనల ప్రకారం జిల్లాలో 38 మంది ఉద్యోగోన్నతులు పొందగా అందులో 16 మంది నిర్ణీత సమయంలో టెస్టులు రాసి ఉత్తీర్ణులై ప్రొబేషన్ పూర్తిచేసుకోగా మిగిలిన 22మంది ప్రమోషన్ పొందిన వారు పరీక్షలు పాసు కాకపోయినా వారిని ఇంకా వెనక్కు పంపకుండా అలాగే సీనియర్ అసిస్టెంట్లుగా కొనసాగుతున్నారని జేసీకి వివరించారు. కొన్ని జిల్లాలో రివర్షన్ కూడా ఇచ్చారని, కానీ మన జిల్లాలో మాత్రం ఇంత వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. అందువల్ల వారి స్థానంలో ఇంకా జిల్లాలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను అర్హులైన వారికి ఉద్యోగోన్నతలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి.సుబ్బారెడ్డి, అబ్దుల్‌రహిమ్, పవన్‌కుమార్, నారపరెడ్డి, బి.సుధాకర్, గాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జేసీ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్వోలు



ఆక్రమణల వల్ల రోడ్డుపై నిలిచిన మురుగును పరిశీలిస్తున్న అధికారులు

వారం రోజుల్లో అక్రమ కట్టడాలు తొలగించాలి

మార్కాపురం వన్‌టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రధాన వీధులపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను వారంరోజుల్లో తొలగించాలని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాథ్ ఆదేశించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో నుంచి పాత బస్టాండ్ వరకు ప్రధాన వీధుల్లో నిబంధనలకు విరుద్ధంగా రహదారిపై, సైడు కాలువలపై నిర్మించిన ఆక్రమణలు ఆయన పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అక్రమ కట్టడాలు గుర్తించి నోటీసులు ఇచ్చారు. మార్కింగ్ వేశారు. పట్టణంలోని అన్ని వీధులలో ఆక్రమణలు తొలగించాలని, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, సీఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో బాలినేని పాత్ర?

● పవన్‌తో బేటీ అయిన మాజీమంత్రి

● పలు అంశాలపై విస్తృత చర్చ

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని పార్టీలో ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టిసారించారు. ఆ మేరకు బుధవారం రాత్రి బాలినేని పవన్‌కళ్యాణ్ మధ్య పలు అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వైసీపీని వీడి ఆ పార్టీలో చేరిన తర్వాత బాలినేని తొలిసారి పవన్‌కళ్యాణ్‌తో భేటీ కావటం ఇదే. ఇటీవల కొత్తగా ఆ పార్టీలో చేరిన నాయకులను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై పవన్‌కళ్యాణ్ దృష్టిసారించి కొన్ని చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఆ పార్టీలో ఇటీవల చేరిన మాజీ ఎమ్మెల్యే ఉదయభానుకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఇది జరిగిన కొద్దిరోజులకే బాలినేని పవన్‌తో భేటీ కావటం విశేషం. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ భేటీలో రాష్ట్రంలో, జిల్లాలో రాజకీయ పరిస్థితులు, జనసేన పార్టీ పరిస్థితి, కార్యక్రమాల నిర్వహణపై వారి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. అందులో భాగంగా తొలుత పవన్ మాట్లాడుతూ కేంద్రంలోని పెద్దలు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న జనసేనకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేసినట్లు సమాచారం. జనసేన కార్యక్రమాల చర్చ జరగ్గా బాలినేని జిల్లాలో అవసరమైన మేరకు తాను పార్టీ పటిష్ఠం కోసం పనిచేస్తూ పార్టీలో మీరు ఏ బాధ్యతలు ఇచ్చినా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పినట్లు సమాచారం. ఆ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం బాలినేనిని ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ఒక నిర్ణయం తీసుకుంటానని పవన్ చెప్పినట్లు తెలిసింది. వివిధ వర్గాల నుంచి పార్టీకి మద్దతు పెంచే కార్యక్రమాలను చేపడుతూనే కూటమిలోని టీడీపీ, బీజేపీలతో సమన్వయంతో ముందుకు పోయేలా కార్యక్రమాలు తీసుకోవాలనే అభిప్రాయం పవన్ వ్యక్తం చేసినట్లు సమాచారం. వీరి మధ్య చర్చల్లో జనసేన వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న లింగమనేని రమేష్ కూడా పాల్గొన్నారు. తెలిసిన సమాచారం మేరకు కొన్ని కీలకమైన బాధ్యతలను బాలినేనికి అప్పగిస్తూనే జిల్లాలో ముందు నుంచి ఉన్న జనసేన నాయకులను సమన్వయంగా ముందుకు తీసుకెళ్లే విషయంపై పవన్ కొన్ని సూచనలు చేసినట్లు తెలిసింది. పార్టీలో చేరిన తర్వాత ఇప్పటి వరకు బాలినేని మౌనంగా ఉండటంతో అతనికి జనసేనలో ప్రాధాన్యత లభిస్తుందా లేదా అనే అనుమానాలు ఇప్పటికే వ్యక్తమయ్యాయి. అయితే పవన్‌తో బేటీ అనంతరం భవిష్యత్తులో జనసేన పక్షాన బాలినేనికి రాజకీయ ప్రాధాన్యత ఉండవచ్చని భావిస్తున్నారు.

రైతులు పంటల బీమా చేయించుకోవాలి

● కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 2024-25 రబీ సీజన్ వరి పంటకు డిసెంబరు నెలాఖరులోపు రైతులు పంటల బీమా చేయించుకోవాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా కోరారు. అమరావతి సచివాలయం నుంచి వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి తిమ్మయ్య, ఇతర ఉన్నతాధికారులు గురువారం జిల్లా కలెక్టర్లు, ఏసీలు, వ్యవసాయఅనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంటకు డిసెంబరు 31లోపు, జొన్న, శనగ, మినుము, మొక్కజొన్న, మిరప పంటలకు డిసెంబరు 15లోపు ప్రభుత్వం నిర్ణయించిన బీమా ప్రీమియం చెల్లించేలా చూడాలన్నారు. పంట రుణాలు తీసుకునే సమయంలోనే ప్రీమియం డబ్బులను బ్యాంకులు మినహాయించుకునేలా రైతులు అంగీకారం తెలపవచ్చని తెలిపారు. రుణాలు తీసుకోని వారు విడిగా కూడా చెల్లించవచ్చన్నారు. రైతులకు బీమాపై విస్తృత అవగాహన కల్పించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ, అధికారులు శ్రీనివాసరావు, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో పంటలకు అవసరమైన ఎరువుల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మార్క్‌ఫెడ్, ఏపీఎంఐసీ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏ పంట సాగు చేస్తారు, అందుకు అవసరమైన ఎరువుల డిమాండ్ ఎంత? మార్క్‌ఫెడ్ నుంచి జిల్లాకు ఎంత సరఫరా అవుతుంది తదితర వివరాలతో ప్రతిరోజు తనకు నివేదికను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని, ప్రస్తుతం అవసరమైనవి రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆమె మాట్లాడుతూ ఎరువుల డిమాండ్, సరఫరాను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే ఉద్యాన పంటలకు సంబంధించి కూడా రైతులకు ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అధికారులు శ్రీనివాసరావు, గోపీచంద్, రమణ, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ పాల్గొన్నారు.

ఎక్సైజ్ నిధులు గోల్‌మాల్‌పై కేసు నమోదు

● కానిస్టేబుల్‌తోపాటు మరో ఎనిమిది మందిపై ఫిర్యాదు

● రెండు ఎలైట్ మాల్స్‌లో రూ.2.34 కోట్లు మాయం

ఒంగోలు క్రైం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఎక్సైజ్ శాఖలో నిధులు గోల్‌మాల్‌పై మల్లగుల్లాలు పడ్డ అధికారులు ఎట్టకేలకు బుధవారం రాత్రి ఒంగోలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒంగోలులో ఉన్న రెండు ఎలైట్ మాల్స్‌లో రూ.2.34 కోట్లు గోల్‌మాల్ అయినట్లు, అందుకు బాధ్యులు వెరిఫికేషన్ అధికారిగా ఉన్న కానిస్టేబుల్ రమణ, అక్కడ పనిచేస్తున్న ఇరువురు సూపర్‌వైజర్లు, ఆరుగురు సేల్స్‌మెన్లు అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనెల 17న మద్యం మాల్స్‌లో తనిఖీలు చేసిన అధికారులు నిధులు గోల్‌మాల్ అయినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. వారం రోజులుపాటు మల్లగుల్లాలు పడి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాఖాపరమైన విచారణ పేరుతో నాన్చుడు ధోరణి అవలంభించారు. చివరకు ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు క్రిమినల్ కేసు కోసం ఫిర్యాదు చేశారు. అయితే రోజూ సుమారు రూ.5లక్షల టర్నోవర్ ఉన్న మద్యం మాల్స్‌పై అధికారుల పర్యేక్షణ లేకపోవడాన్ని శాఖాపరమైన విచారణలో గుర్తించారు. ఈ మేరకు అధికారులపై చర్యలు ఎలా ఉంటాయి అనేది చూడాల్సి ఉంది.

చెన్నైలో మత్తు పదార్థం పట్టివేత

ఒంగోలుకు చెందిన వ్యక్తి అరెస్ట్

చెన్నై, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక మాధవరం ప్రాంతంలో మత్తుపదార్థం (కెటామిన్) విక్రయిస్తూ ఆంధ్రా వ్యక్తి పట్టుబడ్డాడు. అరుంబాక్కం మాదకద్రవ్యాల నిరోధక విభాగం సహాయ కమిషనర్ నేతృత్వంలోని ప్రత్యేక పోలీసులకు మాధవరం ప్రాంతంలో మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్టు సమాచారం అందింది. ఇటీవల మారువేషంలో అక్కడకు వెళ్లిన పోలీసులు ఓ వ్యక్తి వద్ద తమకు కిలో కెటామిన్ కావాలని అడిగారు. బుధవారం రాత్రి మాధవరం బస్టాండు వద్దకు రావాలని, అక్కడ అందజేస్తానని చెప్పాడు. ఆ మేరకు అక్కడకు వెళ్లిన పోలీసులు.. ఆ వ్యక్తి వద్ద కిలో కెటామిన్ స్వాధీనం చేసుకుని, అతనిని అరెస్టు చేశారు. అతను ఒంగోలుకు చెందిన విశ్వనాథ్ (48)గా విచారణలో తేలింది. అతను వివిధ ప్రాంతాల నుంచి మత్తు పదార్థాలను తీసుకొచ్చి, నగరంలోని పలువురు డీలర్లకు సరఫరా చేస్తున్నట్టు కూడా తెలిసింది.

వంటింటి ధమాకా

(5వ పేజీ తరువాయి)

మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని ప్రకటించారు. దీంతో మహిళలు చంద్రబాబుకు అండగా నిలువడమే కాకుండా భారీ మెజార్టీతో గెలిపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోపే ఉచిత గ్యాస్ పథకానికి సీఎం శ్రీకారం చుట్టారు.

భారీగా లబ్ధి

ఉచిత సిలిండర్ల పథకం ద్వారా జిల్లావ్యాప్తంగా 6,56,738 మంది గ్యాస్ వినియోగించుకుంటున్న మహిళలు లబ్ధిపొందనున్నారు. దీపావళి పండుగ నుంచి గ్యాస్ బుక్ చేసుకున్న లబ్ధిదారులకు ఈ పథకం వర్తించనుంది. ప్రభుత్వం అందుకు అవసరమైన నిధులను కూడా సమకూర్చింది. లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత ఏజెన్సీలకు డబ్బులు చెల్లించాల్సి ఉంది. ఆ డబ్బులు లబ్ధిదారులు చెల్లించిన 24 గంటల్లోనే వారి బ్యాంకు అకౌంట్లలో జమచేసే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే అందుకు అవసరమైన చర్యలను తీసుకున్నారు. అందుకోసం ప్రభుత్వం ఏటా రాష్ట్రవ్యాప్తంగా రూ.2,684 కోట్ల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకాన్ని అమలు చేయనుంది.

లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీల్లో ఇప్పటికే ఈకేవైసీని కూడా చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అమలుకు శ్రీకారం చుట్టడంతో జిల్లావ్యాప్తంగా మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో గ్యాస్ సిలిండర్లు ఉన్న వారి వివరాలు ఇలా ఉన్నాయి.

దీపం పథకం సిలిండర్లు	: 1,61,626
జనరల్ సిలిండర్లు	: 4,31,160
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్)	: 38,517
ఉజ్వల సిలిండర్లు	:25.459
మొత్తం	: 6,56,738



కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్పీ దామోదర్

దేకనకొండ గ్రామస్థులకు ఎస్పీ కౌన్సెలింగ్

ఒంగోలు క్రైం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : వినాయక చవితి సందర్భంగా కురిచేడు మండలం దేకనకొండలో ఇరువర్గాలు మారణాయుధాలతో దాడులకు పాల్పడిన నేపథ్యంలో ఎస్పీ దామోదర్ కౌన్సెలింగ్ ఇచ్చారు. గురువారం రాత్రి ఇరువర్గాలకు చెందిన 51మందిని ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి పిలిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ ఎవరైనా గొడవలకు పాల్పడినా, ప్రేరేపించినా సహించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలని, అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే గ్రామ బహిష్కరణ తప్పదని ఎస్పీ హెచ్చరించారు.

ఐక్యంగా

(5వ పేజీ తరువాయి)

ఎక్కువ మంది సానుకూలంగానే ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రభుత్వం త్రిసభ్య కమిటీల నియామకం కాకుండా సహకార ఎన్నికలు నిర్వహించి చైర్మన్ ఎన్నిక అవ్వాలన్న ఆలోచనలో ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా భారాన్ని మోయగలిగిన వారు అయితే ఎవరికి ఇబ్బందిలేకుండా ఉంటుందన్న అభిప్రాయం వారిలో వ్యక్తమైనట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు భారీ ఖర్చుల నేపథ్యంలో సొసైటీల స్థాయి నుంచి అయ్యే ఖర్చును బ్యాంకు చైర్మన్ పదవి ఆశించేవారు పెట్టాల్సి వస్తుందని, అందువల్ల ఎన్నికలు సమీపించే సమయంలో దీనిపై నిర్ణయం తీసుకోవాలని వారు నిర్ణయించుకున్నారు. అదేసమయంలో డీసీసీబీ చైర్మన్ పదవి తూర్పు ప్రాంతానికి ఇస్తే డీసీఎంఎస్ చైర్మన్‌గా పశ్చిమ ప్రాంతానికి ఇవ్వాలని తీర్మానించుకున్నారు.

వెలిగొండపై విస్తృత చర్చ

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, నిర్వాసితుల పునరావాసం అంశాలు, పశ్చిమ ప్రాంత నేతలు ప్రముఖంగా సమావేశంలో చర్చకు పెట్టారు. వెలిగొండ పూర్తిచేయడానికి అందరం కలిసి కృషిచేయాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి ఇరువురు ప్రాజెక్టు పూర్తి పట్ల గట్టి నిర్ణయంతో ఉన్నందున త్వరితగతిన పనులు జరిగేలా చూడాలన్న అభిప్రాయానికి వచ్చిన వారు ఈ నెల 29న జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును వెలిగొండ ప్రాజెక్టు వద్దకు తీసుకురావాలని నిర్ణయించారు. జిల్లా ముఖ్యనేతలందరూ ఆ కార్యక్రమానికి హాజరుకావాలని వెలిగొండతోపాటు జిల్లాలో సాగునీటి రంగంపై నిర్దిష్ట చర్చ చేయాలని నిర్ణయించుకున్నారు. సహకార, సాగునీటి సంఘాల ఎన్నికలు, పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు జిల్లా స్థాయిలో ఉండే పలు రకాల పదవులపై విస్తృత చర్చ సమావేశంలో సాగింది.

ఇదిలాఉండగా ఈనెల 26నుంచి ప్రారంభం కానున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ప్రతి నలుగురు ఓటర్లలో ఒకరిని సభ్యునిగా చేర్పించాలన్న అధిష్ఠానం నిర్ణయానుసారం వ్యవహరించాలని తీర్మానించారు.


మరమ్మతులకు ముందు జగన్నాథపురం బౌద్ధ క్షేత్రం


మరమ్మతులు పూర్తయ్యాక జగన్నాథపురం బౌద్ధ క్షేత్రం

బౌద్ధ ఆరామం.. అజరామరం

1965లో బయటపడిన స్థూపం ఆనవాళ్లు

బౌద్ధ ఆరామ క్షేత్రం. విద్యార్థులకు ఇదొక కథ. పురావస్తుశాఖ అధికారులకు ఇది ఒక చరిత్ర. పర్యాటకులకు ఇది అందమైన అనుభూతి. దాని నిర్మాణం ఒక కళాత్మకం. దాని ఆనవాళ్లను తెలుసుకుంటూపోతే ఒక్కొక్క ఇటుక పేర్చుతూ పోతున్నట్టే అనిపిస్తుంది. తెలుసుకునే కొద్దీ మరింత ముందుకు పోయేలా చేస్తుంది. అంతటి ప్రత్యేకమైన కురిచేడు మండలం జగన్నాథపురం బౌద్ధక్షేత్రంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..



- విశ్రాంతి కోసం బౌద్ధక్షేత్ర నిర్మాణం
- 1972లో పురావస్తు శాఖకు అప్పగింత
- హీనయాన క్షేత్రంగా గుర్తింపు
- పెరుగుతున్న పర్యాటకుల సంఖ్య
- గత టీడీపీ ప్రభుత్వంలో ఆధునికీకరణ పనులు
- మరింత దృష్టి పెడితే పెద్ద పర్యాటక కేంద్రమే


విశ్రాంతి గదుల నిర్మాణం

కురిచేడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : క్రీస్తు పూర్వం 2వ శతాబ్దంలో బౌద్ధ భిక్షువులు జగన్నాథపురం బౌద్ధక్షేత్రాన్ని నిర్మించినట్లు పురావస్తు తవ్వకాల్లో ఆనవాళ్లు బయట పడ్డాయి. వాటి ప్రకారం క్రీస్తు శకం 2వ శతాబ్దం వరకు ఈ బౌద్ధక్షేత్రం నిర్మాణాలు కొనసాగాయి. బౌద్ధ భిక్షువులు కంచి నుంచి కాశీ వెళ్లేదారిలో గుండ్లకమ్మ జీవనది పక్కనే ఉన్న ఎత్తైన కొండను తమకు అనువుగా ఉంటుందని భావించి ఇక్కడ బౌద్ధ స్థూపం, ఆరామ క్షేత్రం నిర్మించారు. పొరుగు గ్రామాల్లో బౌద్ధమత ప్రచారం చేసి ఇక్కడకు వచ్చి విశ్రాంతి తీసుకునేవారు. దీన్ని దశల వారీగా అభివృద్ధి చేశారు.

బౌద్ధక్షేత్రం వెలుగులోకి వచ్చింది ఇలా...

శిథిలమైన జగన్నాథపురం బౌద్ధక్షేత్రం పరిసర గ్రామాలైన పడమర కాశీపురం, వెల్లంపల్లి గ్రామాలవారు 1965లో ఇళ్ల నిర్మాణానికి మట్టి తవ్వకాలు జరిపారు. బౌద్ధక్షేత్రం దిగువన కొన్ని పాలరాతి శిల్పాలు బయటపడ్డాయి. వాటిని పరిశీలించగా బుద్ధుడి ఆనవాళ్లు అని తేలింది. వీటిని పురావస్తుశాఖ అధికారులు 1972లో స్వాధీనం చేసుకుని మరిన్న తవ్వకాలు జరిపారు. విలువైన ఆనవాళ్లు దొరికాయి. బౌద్ధ స్థూపం, స్థూపం చుట్టూ నిర్మించిన బుద్ధుని జీవిత విశేషాలను చిత్రించిన శిల్పాలు, అశోకచక్రం ఉన్న శిల్పం, కొన్ని వందల కొద్దీ బౌద్ధ భిక్షువుల సమాధులు, వారు విశ్రాంతి తీసుకునే గదులు, ధ్యాన గదులు, వినియోగించిన నీరు కిందకు వెళ్లేందుకు కాలువ నిర్మాణం, కొండపై వారు వినియోగించిన రోలు ఇలా ఒక్కొక్కటీ బయటపడ్డాయి.


బౌద్ధ క్షేత్రం వద్ద మ్యూజియం

టీడీపీ హయాంలో పునః నిర్మాణం

ఈ బౌద్ధ క్షేత్రం ఆనవాళ్లు బయపడ్డాక దీన్ని అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వాలు చర్యలు చేపట్టలేదు. ఏపీ టూరిజం అధికారుల సహకారంతో గత టీడీపీ ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది.

రూ.18 లక్షలతో మ్యూజియం, రూ.26 లక్షలతో పర్యాటకులకు విశ్రాంతి భవనాలు నిర్మించింది.

రూ.కోటితో స్థూపం, ధాన్య గదులు, ఆరామ క్షేత్రం నిర్మాణాలు చేపట్టింది.

గత ఆనవాళ్లు శిథిలం కాకుండా అప్పటి నిర్మాణానికి వినియోగించిన ఇటుకల మాదిరిగానే నూతనంగా ఇటుకలు తయారు చేయించింది. ఆ విధంగా బౌద్ధ స్థూప నిర్మాణం దాదాపుగా పూర్తి అయింది. కొన్ని చిన్నచిన్న పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి.

ప్రస్తుతం బౌద్ధక్షేత్రాన్ని సందర్శించడానికి స్థానికులే కాక దేశ విదేశాల నుంచి సందర్శకులు వస్తున్నారు. స్థానికంగా విద్యార్థులు, విద్యా సంస్థలవారు సందర్శించి వెళుతున్నారు. పర్యాటకులను ఆకర్షించడానికి గుండ్లకమ్మ నదిలో బోటు షికారు, క్షేత్రం వద్ద పార్కు ఏర్పాటుకు ఈ ప్రభుత్వంలో సన్నాహాలు జరుగుతున్నాయి.

అభివృద్ధిలో ప్రత్యేకతలివీ..

- మొదటి దశలో అశోకుని పూర్వ కాలం, రెండవ దశలో శాతవాహన కాలం, మూడవ దశలో విష్ణుకుండిన రాజులు అభివృద్ధి చేశారు.
- 200 అడుగులు ఎత్తైన కొండపై నిర్మాణాలు చేపట్టారు. బౌద్ధ స్థూపం వెడల్పు 120 అడుగులు, ఎత్తు 30 అడుగులు. స్థూపానాకి 4 ద్వారాలు ఉన్నాయి.
- ఉత్తర ద్వారంలో ధ్యాన నిమగ్నుడైన బుద్ధుని పాలరాతి శిల్పం ఉంది. ఇది మిగిలిన బౌద్ధ స్థూపాల కంటే భిన్నమైనది. ఇక్కడ బుద్ధుని పూజిస్తున్న ఒక పాలరాతి శిల్పం కూడా బయట పడింది. అందుకనే ఈ క్షేత్రానికి హీనాయాన క్షేత్రమనే పేరు కూడా వచ్చింది.
- 2వ శతాబ్దం నుంచి 6వ శతాబ్దం వరకు 800 ఏళ్ల పాటు బౌద్ధ ధార్మిక కేంద్రంగా భాసిల్లింది. చాలాకాలం బౌద్ధులతో వెలుగొందిన క్షేత్రం కాలక్రమేణా శిథిలమైంది.


గుండ్లకమ్మ నదిలో బయటపడిన శిల్పం

అందరూ చూసేలా శిల్పాలు ఏర్పాటు చేయాలి



క్షేత్రం వద్ద మ్యూజియంలో ఉండాల్సిన శిల్పాలు రక్షణ కోసం చందవరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఉంచారు. స్థలం లేక అన్నీ ఒకేచోట ఉంచారు. మ్యూజియానికి రక్షణ పెంచి అందరూ చూసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. దీని వల్ల బుద్ధుని జీవిత విశేషాలు అందరికీ తెలుస్తాయి.

- కాట్రాజు నాగరాజు, కురిచేడు

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తా



బౌద్ధక్షేత్రం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో అక్కడ అన్ని రకాల నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నిధులు సమీకరించి పనులు మొదలయ్యేలా చూస్తాం. పర్యాటకులను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- గొట్టిపాటి లక్ష్మి, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి


గిరిజారెడ్డిని అభినందిస్తున్న కోచ్‌లు సుబ్రహ్మణ్యం, షేక్ సుల్తాన్

తైక్వాండో ఆలిండియా వర్సిటీకి చినగంజాం విద్యార్థిని

చినగంజాం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన గంజాం గ్రామానికి చెందిన కే.గిరిజారెడ్డి తైక్వాండో ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధించినట్లు తైక్వాండో కోచ్ వాటుపల్లి సుబ్రహ్మణ్యం గురువారం తెలిపారు. ఒంగోలు ఆంధ్రకేసరి వర్సిటీలో బుధవారం జరిగిన అంతర్ కళాశాలల తైక్వాండో పోటీల్లో అండర్-55 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించి ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు ఆంధ్రకేసరి వర్సిటీ నిర్వాహకులు, తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్‌కలాం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో నవంబరు 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే తైక్వాండో ఆల్ ఇండియా వర్సిటీ పోటీల్లో గిరిజారెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన తైక్వాండో క్రీడాకారిణి కే.గిరిజారెడ్డి ఒంగోలు హర్షిణి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బీఎస్సీ కంప్యూటర్ చదువుతోంది. తైక్వాండో ఆల్ ఇండియా వర్సిటీ పోటీలకు ఎంపికైన గిరిజారెడ్డికి ప్రకాశం జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్ సలాం, జాయింట్ సెక్రటరీ ఎస్‌డీ సల్లావుద్దీన్, కోచ్‌లు వాటుపల్లి సుబ్రహ్మణ్యం, షేక్ సుల్తాన్, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఎస్.నరసింహారావు, గ్రామ పెద్దలు అవినిగడ్డ ముఖేష్, మోపిదేవి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

రేషన్ సరుకుల సరఫరాలో సమర్థవంతంగా పనిచేయాలి

- జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరుకుల పంపిణీ, సరఫరాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. ఇటీవల బదిలీల అనంతరం పౌరసరఫరాల శాఖలో కొత్త అధికారులు జిల్లాకు వచ్చినందున వారితో గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రేషన్ పంపిణీలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ విషయంలో ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని చెప్పారు. జిల్లాలో కార్డుదారులకు రేషన్ ఇవ్వకుండా పక్కదారి పట్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడైనా వాహనాల్లో రేషన్‌బియ్యాన్ని తరలిస్తుంటే అటువంటి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా కేసులు నమోదు చేయాలన్నారు. నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిఘా పెట్టి పనిచేయాలని సూచించారు. అంశాల వారీగా వారికి దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డీఎస్‌వో పద్మశ్రీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.


ప్రగతి భవన్‌లో తీగలు అల్లుకుపోయి నిరుపయోగంగా ఉన్న వాహనాలు

అల్లుకున్న నిర్లక్ష్యం!

- డ్రైక్లీనింగ్ వాహనాలకు తుప్పు.. రూ.4.2 కోట్ల నష్టం
- పట్టించుకోని ఎస్సీ కార్పొరేషన్ అధికారులు


ట్రక్కులో వర్షపునీరు, మొక్కలతో...


నీటిలో నాని తుప్పుపట్టిన ఎక్స్‌కవేటర్ తొట్టి


నీటిలో నానుతున్న ట్రక్కులు

ఈ ఫొటోల్లో కనిపించేవి మురుగు కాలువలను శుభ్రం చేసే డ్రైక్లీనింగ్ మిషన్లు. 2018-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రతి మండలానికి ఒక ఎస్సీ లబ్ధిదారుడిని ఎంపిక చేసి వీటిని ఇవ్వాలని నిర్ణయించింది. ట్రాక్టర్‌కు వెనుక ట్రాలీ, మురుగు కాలువలను క్లీనింగ్ చేసే యంత్రం అమర్చి ఇచ్చే ఈ యూనిట్ విలువను రూ.15 లక్షలుగా నిర్ణయించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాలకు కలిపి రూ.8.4 కోట్లు అయ్యింది. టెండర్ దక్కించుకున్న ఏజెన్సీకి ప్రభుత్వం నగదు చెల్లించింది. కేవలం 28 డ్రైక్లీనింగ్ మిషన్లను మాత్రమే ఏజెన్సీ ఎస్సీ కార్పొరేషన్‌కు ఇచ్చింది. మిగిలిన 28 వాహనాలను ఇన్నేళ్లయినా సరఫరా చేయలేదు. కొన్ని యూనిట్లుకు సంబంధించి ఇంజన్ లేకుండా కేవలం ట్రాలీలను మాత్రమే ఏజెన్సీ సరఫరా చేసింది. ఇంజన్ లేకుండా ట్రాలీని మాత్రమే లబ్ధిదారులకు సరఫరా చేయలేక అధికారులు స్థానిక ప్రగతిభవన్ ఆవరణలోనే నిరుపయోగంగా వదిలేశారు. యూనిట్లను పూర్తిస్థాయిలో సరఫరా చేయని ఏజెన్సీ డబ్బులు కూడా రాబట్టలేదు. సగం యూనిట్లు ఇవ్వనందున ఏజెన్సీ రూ.4.20 కోట్ల తిరిగి ఇవ్వాల్సి ఎగ్గొట్టింది. రాష్ట్రం మొత్తం మీద రూ.100 కోట్లకుపైగానే ఏజెన్సీల వద్ద ఉన్నట్లు సమాచారం. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ అధికారుల పట్ల ఈ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

- ఒంగోలు నగరం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి)

భోజనం బాగుంటుందా?

- విద్యార్థినిని ప్రశ్నించిన న్యాయాధికారి భరత్‌చంద్ర
- కనిగిరి బాలికల హాస్టల్ తనిఖీ


విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న న్యాయాధికారి భరత్‌చంద్ర

కనిగిరి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : 'మీ హాస్టల్‌లో రోజూ భోజనం బాగుంటుందా' అని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కే భరత్‌చంద్ర ప్రభుత్వ బాలికల హాస్టల్ విద్యార్థినిని ప్రశ్నించారు. స్థానిక బాలికల సంక్షేమ హాస్టల్‌ను గురువారం న్యాయాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంలో ఓ విద్యార్థినిని జడ్జి ప్రశ్నించటంతో కొద్దిసేపు అక్కడ విద్యార్థినులు మౌనం వహించారు. మళ్లీ అడగటంతో బాగుంటుంది అని సమాధానమిచ్చారు. అయితే మీతోపాటే నేను కూడా భోజనం చేస్తాను అంటూ విద్యార్థినులతో కలసి నేలపైన కూర్చొని భుజించారు. వారు భోజనం చేసే ప్లేటులోనే ఆయన కూడా భుజించటం విద్యార్థినులకు మంచి సందేశమిచ్చినట్లయింది. భోజనం చేస్తూనే న్యాయాధికారి విద్యార్థినులను కుశల ప్రశ్నలు వేశారు. పాఠ్యాంశాలపై కూడా వారిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ స్థితి గతులను న్యాయాధికారి అడగటంతో విద్యార్థినులు కూడా ఎంతో చెలిమిగా సమాధాన మిచ్చారు. అక్కడ ఉన్న సిబ్బంది వాటర్ బాటిల్ తెచ్చి ఇవ్వగా వద్దంటూ విద్యార్థినులు తాగే నీటినే సేవించారు. అందరూ కలసి మెలసి ఉండాలని, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని వారికి సూచించారు. హాస్టల్‌లోని వంటగది, టాయిలెట్స్‌లను పరిశీలించారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత గురించి వార్డెన్ జయంతిని అడిగి తెలుసుకున్నారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ


యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరిస్తున్న అధికారులు

వీసీపల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కంది, శనగ పంటల సాగులో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆత్మ డీడీఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మండలంలోని గుదేవారిపాలెం రైతుసేవాకేంద్రంలో గురువారం యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కందిపంటలో సూపర్‌ఫాస్పేట్ వాడడం వలన గింజ నాణ్యత బాగుంటుందని రైతులకు వివరించారు.పైరు లేతదశలో ఉన్నప్పుడు వేపనూనె లేక వేపగింజల కషాయాన్ని పిచికారీ చేయడం ద్వారా రసాయనిక మందుల వాడకాన్ని తగ్గించవచ్చునని ఆయన అన్నారు.దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ కందిలో వెర్రితెగులు నివారణకు పంట 30రోజుల దశలో ఉన్నప్పుడు లీటర్‌నీటిలో 3గ్రాముల గంధకం పొడిని కలిపి పిచికారీ చేస్తే తెగులును నివారించవచ్చునన్నారు. శనగ విత్తేముందు విత్తన శుద్ధి చేయాలని సూచించారు. కిలో విత్తనాలకు 1.5గ్రాముల రాబిల్ అనే మందును కలపడం వలన పైరు ఎదిగిన తరువాత వచ్చే ఎండు తెగులును నివారించవచ్చునని ఆయన చెప్పారు. అనంతరం రైతులతో కలిసి గ్రామంలోని కందిపైరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి ఏడీఏ ఈవీ రమణ, మండల వ్యవసాయ అధికారి షేక్ షారూఖ్, టెక్నికల్ అధికారిణి శిల్ప, ఏఈవో పుల్లయ్య, వీఏఏలు కిషోర్, శ్రావణి తదితరులు ఉన్నారు.

నగరంలో పూడికతీత పనుల పరిశీలన


డ్రైనేజీని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 24, (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలోని మెయిన్ డ్రైయిన్‌లలో పూడికతీత పనులు చేపట్టి మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచనున్నట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం నగరంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలను విస్తృతంగా పరిశీలించారు. ఇస్లాంపేట, రిక్షాలబజారు. గుంటూరు రోడ్, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలువల్లో పేరుకుపోయిన మురుగుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు చేపట్టాలన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువలను తొలగించి కొత్తగా పనులు చేపట్టాలని ఆదేశించారు. పలు హోటల్స్‌లో నుంచి వచ్చే వ్యర్థాలు, అలాగే మురుగు కారణంగా నీరుపారుదలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక రామనగర్‌లోని బిలాల్‌హోటల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈ చంద్రయ్య, ఎంహెచ్‌వో మనోహర్, శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య, ఇన్‌స్పెక్టర్ బాబ్జి పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు

ఒంగోలుక్రైం, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా గురువారం ఒంగోలులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఏఆర్, స్పాట్‌టీమ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుత సమాజంలో ఎదుర్కొంటున్న సవాళ్ళు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

ఎస్‌జీఎఫ్ కబడ్డీ క్రీడా జట్ల ఎంపిక


ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 జిల్లా స్థాయి క్రీడా జట్లు ఎంపిక గురువారం ఒంగోలులోని పీవీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈనెల 27వ తేదీ నుంచి అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగే 68వ రాష్ట్రస్థాయి పోటీలకు బాల, బాలికల జట్లు ఎంపిక చేసినట్లు సెక్రటరీ హజీరాబేగం తెలిపారు. సుమారు 300మందికి పైగా క్రీడాకారులు పాల్గొనగా ప్రతిభ చాటిన బాల, బాలికల జట్లు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి జిల్లాకు పతకాలు సాధించాలని కోరారు. పోటీల పర్యవేక్షకులుగా వ్యాయామోపాధ్యాయులు వై.శీనయ్య, ఎస్.కృష్ణ వ్యవహరించారు.

గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి


విద్యార్థినులకు సభ్యత్వం అందజేస్తున్న ఆదిలక్ష్మి

ఒంగోలు(కల్చరల్), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియోగించుకుని విజ్ఞానాన్ని పొందాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి కోరారు. గురువారం స్థానిక హెచ్‌సీఎం హైస్కూల్‌లో ఆమె విద్యార్థినులకు గ్రంథాలయ సభ్యత్వాన్ని అందజేశారు. సెలవు రోజుల్లో గ్రంథాలయానికి రావాలని, నవంబరులో జరిగే గ్రంథాలయ వారోత్సవాల పోటీలలో పాల్గొనాలని కోరారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య సభ్యత్వ రుసుమును ఆదిలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు చురుగ్గా చేపట్టాలి

● నియోజకవర్గ నేతల నిర్ణయం


సమావేశంలో పాల్గొన్న నాయకులు

సంతనూతలపాడు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు చురుగా చేపట్టాలని నియోజకవర్గ నాయకులు నిర్ణయించారు. ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం నాలుగు మండలాల నాయకులు ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న టీడీపీ సభ్యత్వ నమోదుపై చర్చించారు. నాలుగు మండలాల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీ సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు రిసోర్స్‌పర్సన్ ఎస్.శాంతిబాబు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నంప్రసాద్, మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, తేళ్ల మనోజ్, మండవ జయంత్‌బాబు, చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ వేల్పుల శ్రీనివాసరావు, మద్దినేని చైతన్య, రావి శ్రీను, వివరం గోవిందు, పి.అజయ్‌బాబు, ప్రసాద్, సాయిబాబు, లక్ష్మి, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్‌కు కృతజ్ఞతలు

సంతనూతలపాడు, అక్టోబరు 24: ఆలయాల కమిటీలో బ్రాహ్మణులకు, నాయిబ్రాహ్మణులకు చోటు కల్పిస్తూ క్యాబినెట్ మీటింగ్‌లో తీర్మానం చేయడంపై నియోజకవర్గ నాయిబ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షుడు కె.నరసింహారావు గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

హేతువాద సంఘం రాష్ట్ర మహాసభలు

టంగుటూరు, అకోబరు 24 (ఆంధ్రజ్యోతి): హేతువాద సంఘం రాష్ట్ర మహాసభలు నవంబరు 9, 10 తేదీల్లో ఒంగోలులోని మల్లయ్య లింగం భవనం(సీపీఐ కార్యాలయం)లో జరుగుతాయని జిల్లా హేతువాద సంఘం అధ్యక్షుడు బేగ్ గురువారం తెలిపారు. జిల్లాలోని ప్రజాస్వామికవాదులంతా అధిక సంఖ్యలో హాజరవ్వాలని కోరారు.

గ్రానైట్ అక్రమ రవాణపై కొరడా

ఫ్యాక్టరీలకు ముడిరాళ్లను ఇవ్వటానికి జంకుతున్న క్వారీ ఓనర్లు ● వరుస దాడులతో కట్టడి ● సత్ఫలితాలనిస్తున్న మైనింగ్ అధికారుల చర్యలు

చీమకుర్తి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తూ జీరో బిల్లుల దందా నిర్వహిస్తున్న అక్రమ గ్రానైట్ తరలింపుదారులపై మైనింగ్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. వరుస దాడులతో బెంబేలెత్తిపోయిన జీరోదందా నిర్వాహకులు తమ వ్యాపారానికి విరామం ఇచ్చి సైలెంట్ అయ్యారు. అసలు ఏం జరుగుతుందో అన్నట్లు జరుగుతున్న పరిణామలను గమనిస్తూ ఉండిపోయారు. ఆఖరికి కటింగ్ ఫ్యాక్టరీలకు ముడిరాయిని బిల్లులు లేకుండా ఇస్తున్న కొంతమంది గ్రానైట్ క్వారీ ఓనర్లు సైతం ముడిరాయి అమ్మకాలు నిలిపివేయటం, కలెక్టర్ ఆదేశాలతో మైనింగ్ అధికారులు తీసుకున్న పటిష్ఠ చర్యల సత్ఫలితమే అనవచ్చు. ప్రతీరోజు మైన్స్, విజిలెన్స్ అధికారులు, సీవీసీ టీం సభ్యులు ఎక్కడో చోట అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ కంటైనర్లు, ట్రాలీలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని భారీగా పెనాల్టీలు విధిస్తున్నారు. తాజాగా గురువారం చీమకుర్తిలో క్వారీ నుంచి బిల్లులు లేకుండా తరలివెళ్తున్న లారీని మైనింగ్‌శాఖ అసిస్టెంట్ జియాలజిస్టు, టెక్నికల్ అసిస్టెంట్ అయిన సురేష్ ఆధ్వర్యంలో పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న సరకు రూ.20వేలలోపే ఉండగా దానికి ఏడురెట్లు వరకూ పెనాల్టీ విధించే యోచనలో అధికారులు ఉండటంతో అక్రమ రవాణాదారులను బెంబేలెత్తించేలా ఉంది. దీంతో పరిశ్రమలో కొంతమేర స్తబ్ధత ఏర్పడింది. ఇలా ఎన్ని రోజులు ఉంటాయనేది అధికారుల వ్యవహారశైలిని బట్టి ఉంటుంది.


పట్టుబడిన గ్రానైట్ ట్రాలీ వద్ద మైన్స్ అధికారి సురేష్

చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంపు..

బిల్లులు లేకుండా చీమకుర్తి నుంచి వివిధప్రాంతాలకు అక్రమంగా రవాణా అవుతున్న గ్రానైట్ ముడిరాళ్లు, శ్లాబులకు అడ్డుకట్ట వేసే నిమిత్తం కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఉప్పలపాడు, పేర్నమిట్ట సమీపంలో ప్రత్యేకంగా చెకపోస్టులను ఏర్పాటు చేశారు. అయితే తొలుత ఈ చెక్‌పోస్టులు అక్రమ రవాణాని అరికట్టటంలో పెద్దగా ప్రభావితం చేయలేదు. దీంతో మైన్స్ అధికారులు చెక్‌పోస్టు వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవటం, చెక్‌పోస్టుల వద్ద హోంగార్డుని కూడా పోలీసుశాఖ ఇవ్వటంతో కొంతమేర మార్పు కన్పిస్తోంది.

వాసవి క్లబ్స్ సేవలు అభినందనీయం

● క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు రవిచంద్రన్

ఒంగోలు(కల్చరల్), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఒంగోలు వాసవి క్లబ్ అనుబంధ సంస్థలు నిర్వహిస్తున్న సేవలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయని క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ కితాబిచ్చారు. గురువారం నగరంలో పర్యటించిన ఆయన వాసవి క్లబ్ ఒంగోలు, వాసవి క్లబ్ ఒంగోలు విజన్, వాసవి క్లబ్ మహిళా విజన్, వాసవి క్లబ్ కేసీజీఎఫ్ యూత్, వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ ఏర్పాటుచేసిన పలు సేవా కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సృజనాత్మకత, సానుకూలతలను ఉపయోగించుకున్న వారు ఉన్నతస్థానానికి చేరతారని, వాసవి క్లబ్ నేడు వేలాదిమందికి అండగా నిలుస్తుందన్నారు. వాసవి క్లబ్ ఒంగోలు అధ్యక్షులు నల్లమల్లి బదరి నారాయణ ఆధ్వర్యంలో చీదెళ్ల వెంకటప్రసాద్ దాతృత్వంతో శాశ్వత ప్రాజెక్టు కింద సంతపేట షిరిడిసాయి మందిరానికి ఇనుపగేటును, పొత్తూరి శ్రీదేవి దంపతుల దాతృత్వంతో బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు 1000 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను బహూకరించారు. అదేవిధంగా స్థానిక బొమ్మరిల్లు ఆశ్రమానికి ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, అనాధ బాలలకు విద్యా సామగ్రి, బియ్యం, స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఇక ఉమా మనోవికాస కేంద్రంలో నిత్యావసర వస్తువులు, సీతారామపురం సమతావేదిక వృద్ధాశ్రమంలో మహిళలకు రవిచంద్రన్ చేతులమీదుగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆయనను క్లబ్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్స్ అంతర్జాతీయ కోశాధికారి శిద్దా సూర్యప్రకాశరావు, పేర్ల వెంకటసత్యనారాయణ, కూనల శ్రీనివాసరావు, చలువాది కవితారాణి, సీహెచ్.పవన్‌కుమార్, నగేష్, ఎం.దుర్గాభవాని, కె.శ్రీనివాసరావు, నందకుమార్, భూమా శ్రీనివాసరావు, సునీల్‌కుమార్, సౌందర్య, సంపత్‌కుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


పండ్లు, చీరలను అందజేస్తున్న రవిచంద్రన్

వసతిగృహాల బాట పట్టిన ఎంపీడీవోలు

● విస్తృతంగా తనిఖీలు
● విద్యార్థుల వసతుల పరిశీలన

సంతనూతలపాడు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులోని ఏపీఆర్ఎస్, అలాగే ఎస్సీ బీసీ వసతిగృహాలను గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో డి.సురేష్‌బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు భోజనం రుచికరంగా, శుభ్రంగా వండి అందించాలని వార్డెన్‌లకు సూచించారు. అనంతరం ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు. అనంతరం ఏపీఆర్ఎస్ స్కూల్ భోజనశాలను పరిశీలించారు. కొంతసేపు విద్యార్థులతో మాట్లాడారు. రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: మండల పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలను ఎంపీడీవో మహాలక్ష్మి తనిఖీ చేశారు. పోతవరం, బినిడమానూరు, అమ్మనబ్రోలులోని హాస్టల్స్ తో పాటు గురుకుల పాఠశాలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం మెనూతో పాటు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచి చూశారు. నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్లకు సూచించారు.


పోతవరం హాస్టల్‌లో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో మహాలక్ష్మి

మద్దిపాడులో..

మద్దిపాడు: స్థానిక ఎస్సీ బీసీ వసతిగృహాలను ఎంపీడీవో వి.జ్యోతి గురువారం తనిఖీ చేశారు. మధ్యాహ్న విద్యార్థుల భోజనాన్ని స్వయంగా రుచి చూసి మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ఆదేశించారు. వార్డెన్ రాంబాబు పాల్గొన్నారు.

పొన్నలూరులో..

పొన్నలూరు: పొన్నలూరులోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్‌లోని బాలుర బాలికల హాస్టళ్లను ఎంపీడీవో పి. సుజాత గురువారం సందర్శించారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం వసతులు ఉన్నాయా అని తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం మాధవరావు, ఉపాధ్యాయులు నారాయణ, బ్రహ్మేశ్వరరావు, ఎంఈవో-2 హరిబాబు, సీఆర్పీలు పాల్గొన్నారు. అదేవిధంగా మాలెపాడులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని కూడా ఎంపీడీవో సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడారు. మెనూను అడిగి తెలుసుకున్నారు. కాగా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పొన్నలూరులోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్‌లో భోజనం చేస్తున్న ఎంపీడీవో సుజాత

28న మహిళాప్రాంగణంలో జాబ్‌మేళా

సంతనూతలపాడు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఎండ్లూరు డొంక వద్దనున్న మహిళా ప్రాంగణంలో మూడు కంపెనీలతో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజయాదవ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ. జిల్లా ఉపాధికార్యాలయం, సీడాప్ ఆధ్వర్యంలో ఈ మేళాను జరుగుతుందన్నారు. ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీం, ఫైబర్ రిలయన్స్, ట్రెండ్, బ్రహ్మసాయి ఎడ్యుకే షనల్ కంపెనీలు పాల్గొంటున్న తెలిపారు. జిల్లాలో 19-30 సంవత్సరాల మధ్య గల యువతీ, యువకులు జాబ్‌మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ షేక్ బాషా, మొబైల్ నెం.9963005209ను సంప్రదించాలన్నారు.

డివైడర్లు వద్ద గడ్డి, పిచ్చిచెట్లు తొలగింపు


డివైడర్ గడ్డిని తొలగించిన సిబ్బంది

కొండపి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పొలంలో గట్టు మాదిరిగా కొండపిలోని ఆర్‌అండ్‌బీ రోడ్డులో జెండాచెట్టు సెంటర్ నుంచి ఎన్టీఆర్ బొమ్మల సెంటర్ వరకు డివైడర్ దిమ్మెల చుట్టూ ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా గడ్డి, పిచ్చి మొక్కలు మొలిచాయి. రాకపోకలకు, చూసేందుకు ఇబ్బందికరంగా ఉంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. అంకయ్య స్పందించి గురువారం ఉదయం పంచాయతీ పారిశుధ్య కార్మికులతో డివైడర్ దిమ్మెల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు, గడ్డిని పీకి వేయించారు. దీంతో డివైడర్ గురువారం శుభ్రంగా వాహనదారులకు దర్శనమిచ్చింది.

సివిల్ సర్వీస్ ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపిక

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల క్రీడా పోటీలకు స్త్రీ, పురుషుల జట్టు ఎంపిక ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు క్రీడాభివృద్ధిశాఖ చీఫ్ కోచ్ రాజేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న ఒంగోలులోని మినీ స్టేడియంలో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చెస్, హాకీ, క్రికెట్, రెజ్లింగ్, క్యారమ్స్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, మ్యూజిక్, డ్యాన్స్ పోటీలు, అలాగే 30న బాస్కెట్‌బాల్, టేబుల్‌టెన్నిస్, లాన్ టెన్నిస్, కబడ్డీ, ఫుట్‌బాల్, స్విమ్మింగ్, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు జరుగుతాయన్నారు. ఇతర వివరాలకు 91211106840 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు.

శేషగిరిరావు మృతి టీడీపీకి తీరని లోటు


నివాళులర్పిస్తున్న స్వాములు, నాగేశ్వరరావు, నాయకులు

మద్దిపాడు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ నాయకులు అరి శేషగిరిరావు మరణం పార్టీకి తీరని లోటని రాష్ట్ర నాయకులు అడకా స్వాములు పేర్కొన్నారు. గురువారం దొడ్డవరంలోని శేషగిరిరావు దశదినకర్మకు ఆయన హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో మద్దిపాడు మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వర రావు, నవులూరి శివకుమార్, కొర్రపాటి దుర్గారావు, మోరబోయిన సురేష్, సుమన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీపీటీ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఒంగోలు విద్య, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): భాషాపండితుల శిక్షణ కోర్సు(టీపీటీ/హెచ్‌సీలు)లో ఒక సారి ఫెయిలైన వారు ఈనెల 26లోపు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళకు పరీక్ష రుసుం చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. మూడు సబ్జెక్టుల లోపు రూ.100, మూడు సబ్జెక్టుపైన రూ.150 పరీక్ష ఫీజు చెల్లించాలి. రూ.50 రుసుంతో ఈనెల 31 వరకు చెల్లించవచ్చన్నారు.

భారీగా దరఖాస్తులు

ఒంగోలు విద్య, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టులకు స్కూలు అసిస్టెంట్లు ఫారిన్ సర్వీసు పని చేసేందుకు ఉపాధ్యాయులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. గురువారం వరకు దరఖాస్తులు స్వీకరించగా 58 దరఖాస్తులు అందాయి. సీఎంవో పోస్టుకు 17, ఐఈసీవో పోస్టులకు 8, ఏఎస్‌వో పోస్టుకు 14, జీసీడీవో పోస్టుకు ఇద్దరు, ఎంఐఎస్‌అండ్ పీఎల్‌జీ కో ఆర్డినేటర్ పోస్టుకు 9, ఏఎస్‌వో పోస్టులకు 8మంది ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకున్నారు.

పొలం రిజిస్ట్రేషన్ చేయలేకపోతున్నా సార్..

● చినకండ్లగుంటలో రైతు ఫిర్యాదు

కొండపి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : 'అవసరానికి పొలం అమ్మానని, ఆన్‌లైన్‌లో లేదని సింగరాయకొండ రిజిస్ట్రేషన్ కార్యాలయం వారు వెనక్కి పంపారని, అగ్రిమెంటు గడువు దాటిపోతున్నా కొనుగోలుదారులకు రిజిస్టర్ చేయలేకపోతున్నా'నని చినకండ్లగుంట గ్రామ పంచాయతీలోని తాటాకులపాలేనికి చెందిన కొణిజేటి సత్యనారాయణ తహసీల్దార్ మురళి ఎదుట వాపోయారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా చినకండ్లగుంట గ్రామంలోని గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను అర్జీల రూపంలో తహసీల్దార్‌కు అందజేశారు. గ్రామసభలో రీసర్వే డీటీ కాశయ్య, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు, మండల సర్వేయర్ ఫయాజ్ అహ్మద్, వీఆర్వో మాధవి పాల్గొన్నారు.


చినకండ్లగుంటలో సమస్యలు వివరిస్తున్న రైతులు

వెల్లటూరులో..

పొన్నలూరు మండలంలోని వెల్లటూరులో రీసర్వే ప్రాజెక్టులో లోపాలను సరిచేసేందుకు గురువారం గ్రామసభ రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా 60 అర్జీలను అందజేశారు. తహసీల్దారు ఉయ్యాల పుల్లారావు, రీసర్వే డీటీ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ నరసయ్య, మండల సర్వేయర్ రమేష్‌చంద్ర, వీఆర్వో రవి, గ్రామ సర్వేయర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

క్రైం న్యూస్..

పోలీసుల అదుపులో నిందితుడు

ఒంగోలు క్రైం, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): తల్లితో సహజీవనం చేస్తూ కుమార్తెను లోబరుచుకున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒంగోలు సమీపంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ తన ఇద్దరు ఆడపిల్లలతో భర్తకు దూరంగా జీవిస్తుంది. ఈక్రమంలో భార్యకు దూరంగా ఉంటున్న టంగుటూరు మండలం పొందూరుకు చెందిన ఇండ్ల రాజు ఆమెకలిసి గత కొన్నేళ్లగా సహజీవనం చేస్తున్నాడు. ఇరువురు బాలికలను రోజూ ఒంగోలులో ఉన్న పాఠశాలలకు తీసుకొచ్చి ఇంటికి తీసుకెళుతుంటాడు. వారిలో పదో తరగతి చదువుతున్న బాలికపై రాజు దుర్మార్గంగా ఆలోచించాడు. మాయమాటలు చెప్పాడు. బాలికను లోబరుచుకున్నాడు. రెండురోజులు క్రితం పాఠశాల వద్దకు వెళ్ళి రాజు బాలికను వెంట పెట్టుకొని హైదరాబాద్ తీసుకెళ్ళాడు. ఈమేరకు బాలిక తల్లి ఒంగోలు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు హైదరాబాద్‌లో ఉన్న రాజును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మానసిక దివ్యాంగురాలిపై దాడి

ఒంగోలు క్రైం, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మానసిక దివ్యాంగురాలిపై ఓ దుకాణం యజమాని దాడి చేసిన ఘటన ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం తెల్లవారుజామున జరిగింది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో గల రెండో నంబరు షాప్ వద్ద యజమాని ఆర్.నాగరాజు నిద్రపోతున్నాడు. అదే సమయంలో ఓ మానసిక దివ్యాంగురాలు కర్రతో ఒక్కసారిగా ఆయనను కొట్టింది. దీంతో అతని కాలుకు గాయమైంది. బాగా నొప్పి కలగడంతో నాగరాజు పైకి లేచి అదే కర్రను లాక్కొని ఆమెపై తిరిగి దాడి చేశారు. ఈక్రమంలో అక్కడ ఉన్న వారు వీడియో తీసి వైరల్ చేశారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు నాగరాజును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

స్పా సెంటర్‌లో పోలీసుల తనిఖీలు

● పలువురి అరెస్టు

ఒంగోలు క్రైం, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ఓ స్పాసెంటర్‌పై పోలీసులు దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు తాలుకా సీఐ అజయ్‌కుమార్ తెలిపారు. స్థానిక పాత గుంటూరురోడ్డులో ఉన్న సార స్పాసెంటర్‌లో గురువారం దాడి చేయగా ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు మహిళలు, ఇరువురు విటులను అదుపులోకి తీసుకున్నారు. మహిళను వారి రక్షణ కోసం స్వధార్ గృహానికి పంపిచారు. నిర్వాహకులు పవన్‌కుమార్, అజయ్‌లతో పాటుగా విటులపై కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలు

నాగులుప్పలపాడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): బైకును కారు ఢీకొనడంతో ఒకరు గాయపడ్డారు. అందిన వివరాల మేరకు.. ఉప్పుగుండూరులోని అంబేద్కర్ కాలనీకి చెందిన దేవరపల్లి మహేష్ బి.నిడమానూరులో డెకరేషన్ పనులు ముగించుకొని గురువారం తన ద్విచక్రవాహనంపై స్వగ్రామం వెళుతున్నాడు. ఈక్రమంలో నాగులుప్పలపాడు వద్ద జాతీయ రహదారిపై చీరాల వైపు వెళుతున్న కారు ఢీకొంది. దాంతో మహేష్ గాయపడటంతో 108వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

అవీ..ఇవీ..

జీతాల కోసం ఎక్సైజ్ ఈఎస్‌కు వినతి

ఒంగోలుక్రైం, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): సర్కార్ మద్యం దుకాణాలలో పనిచేసిన సిబ్బంది తమ జీతాలు ఇప్పించాలని కోరుతూ గురువారం ఒంగోలులోని ఎక్సైజ్ ఈఎస్ షేక్ ఖాజామొహీద్దిన్ కలిసి విన్నవించారు. గత నెలన్నర కాలంగా జిల్లాలో పనిచేసిని సిబ్బందికి జీతాలు రాలేదని వారు తెలిపారు. దీంతో ఈఎస్ మాట్లాడుతు సిబ్బంది మద్యం దుకాణాలలో ఉన్న ఫర్నీచర్ పూర్తిగా అప్పగించిన తరువాత బిల్లులు పెడతామని, తరువాత రెండు, మూడు రోజులలో జీతాలు వస్తాయని చెప్పారు.

డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలి : ఎస్ఎఫ్ఐ

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రకేసరి యూనివర్శిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు వచ్చేనెల 5వతేదీ నుంచి జరగనున్న సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. గురువారం స్థానిక యూనివర్శిటీలో వీసీ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అత్యధిక శాతం మంది కాంట్రాక్టు, గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులు మాత్రమే కొనసాగుతున్నారని తెలిపారు. దసరా సెలవులతో పాటు పది రోజుల పాటు జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షాలు పడటంతో విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేదని చెప్పారు. ఈనేపథ్యంలో విద్యార్థులు పరీక్షలకు రాసేందుకు ఇబ్బందులు పడుతారని, అందువల్ల వాయిదా వేయాలని వీసీని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వినోద్, కె.విజయ్, బండి వీరస్వామి పాల్గొన్నారు.

రేపు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు లోక్‌సభసభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి శని, ఆదివారాల్లో ఒంగోలులో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. శనివారం ఉదయం 8 గంటలకు స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. పదిన్నర గంటలకు టీడీపీ కార్యాలయంలో జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం సాయి ఐటీఏ కన్వెన్షన్‌హాలులో జరిగే రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. ఆదివారం ఉదయం పది గంటలకు తర్లుపాడులోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే 75ఏళ్ల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

పేస్‌లో అవగాహన సదస్సు

ఒంగోలువిద్య, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ తృతీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం పవర్ ఎలక్ట్రానిక్స్ ఇన్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్ అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. కళాశాల పూర్వ విద్యార్థి, హైదరాబాద్‌లోని ఎవర్‌నాథ్ హెల్త్ సర్వీసెస్ ఇంజనీర్ అనలిస్ట్‌గా పనిచేస్తున్న కుమ్మరి గోపికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పవర్ ఎలక్ట్రానిక్స్ అవశ్యకత, ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, విభాగాధిపతి బి.నాగరాజు, కో ఆర్డినేటర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలను పాటించాలి


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అహ్వానితులు

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం భాగ్యనగర్‌లోని నారాయణ ఒలంపియాడ్ స్కూలులో గురువారం విద్యాప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ రమా మాట్లాడుతూ భావి భారత నిర్మాణంలో విద్యార్థుల అభ్యున్నతి, నారాయణా విద్యాసంస్థలు రూపొందించిన ప్రమాణాలను వివరించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, శాఖాధిపతులు రాజేష్, దివ్య ప్రమీల, ఏజీఎంలు పెద్దిరెడ్డి, వేదవతి, శ్రీనివాస్, కో ఆర్డినేటర్స్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

రౌడీషీటర్ల వివరాలు నమోదు చేయాలి


మాట్లాడుతున్న సీఐ శ్రీకాంత్‌బాబు

సంతనూతలపాడు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల వివరాలను నమోదు చేయాలని సీఐ శ్రీకాంత్‌బాబు ఆదేశించారు. గురువారం సంతనూతలపాడు పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైండోవర్ అయిన రౌడీషీ టర్ల కొత్త ఫొటోలను, వారు ఉండే నివాసప్రాంత అడ్రస్సులు తదితర పూర్తి వివరాలను స్టేషన్‌లో పొందుపరచాలన్నారు. బైండోవర్ అయి కూడా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ అజయ్‌బాబుకు సూచించారు.

దోర్నాలలో ఉచిత కంటి వైద్య శిబిరం


వృద్ధుడిని పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

పెద్దదోర్నాల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్‌వీ. నారాయణరెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నంద్యాలకు చెందిన శాంతిరాం వైద్యశాల సిబ్బంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన కొందరికి ఉచితంగా చికిత్సలు నిర్వహించేందుకు సిఫారసు చేశారు. శాంతిరాం వైద్యశాల యాజమాన్యం సొంత ఖర్చులతో వాహనంలో నంద్యాలకు తరలించి చికిత్సల అనంతరం తిరిగి దోర్నాలకు చేర్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంటి, షేక్ మంజూర్ భాష, నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, తాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో సమస్యల కూత

- ప్రయాణికుల సౌకర్యాలు పట్టించుకోని అధికారులు
- మూలన పడిన మినరల్ వాటర్ ప్లాంట్
- టూ వీలర్ పార్కింగ్‌కు వసతి కరువు

పశ్చిమ ప్రకాశంలో మార్కాపురం రైల్వేస్టేషన్ అత్యంత రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో రైల్వేశాఖకు ఈ స్టేషన్ వలనే అధిక ఆదాయం వస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే. దీంతో ఈ స్టేషన్‌ను ఆరు వసంతాల క్రితమే ఆదర్శ రైల్వేస్టేషన్‌గా అధికారులు ప్రకటించారు. అయితే ఈ స్టేషన్‌లో మాత్రం సమస్యలు కూత పెడుతున్నాయి.


మార్కాపురం రైల్వేస్టేషన్

మార్కాపురం రూరల్ అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం రైల్వేస్టేషన్ నుంచి నిత్యం వందల మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. అయితే రైల్వేస్టేషన్‌లో వసతులను చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణీకులకు కనీసం నాణ్యమైన మంచి నీటి సౌకర్యం కూడా లేదని వాపోతున్నారు.

మూలనపడ్డ మినరల్ వాటర్ ప్లాంట్

గతంలో వైవీ.సుబ్బారెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో ఎంపీ గ్రాంట్‌తో రైల్వేస్టేషన్‌లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ఆ ప్లాంట్ మూలనపడి నిరుపయోగంగా ఉంది. ఆ గదిని ఇప్పుడు రైల్వేకు సంబంధించిన సామాగ్రిని భద్రపరుచుకోవడానికి ఉపయోగిస్తున్నారు. మినరల్ వాటర్ తయారు చేసే మిషన్లు పడ్డాయి. దీంతో ప్రయాణికులకు తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. స్టేషన్‌లో ఉన్న మిగిలిన కుళాయిలకు కూడా సాదారణ తాగు నీరు సక్రమంగా సరఫరా కావడంలేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాల పార్కింగ్‌కు ఇక్కట్లే

ఆ రైల్వే స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయాలంటే అభద్రతా భావానికి గురవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలను స్టేషన్ ఆవరణలో ఎక్కడ పడితే అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. అయితే పార్కింగ్ చార్జీల వసూలు చేయడంలో కాంట్రాక్టర్ మాత్రం ఎక్కడా రాజీ పడటంలేదు. రోజుకు సమారు రూ.24 అద్దె వసూలు చేస్తున్నారని వాహన దారులు వాపోతున్నారు.

అసంపూర్తిగా అభివృద్ధి పనులు

సాదారణ రైల్వేస్టేషన్ నుండి ఎస్ఎస్‌జి-3, ఆ తరువాత ఎస్ఎస్‌జి-4 గ్రేడ్‌గా మారినా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. ప్లాట్ పాం అభివృద్ధి పనులు కొన్ని చోట్ల అసంపూర్తిగా ఉన్నాయి. రైల్వేస్టేషన్‌కు వచ్చిన సమయంలో ఏ బోగి ఎక్కడ నిలబడుతుందో ముందుగా సూచించే కోచ్ ఇండికేటర్‌లను ఏర్పాటు చేయలేదు. ప్లాట్‌పాంలలో ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు కుర్చీలు సరిపడా లేకపోవడంతో ప్రయాణికులు కొందరు నేల పైనే కూర్చునే పరిస్థితి ఏర్పడింది. . స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అతిథి గృహాల నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రైళ్ల రాకపోకల వివరా లు తెలిపే డిజిటల్ నేమ్ బోర్డులను ఏర్పాటు చేయ లేదు. మూడేళ్ళ క్రిందట ప్రారంభించిన పార్కులో ప్రస్తుతం పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగాయి. దీంతో ఆ పార్కు నిరుపయోగంగా తయారైంది. సంబంధిత అధికారులు దృష్టి సారించి రైల్వే స్టేషన్‌లో సమస్యలను పరిష్కరించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.




రైల్వేస్టేషన్ వద్ద ఆరుబయట నిలిపిన వాహనాలు, అసంపూర్తిగా నిలిచిన అతిథిగృహాలు, మూలనపడిన ఆర్‌వో ప్లాంట్‌గది

బాస్కెట్‌బాల్‌లో రాయవరం విద్యార్థుల సత్తా


బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

మార్కాపురం రూరల్ అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి). మండలంలోని రాయవరం గ్రామ పరిధిలోని ఎంజేపీఏపీబీసీ పాఠశాలలో చదువుతున్న బాలికలు బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటారు. అండర్-17, 14 విభాగాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సునీత ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరులోని టీపీఆర్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. అండర్ -14, 17 విభాగాల్లో డి.రసూల్‌బీ, బి గాయత్రి, టి.గాయత్రి, యు.వెంకటదివ్యలు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 26, 27, 28 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరు ఎస్‌వీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. క్రీడాకారులకు ఆర్థికంగా సహకరించాలని ఉపాధ్యాయులను కోరారు.


ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

త్రిపురాంతకం : మండలంలోని గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 విభాగాలలో జె.పంగులూరులో జరిగిన ఎంపికలలో అండర్-14 విభాగంలో పాఠశాలకు చెందిన పి.స్వాతి, ఎస్.వైష్ణవిలు అండర్-17 విభాగంలో ఎస్.కృష్ణసరిత, ఎల్.వెంకటరంజితలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, డి.బాలరాజు తెలిపారు. క్రీడాకారులు నవంబరు 2 నుంచి 4వ తేదీ వరకు అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారన్నారు. ఈసందర్భంగా ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్ఎంసీ చైర్మన్ గాలిరెడ్డి, గ్రామస్థులు అభినందించారు.

వైద్యుల సమస్యలు పరిష్కరించాలని వినతి

మార్కాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వైద్యుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవైద్యారోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌కు గురువారం వైద్యుల అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాటమాల రాహుల్ వినతిపత్రం అందజేశారు. వివిధ వైద్యుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పద్మావతికి కూడా వైద్యుల అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.

కరివెన బ్రాహ్మణ సత్రాల సలహాదారునిగా జగన్నాథ్

మార్కాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తంగిరాల నాగజగన్నాథ్ అఖిల భారత కరివెన బ్రాహ్మణ సత్ర సముదాయాల నిర్వహణ సలహాదారునిగా నియమితులయ్యారు. సముదాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ఆర్ శ్రీనివాస్, డాక్టర్ వేణుగోపాల్ నుంచి గురువారం ఈయనకు అధికారికంగా ఉత్వర్వులు అందాయి. సత్ర సముదాయాల అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జగన్నాథ్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మార్కాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఎస్వీకేపీ కళాశాల వద్ద మృతిచెందిన టీడీపీ క్రియాశీలక కార్యకర్త కూరపాటి రాజశేఖర్ (సామేల్) కుటుంబానికి గురువారం హైదరాబాద్‌కు చెందిన మూడుమాల సంతోష్ సాయం అందించారు. సంతోష్ తరపున ఆయన ప్రతినిధి శ్యామ్‌కుమార్ రూ.లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌లను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద మృతుని కుటుంబ సహాయార్థం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపుమేరకు ఆర్థిక సాయం అందిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నందిగం జెస్సీబాబు, ఫ్రాంక్లిన్, వినయ్, పాస్టర్ ఆండ్రూస్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం

మార్కాపురం వన్‌టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ కాలనీలోని పలు సమస్యలు పరిష్కరిస్తామని డీఈ శ్రీనివాసులు అన్నారు. స్థానిక భగత్ సింగ్ కాలనీని గురువారం ఆయన ఏఈ ఉమామహేశ్వరరావు, శంకర్‌నాయక్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో పైప్‌లైన్ల సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్‌లైన్‌లు, వీధి దీపాలు పరిశీలించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

పొదుపు మహిళల ఉత్పత్తులను ఆదరించాలి

మార్కాపురం వన్‌టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను ఆదరించాలని టీడీపీ నియోజకవర్గ నాయకులు కందుల రామిరెడ్డి అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో స్థానిక మహిళా మార్టులో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ డీవీఎస్ నారాయణ మాట్లాడుతూ.. మహిళలు తయారుచేసిన అల్లికలు, బుట్టలు, వివిధ వస్తువులను మార్కెటింగ్ సదుపాయాల కోసం మరింత మెరుగుపర్చుకోవాలన్నారు.

అక్రమంగా నిల్వచేసిన బాణసంచా స్వాధీనం


మార్కాపురంలో స్వాధీనం చేసుకున్న బాణసంచా

మార్కాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా నిల్వ ఉంచిన రూ.3 లక్షల విలువైన బాణసంచాను మార్కాపురం పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వివేకా నంద పాఠశాల సమీపంలోని ఒక రేకుల షెడ్డులో మండలంలోని అమ్మవారిపల్లికి చెందిన పోలేబో యిన వెంకటేశ్వర్లు బాణసంచాను నిల్వ ఉంచాడు. సమాచారం అందుకున్న సీఐ సుబ్బా రావు సిబ్బందితో అక్కడకు వెళ్లి పరిశీలించారు. ఎలాంటి బిల్లులు లేకుండా బాణసంచా నిల్వచేసినట్లు విచారణలో తెలిసింది. దీంతో బాణసంచా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదుబాబు తెలిపారు.

కంభం పట్టణంలో

కంభం : పట్టణంలో నివాసగృహాల మధ్య ఓ ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన సుమారు లక్ష రూపాయల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకున్నట్లు కంభం ఎస్సై నరసింహారావు తెలిపారు. పట్టణానికి చెందిన రాచముడుగు ప్రహల్లాద్ అనే వ్యక్తి దీపావళి టపాకాయలు ఎటువంటి అనుమతులు లేకుండా సంఘ వీధిలో ఓ ఇంటిలో నిల్వ ఉంచాడు. వీటి విలువ రూ.లక్ష ఉంటుందని ఎస్సై తెలిపారు. సమాచారం తెలియడంతో దాడులు నిర్వహించి బాణసంచాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

బెల్ట్‌షాపు వేలంలో పాల్గొన్న నిందితులపై కేసు నమోదు

కంభం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : అర్థవీడు మండలం మాగుటూరు గ్రామంలో బెల్టుషాపు నిర్వహణ వేలంలో పాల్గొన్న 20 మందిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు అర్థవీడు ఎస్సై సుదర్శన్ తెలిపారు. సోమవారం మాగుటూరు గ్రామ దేవాలయ కమిటి సభ్యులు గ్రామంలో ఇరుపార్టీలకు చెందిన వారు బెల్టుషాపు ఏర్పాటు చేసుకొనేందుకు వేలం నిర్వహించారు. వేలంలో పాల్గొని అధిక వేలం పాడిన వారు 20 సంవత్సరాలపాటు బాటిల్‌పై రూ.30 నుంచి రూ.50 పెంచుకుని అమ్ముకోవచ్చని చెప్పడంతో ఓ వ్యక్తి 7 లక్షలకు వేలం దక్కించుకున్న విషయం విధితమే. విషయం తెలుసుకున్న అర్థవీడు ఎస్సై సుదర్శన్ బుధవారం రాత్రి మాగుటూరు గ్రామం వెళ్లి వేలంలో పాల్గొన్న వారిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నాడు. అర్థవీడు తహసీల్దార్ ఎదుట హాజరుపరచి రూ.5లక్షల సొంత పూచీకత్తుపై చట్టపరమైన చర్యల నిమిత్తం నోటీసులు జారీ చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా ఇటువంటి అక్రమ చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గిద్దలూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం రాచర్లలోని స్పందన ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఇలాంటి పోటీలు మీ జ్ఞానాన్ని మరింత పెంచుతాయని, పోటీలను పర్యవేక్షించిన రూరల్ సీఐ రామ కోటయ్య, ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. విజేతలకు వారోత్సవాల చివరి రోజు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

గిద్దలూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కొంగళవీడు రోడ్డులోని బీజేపీ నాయకులు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదును చేస్తున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బీవీ.రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ.నారాయణ, బీజేపీ నాయకులు వీరచక్రం, నాగేశ్వరరావు, రాచర్ల కాసులు, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ల పంపిణీ


హెల్మెట్లను పంపిణీ చేస్తున్న హరనాథ్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని డీజీఆర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హరినాథరెడ్డి ఉచితంగా హెల్మెట్లను గురువారం పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి మగవారే ఎక్కువ ఆధారమని, వారి రక్షణే కుటుంబానికి రక్షణగా ఉంటుందని, మోటార్ సైకిల్‌పై వెళ్లే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సిబ్బందికి డాక్టర్ హరినాథరెడ్డి సూచించారు.

వసతిగృహంలో ఎంపీడీవో తనిఖీ

త్రిపురాంతకం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని హాస్టళ్ళు, కస్తూర్బా పాఠశాలను ఎంపీడీవో రాజ్‌కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్సీ, బీసీ బాలుర హాస్టళ్లు, ఎస్సీ బాలికల హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్యను తెలుసుకున్నారు. వారికి ఉన్న వసతులు పరిశీలించారు. పాఠశాలకు ప్రహరీగోడ సమస్య, నిర్మాణంలో ఉండి ఆగిపోయిన అదనపు తరగతి గదుల పురోగతి తదితర అంశాలపై నివేదికను తయారు చేసి జిల్లా అధికారులకు పంపుతామని తెలిపారు.ఆయన వెంట ఎంఈవో కెటి.మల్లిఖార్జుననాయక్, ఈవోపీఆర్‌డీ రామసుబ్బయ్య పాల్గొన్నారు.

మురుగు సమస్యలకు ప్రత్యేక డ్రైవ్‌తో చెక్

● మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక కార్యక్రమం ద్వారా పూడికతీత సమస్యలు పరిష్కరిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. స్థానిక 16వ వార్డులోని మ్యాన్ హోల్ వద్ద పూడిక పనులను గురువారం పారిశుధ్య సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చాలామంది చెత్తను సైడు కాల్వల్లో పడవేస్తున్నారన్నారు. వర్షాల సమయంలో మురుగు రోడ్డు పైకి చేరి ప్రజలకు ఇబ్బంది కల్గుతుందన్నారు. ప్రజలు అర్థం చేసుకుని మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు పామూరు విద్యార్థుల ఎంపిక

పామూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9 మంది ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయిని మస్తాని తెలిపారు. ఎంపికైన వారిలో కే శాంతి, వి. రజిని, ఆర్. కళాంజలి, ఏ మనీషా, పి. జుహా, జి. నందిని, జె. ప్రవళిక, ఎస్‌కే సమీర్, ఎస్‌కే సాధిక్‌లు ఉన్నారు.

ప్రభుత్వ స్థలాలపై అక్రమార్కుల కన్ను




దర్శి-అద్దంకి రోడ్డులో ఆక్రమణలకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వ స్థలం (ఇన్‌సెట్లో) దర్శి-పొదిలి రోడ్డులో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

కూటమినేతలతో కలిసి ఆక్రమణకు ఎత్తులు

దర్శి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాల స్వాహాకు అక్రమార్కులు కొత్త ఎత్తులు వేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేకసార్లు వారు ఆక్రమణలకు యత్నించారు. పలు కారణాల వలన అప్పుడు సాధ్యం కాకపోవటంతో తాజాగా కొంతమంది స్థానిక కూటమి నాయకుల ద్వారా యత్నాలు చేస్తున్నారు. దర్శి-అద్దంకి ప్రధాన రహదారిని ఆనుకొని సుమారు 80 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది అందులో కొంత స్థలాన్ని రోడ్డుకు, సొసైటీ భవనానికి అధికారులు కేటాయించారు. ప్రస్తుతం 50 సెంట్ల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. అక్కడ సెంటు విలువ రూ.10 లక్షలకు పైగా ఉంది. ఈ నేపథ్యంలో సుమారు రూ.5 కోట్లకు పైగా విలువచేసే ఆ ప్రభుత్వ భూమిని స్వాహా చేసేందుకు అక్రమార్కులు మళ్లీ యత్నాలు ఆరంభించారు గతంలో కొంతమంది అక్రమార్కులు అప్పటి వైసీపీ నాయకులకు ముడుపులు చెల్లించి ప్లాట్లు వేసి విక్రయించే ప్రయత్నాలు చేశారు. కొంతమంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటంతో ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎన్నికలకు ముందు కొంతమంది ఆ స్థలానికి నకిలీ పట్టాలు సృష్టించి స్వాహా చేసే ప్రయత్నాలు చేశారు. ఆంధ్రజ్యోతి అన్నీ సందర్భాల్లో అక్రమార్కుల స్వాహా యత్నాలపై వరుస కథనాలు ప్రచురించటంతో అధికారులు స్పందించి ఆక్రమణలకు గురికాకుండా ఆపారు. ప్రస్తుతం కొంతమంది అక్రమార్కులు స్థానిక కూటమి నాయకుల ద్వారా ఆస్థలాన్ని కాజేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

అదేవిధంగా దర్శి-పొదిలి రోడ్డులో కాటేరువాగు పక్కన గల ప్రభుత్వ భూమిని ప్లాట్లు వేసేందుకు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక వైసీపీ నాయకుడు యత్నించాడు. స్థానికులు అడ్డుకొని ఆ స్థలంలో రామాలయం తరుపున కల్యాణ మండపం నిర్మించి ప్రజల కోసం సద్వినియోగం చేయాలని నిర్ణయించారు. అక్కడ ఎలాంటి ఆక్రమణలు జరగకుండా ఆ ప్రాంత వాసులు చిన్న ఆంజనేయస్వామి గుడిని కూడా నిర్మించారు. అధికారులు కూడా అప్రమత్తమై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో ఆక్రమణలకు గురికాకుండా ఆపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అక్రమార్కులు కొత్త ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది స్థానిక నాయకులను ఆకట్టుకొని వారి ద్వారా కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని స్వాహా చేసేందుకు యత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. దర్శి పట్టణం, గ్రామాల్లో అనేక విలువైన ప్రభుత్వ స్థలాలు, భూములు ఉన్నాయి. వాటి వివరాలను పూర్తి సమాచారంతో భద్రపరిచాం. ఎవరైనా ప్రభుత్వ స్థలాల్లో అడుగు పెడితే సహించబోం. అన్నీ ప్రభుత్వ స్థలాలకు కంచెలు ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తాం.

- ఎం శ్రావణ్‌కుమార్, తహసీల్దార్, దర్శి

దేవస్థాన షాపుల స్వాధీనం

ఎండోమెంట్ సిబ్బందితో ఆక్రమణదారుల వాగ్వివాదం

వేలం నిర్వహించి షాపులను అద్దెకిస్తామని అధికారుల వెల్లడి




షాపుల్లోని వస్తువులను బయటకు తెస్తున్న సిబ్బంది (ఇన్‌సెట్లో) దుకాణాలను సీజ్ చేస్తున్న దేవస్థాన అధికారులు

పామూరు, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి) : పామూరు శ్రీవల్లీ భుజంగేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించిన 12 షాపులను ఎండోమెంట్ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎం. పానకాలరావు ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది పోలీస్ పహారా నడుమ గురువారం స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు, ఎండోమెంట్ అధికారుల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. ఏమాత్రం ధైర్యం సడలని సిబ్బంది షాపుల్లోని వస్తువులను బలవంతంగా బయట పడవేసి షాపులను సీజ్ చేశారు. పట్టణంలో 204 /2 లో 11 సెంట్ల భూమిలో భుజంగేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి 12 షాపులు ఉన్నాయి. వాటిలో కొంతమంది 34 సంవత్సరాలుగా వ్యాపారాలు చేసుకొంటున్నారు. మరికొంతమంది సక్రమంగా అద్దెలు సైతం చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థాన అధికారులు పలు దఫాలుగా నోటీసులు పంపించినా స్పందన లేక పోయింది. దీంతో ఎండోమెంట్ యాక్ట్ ప్రకారం పోలీసుల సహకారంతో గురువారం షాపులను ఖాళీచేయించారు.

ఈ సందర్భంగా షాపుల నిర్వాహకులకు, దేవస్థాన సిబ్బంది మధ్య వాదులాట జరిగింది. చట్టప్రకారమే ఖాళీ చేయిస్తున్నామని దేవస్థాన అధికారులు తెలిపారు. మొత్తం 12 షాపులకు గాను ఒక షాపునకు సంబంధించిన వ్యక్తి కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకోవడంతో ప్రస్తుతం 11 షాపులను మాత్రమే ఖాళీ చేయించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేవస్థాన యాక్ట్ ప్రకారమే చర్యలు తీసుకున్నామని, వచ్చే నెల 6న దేవస్థాన ఆవరణలో షాపులకు బహిరంగ వేలం నిర్వహిస్తామని, మార్కెట్ విలువ ప్రకారం మూడేళ్ల వరకు అద్దెకు ఇచ్చే విధంగా నిర్ణయిస్తామని ఏసీ తెలిపారు, ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో నరసింహబాబు, 12 మంది ఇతర దేవస్థానాలకు సంబంధించి ఈవోలు, సిబ్బంది, సీఐ ఎం. భీమానాయక్, పామూరు, సీఎస్‌పురం ఎస్ఐలు టి. కిశోర్ బాబు, ఆర్. సుమన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

శ్మశానంలో నీరు తొలగింపు

సీఎస్‌పురం(పామూరు)అక్టోబరు24 (ఆంధ్రజ్యోతి) : శ్మశానవాటికలో వర్షపు నీరు నిలబడి ఇబ్బంది కరంగా ఉందని కొందరు పోస్టులు పెట్టడంతో టీడీపీ నాయకులు స్పందించారు. సీఎస్‌పురం గ్రామంలోని శ్మశాన వాటికలో నిలిచి ఉన్న వర్షపు నీటిని టీడీపీ నాయకలు మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, ఎస్‌సీ మాలకొండయ్య, సంగిశెట్టి రమేష్, షేక్ షా, సుబ్బారావులు స్పందించి ఎక్స్‌కవేటర్ సహాయంతో గురువారం తొలగించారు.

పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్

పీసీపల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం పీసీపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్‌హౌస్ నిర్వహించారు. పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఎస్సై జి.కోటయ్య పోలీస్‌స్టేషన్‌లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, సిబ్బంది విధులను వివరించారు.

ప్రభుత్వ పాఠశాలకు సన్నబియ్యం అందజేత

పెదవరిమడుగు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందించేందుకు పలువురు దాతలు సన్నబియ్యాన్ని అందజేశారు.పెదయిర్లపాడుకు చెందిన ఉండేల నారాయణరెడ్డి, వెంగళాయపల్లికి చెందిన మాలక్ష్మయ్యలు 7వేల రూపాయల విలువ కలిగిన బియ్యం, ఉపాధ్యాయుడు స్వర్ణ రమణయ్య 10వేల రూపాయల విలువ కలిగిన మసూర బియ్యాన్ని ఎస్ఎంసీ చైర్మన్ శ్రీను ద్వారా అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రికి రూ.2 లక్షల విరాళం

ఎమ్మెల్యే ఉగ్రకు అందజేసిన నేతలు



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి విరాళం అందజేస్తున్న కృష్టారెడ్డి

వెలిగండ్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగిరెడ్డి పల్లి ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతుల కల్పనకు కంకణంపాడు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త, టీడీపీ సీనియర్ నాయకులు చిలకల కృష్టారెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డికి అందజేశారు. అదేవిధంగా మండలంలోని రామగోపాలపురం పంచాయతీకి చెందిన సర్పంచ్ బొబ్బా తిరపతమ్మ కుమారులు రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతలు ఆసుపత్రి అభివృద్ధికి విరాళం అందజేయడం అభియందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, గవదకట్ల మాలకొండయ్య, సాన జయపాల్ రెడ్డి, శ్రీనువాసు రెడ్డి, బొప్పరాజు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు .

పశు సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

కనిగిరి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పశు సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక పశు సంవర్థకశాఖ కార్యాలయంలో గురువారం గొర్రెలకు నట్టల నివారణా మందును వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులు ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన 21వ జాతీయ పశుగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, సీఎస్‌పురం వెటర్నరీ ఏడీఏలు శ్రీనివాసులురెడ్డి, రమేష్, వెటర్నరీ వైద్యాధికారులు బాలకృష్ణ, మునీర్, శ్రీసాయి, హనుమాసాహెబ్, ప్రశాంతి, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి యువరైతు మృతి

కురిచేడు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కురిచేడు మండలంలో విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. కురిచేడుకు చెందిన అంకె ఏడుకొండలు (36) పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. అక్కడ విద్యుత్ మోటారు ఆన్‌చేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం పొలానికి వెళ్లిన వారు చూసి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఏడుకొండలు భార్య రమణ ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏడుకొండలు మృ దేహాన్ని పోస్టు మార్టం కోసం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

29 గోకులం షెడ్‌ల మంజూరు

తాళ్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పశుపోషకుల అభివృద్ధి కోసం ప్రభుత్వం 29 గోకులం షెడ్‌లు మంజూరు చేసిందని ఎంపీడీవో కె.సుందరరామయ్య తెలిపారు. మండలంలో శివరాంపురం గ్రామంలో నిర్మిస్తున్న గోకులం షెడ్ మార్కింగ్ పనులను ఎంపీడీవో గురువారం పరిశీలించారు. గోకులం షెడ్ కింద మండలంలో 29మంది లబ్ధిదారులను ఎంపికచేస్తామన్నారు.

ఇన్‌చార్జి వీఆర్‌వో వల్లే రీసర్వేలో తప్పులు

శివరాంపురం గ్రామసభలో వెల్లువెత్తిన దరఖాస్తులు



శివరాంపురం గ్రామసభలో దరఖాస్తులు అందజేస్తున్న ప్రజలు

తాళ్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : శివరాంపురం గ్రామ పూర్వపు ఇన్‌చార్జి వీఆర్‌వో కె.చంద్రశేఖరరెడ్డి తన ఇష్టాను సారం రీసర్వే జరపటం వల్లే గ్రామంలో ఎక్కువ శాతం భూముల వివరాలు తప్పుల తడకలుగా ఉన్నాయని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. శివరాంపురం గ్రామంలో గురువారం భూముల రీసర్వేపై గ్రామ సభ జరిగింది. గతంలో పని చేసిన ఇన్‌చారి వీఆర్‌వో చంద్రశేఖరరెడ్డి గ్రామంలో రీసర్వే జరుపుతున్న సమయంలో రైతులను పిలిచి భూములను పరిశీలించకుండా తన ఇష్టాను సారం భూముల వివరాలను తప్పులుగా నమోదు చేశారని ఆరోపించారు. గ్రామంలో 50శాతంపైగా రైతులకు చెందిన భూముల రికార్డులు తప్పులుగా ఉన్నాయన్నారు.డ్రోన్ ద్వారా సర్వే జరిపారే తప్ప క్షేత్రస్థాయిలో భూములను సర్వే జరపలేదన్నారు. బ్యాంక్‌ల వద్దకు క్రాప్‌లోన్లకు వెళ్లగా భూముల కొలతల్లో తేడాలు ఉన్నట్లు తెలిసిందన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్దకు తిరిగినా ఉన్నత స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాలని అధికారులు చెప్పారన్నారు.ప్రస్తుత ప్రభుత్వం రైతాంగ సమస్యలను గుర్తించి రీసర్వే గ్రామ సభలు నిర్వహిస్తూ దరఖాస్తులను తీసుకోవటంతో తమకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేశారు. రీసర్వే వల్ల ఉత్పన్నమైన సమస్యలపై 120 దరఖాస్తులను రైతులు అందజేశారు. డీటీ ఇమ్మానియెల్‌రాజు, రీసర్వే డీటీ ప్రశాంత్, ఇన్‌చార్జి మండల సర్వేయర్ మల్లికార్జున, వీఆర్‌వో పి. చంద్రశేఖర్ రావు, గ్రామ సర్వేయర్లు , రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలి

ముండ్లమూరు : మండలంలో నెలకొన్న పెండింగ్ భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ రావూరి శ్రీకాంత్ ఆదేశించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌వోల సమావేశం జరిగింది. హాజరైన వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మండలంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే..

దొనకొండ : గతంలో గ్రామాల్లో జరిగిన రీసర్వేలో రైతులకు ఎదురైన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నదని తహసీల్దార్ రమాదేవి స్పష్టం చేశారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోసం 30 అర్జీలు అందినట్లు తెలిపారు.

అదుపుతప్పి వాహనం బోల్తా



బోల్తాపడిన టమోటా కాయల లోడు వాహనం

పామూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : వేగంగా వస్తున్న టమోటా కాయలతో వస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడిందిఆ సంఘటన పామూరు తూర్పు బైపాస్ జాతీయ రహదారి వద్ద జరిగింది. కర్ణాటకకు చెందిన కేఏ 40టీ 5361 లనే నెంబర్‌గల ఆల్విన్ వాహనం బెంగళూరు నుంచి టమోటా కాయలతో పామూరు మీదుగా విజయవాడ టకు వెళుతున్నది. పామూరు మార్గంలోని తూర్పు బైపాస్ రహదారి వద్దకు తెల్లవారు జామున వచ్చే సరికి డ్రైవర్ నిద్రమత్తు కారణంగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న ఇనుప కమ్మీని ఢీకొని కాలువలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు ఎక్స్‌కవేటర్ సహాయంతో కాలువ నుంచి బయటకు లాగి అందులోని బాక్స్‌లను మరో వాహనంలోకి మార్చి సరుకును తరలించారు.

పాము కాటుకు మహిళ మృతి

ముండ్లమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కమ్మవారిపాలెం గ్రామానికి దూళ్ళ శౌరమ్మ(48) అనే మహిళ పాము కాటుకు గురై గురువారం సాయంత్రం మృతి చెందింది. శౌరమ్మ పొలంలో మేత కోస్తుండగా పాము కాటు వేసింది. దీంతో ఆమెను బంధువులు వినుకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యంలో చని పోయింది. ఈమెకు భర్త, నలుగురు పిల్లలు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

5

శుక్రవారం 25 అక్టోబరు 2024

- ఉచిత గ్యాసు సిలిండర్లతో ప్రజలకు భారీ ఊరట
- గడచిన ఐదేళ్లలో ప్రజలపై మోయలేని భారం
- భారం కేంద్రానిదైనా రాష్ట్ర ప్రభుత్వ హామీతో ఊరట
- భారాన్ని తగ్గించడం కోసం ఏటా 3 సిలిండర్లు ఉచితం
- 3 జిల్లాల్లో దాదాపు 17 లక్షల మందికి ప్రయోజనం
- ఒక్కో కనెక్షన్‌పై ఏడాదికి రూ. 2500 లబ్ది





ఊపిరి పీల్చుకోండి

వాయు, శబ్ధ కాలుష్యాలు పెరిగిపోతున్నాయి. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే గుంటూరువాసులు కొంతమేర వాయు కాలుష్యం నుంచి ఉపశమనం పొందుతున్నారు. గతంతో పోలిస్తే వాయు కాలుష్యం కొంత తగ్గిందని కాలుష్య నియంత్రణ అధికారులు ప్రకటించారు. దుమ్ము, ధూళి, పొగ, దుర్వాసన, హారన్ల మోతలు, చెవులు చిల్లులు పడేలా శబ్ధాలు.. ఇళ్లలో నుంచి బయటకు వచ్చి రోడ్డెక్కిన ప్రతిఒక్కరికీ ఎదురయ్యే పరిణామాలు. వాయు, శబ్ధ కాలుష్యాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గ్రామాలు, పట్టణాలతో పోలిస్తే నగర జీవి కాలుష్యాల కాటుకు బలవుతున్నారు. అయితే దేశంలో అధికంగా కాలుష్యం నమోదవుతున్న 132 నగరాలున్న జాబితా నుంచి గుంటూరు ఇప్పుడిప్పుడే బయటపడుతుంది. 2021 నుంచి 2024 ఆగస్టు వరకు వాయు కాలుష్యాన్ని చూస్తే 0.9 శాతం ఎమ్‌జీక్యూక్యూ తగ్గింది. ఇది ప్రస్తుత పరిణామాలతో పోల్చుకుంటే మెరుగేనని అధికారులు చెప్తున్నారు. వాయు కాలుష్యాన్ని ఇంకా తగ్గించి, శబ్ధ కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. అయితే గుంటూరు, బాపట్ల, పల్నాడు మూడు జిల్లాల పరిధిలో ఒక్క గుంటూరులో మినహా మిగిలిన మున్సిపల్ కేంద్రాల్లో కానీ, జిల్లా కేంద్రాలైన బాపట్ల, నరసరావుపేటల్లో కాలుష్య నియంత్రణపై అధికారులు దృష్టి సారించడంలేదన్న విమర్శలున్నాయి. అవగాహనా కార్యక్రమాలతోనే సరిపెడుతున్నారని తమ ప్రాంతాల్లో కూడా కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆయా పట్టణ ప్రజలు కోరుతున్నారు.



గుంటూరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద కాలుష్య నమోదు యంత్రం



గుంటూరులో త్వరలో ఏర్పాటుకు సిద్ధమైన కాలుష్యం లెక్కించే యంత్రం

- గుంటూరులో కాలుష్యం కట్టడి
- సాధారణ స్థాయిలోనే శాతాల నమోదు
- మరింతగా తగ్గాలని కోరుకుంటున్న ప్రజలు
- అధిక కాలుష్య నగరాల జాబితా నుంచి బయటకు
- మిగిలిన పట్టణ ప్రాంతాల్లో అందుబాటులో లేని యంత్రాలు
- ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలతో సరి

గుంటూరులోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద వాయుకాలుష్య నమోదుయంత్రాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో నమోదైన శాతాలు..

ఏడాది శాతం	(ఎమ్‌జీక్యూక్యూ)
2021	61
2022	60.9
2023	60.3
2024(ఆగస్టుకి)	60.4

6



దీపావళి కానుక

గుంటూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): తమను గెలిపిస్తే 'సూపర్ సిక్స్' పథకంలో భాగంగా ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తానని అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రజలకు హామీ యిచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీ నెరవేర నుంది. నాడు 'దీపం' పథకం ద్వారా పేదలకు వంట గ్యాసు కనెక్షన్లు ఇచ్చి వారి ఇళ్లలో వెలుగులు నింపిన టీడీపీ ప్రభుత్వం, ఈ దీపావళికి ఉచిత సిలిండర్లను ప్రజలకు అందించనుంది. ఈ పథకం అమలులోకి రానుండడంతో పేదల ఇళ్లలో 'దీపాల' వెలుగులు రెట్టింపు కానున్నాయి. దీపావళి రోజునే ఈ పథకం ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. దీని అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాల రూపకల్పనకు కసరత్తు చేస్తోంది. ఈ పథకం అమ లుతో ప్రతి నాలుగు నెలలకు ఒక ఉచిత సిలిండర్ పొందవచ్చు.

● విధివిధానాలపై కసరత్తు

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో దాదాపు 19 లక్షల వంట గ్యాసు కనెక్షన్లు ఉన్నాయి. గుంటూరు జిల్లాలోనే 7 లక్షల కనెక్షన్లు వుండగా, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 12లక్షల గ్యాసు కనెక్షన్లు ఉన్నాయి. వీరిలో ఎంతమంది ఈ పథకానికి అర్హులవుతారు. ఎలాంటి విధి విధానాలు రూపొందిస్తే ఎక్కు వ మందికి లబ్ది చేకూరు తుంది అన్న అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు కస రత్తు చేస్తున్నా రు. రాష్ట్రంలో విధిగా నివాసం వుండేవారే ఈ పథ కానికి అర్హులవుతా రు. ఈ పథకం పొందా లంటే గ్యాస్ కనెక్ష న్ వుండి, ఆర్థికంగా వెనకబడినవారై ఉండాలి. బీపీఎల్ కు టుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రధానంగా తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారని అధికారులు సూత్రప్రాయంగా చెబుతున్నారు. అయితే, దీనికి సంబంధించి జిల్లా అధికారులకు సమాచారం రావాల్సి వుంది. పూర్తిస్థాయి సమాచారం వస్తే ఈ పథకానికి ఎంత మంది అర్హులు అవుతారనే విషయంపై స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తాజా గణాంకాల ప్రకారం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో మొత్తం 17లక్షల తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే కనుక ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17లక్షల మందికి ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇవ్వాల్సి ఉంటుంది.

● సిలిండర్లు పొందడం ఇలా..

రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అక్టోబరు 31వ తేదీన ప్రారంభించనుంది. ఈ నెల 24వ తేదీ నుంచి గ్యాసు బుకింగ్‌లు ప్రారంభించనున్నారు. బుక్ చేసుకున్న వినియోగదారులు సిలిండర్ డెలివరీ సమయంలో మాత్రం సిలిండర్ ధర చెల్లించాల్సి వుంటుంది. ప్రస్తుతం 14.2 కిలోల వంట గ్యాసు సిలిండర్ ధర రూ. 876 వుంది. ఈ మొత్తం వినియోగదారుడు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ రూ. 25 వినియోగదారుల బ్యాంకు ఖాతాలో జమవుతాయి. పోగా మిగిలిన రూ.851ను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి రాయితీ కింద ఇస్తుంది.

● గడచిన ఐదేళ్లలో మోయలేని భారం

గృహావసరాల కోసం వినియోగించుకునే వంట గ్యాసు భారం ప్రజలపై మోయలేనంతగా పెరిగింది. గడిచిన పదేళ్లలో ఈ భారం 150 శాతానికి మించి పెరిగింది. గడిచిన ఐదేళ్లలోనే ఈ భారం 100 శాతం పెరిగింది. 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు వంట గ్యాసు సిలిండర్ ధర రూ. 436 ఉండగా, అది 2019 నాటికి రూ.706కు పెరగగా, 2021 నాటికి రూ.949కు, 2022 నాటికి రూ. 1,150 నుంచి రూ.1,200 వరకూ వెళ్లడంతో ప్రజలు తారెత్తిపోయారు. వంట గ్యాసు మంటలు దావానలంలా అలముకోవడంతో కేంద్రం దిగివచ్చి, గ్యాసు భారాన్ని కొంత మేర తగ్గించింది. కానీ, గత వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తగ్గించకపోవడంతో, వంట గ్యాసు ధర రూ. 876గా ఉంది. అయితే, వంట గ్యాసు భారాన్ని మరింత తగ్గించేందుకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు సూపర్ సిక్స్‌లో భాగంగా ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన నాలుగు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. మొత్తంగా ప్రతి ఏటా ఒక్కో కనెక్షన్‌పై రూ.2,500 లబ్ది వినియోగదారులకు దక్కనుంది.

- స్థానిక సంస్థలకు నిలిచిన నిధులు
- తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం
- మూడు మున్సిపాల్టీలు, 69 పంచాయతీలకు ఆగిన నిధులు

ఎన్నికలు జరగలేదని.. ఝలక్



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

కేంద్ర ప్రభుత్వం స్థానికసంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని మూడు మున్సిపాల్టీలు, 69 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. 15వ ఆర్థికసంఘం నిధులు నిలివేసింది. నరసరావుపేట, బాపట్ల, పొన్నూరు మున్సిపాల్టీలు రూ.8.91కోట్లు, 69 పంచాయతీలు సుమారు 3.5కోట్లు నిధులను చేజార్చుకున్నాయి. జనాభా ప్రాతిపదికన ఆర్థికసంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం స్థానికసంస్థలకు విడుదల చేస్తుంటుంది. పాలకవర్గాలు ఉంటేనే నిధులు విడుదల చేయాలన్న నిబంధన ఉంది. ఫలితంగా పల్నాడు, బాపట్ల జిల్లా కేంద్రాలైన నరసరావుపేట,

(మిగతా 6వ పేజీలో...)

పర్చూరుకు.. వర(ం)మాల

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న ఆంధ్రపదేశ్ సహా ఐదు రాష్ట్రాల్లో వరమాల ప్రాజెక్టులో భాగంగా ఓడల అభివృద్ధి, మరమ్మతుల క్లస్టర్లు ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ వరమాల ప్రాజెక్టుకు పర్చూరు నియోజకవర్గాన్ని వరించబోతోంది. గతంలోనే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీర ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందనే ప్రతిపాదనలను పలుమార్లు కేంద్రం ముందుంచారు. దీనికి తోడు పర్యావరణ సమస్యలు కూడా ఇక్కడ ఉత్పన్నం కావని వ్యర్థాలు పోవడానికి కూడా ప్రత్యేక వ్యవస్థ ఉందని వివరించారు. ఇటీవల కేంద్రమంత్రి పెమ్మసానిని కూడా కలిసి ఇదే విషయంపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించడంతో ఎట్టకేలకు కేంద్ర బృందం ఆదివారం ఓడల క్లసర్ ప్రతిపాదిత స్థలం ఏర్పాటు పరిశీలనకు మోటుపల్లి రానుండడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పల్లెపాలెం నుంచి మోటుపల్లి వరకు విస్తరించి ఉన్న తీర ప్రాంత పరిధిలో ఈ క్లస్టర్ ఏర్పాటు కానుందని సమాచారం.

కేంద్ర బృందం కూడా ఈ ప్రాంతాలలోనే పర్యటించి అనుకూలతలపై నివేదికను కేంద్రానికి నివేదించనుంది. దాదాపుగా ఇక్కడ క్లస్టర్ ఏర్పాటకే కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుందని సమాచారం. ఇక్కడ క్లస్టర్ ఏర్పాటైతే దాదాపు 6,000 మందికి ఉపాధి దక్కొచ్చని అంచనా. అయితే భూ సేకరణ విషయంలో కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి.

మోటుపల్లికి గత వైభవం..

చినగంజాం మండల పరిధిలో ఉన్న మోటుపల్లి తీరప్రాంతానికి చారిత్రక ప్రాశస్త్యం ఉంది. గతంలో ఇక్కడ ఓడరేవు ప్రసిద్ధికెక్కింది. కాలక్రమంలో ఆ వైభవం మసకబారింది. ఒకప్పుడు మోటుపల్లిని మోహనగిరిపట్నంగా పిలిచేవారు. ఇక్కడి ఓడరేవు నుంచే వజ్ర వైఢూర్యాలు ఇతర దేశాలకు ఎగుమతయ్యేవని చెప్పుకుంటారు. 11వ శతాబ్దంలో చోళులు మోటుపల్లి తీరప్రాంతం నుంచే పాలన సాగించేవారని కూడా చరిత్ర చెబుతోంది. దీంతో అప్పట్లో మోటుపల్లి తీరప్రాంతం వాణిజ్య కేంద్రంగా భాసిల్లేది. చారిత్రక నేపథ్యం కలిగిన ఓ ప్రాంతానికి కూటమి పాలనలో పారిశ్రామిక వైభవం రానుందనే సమాచారంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు

పారిశ్రామికంగా ఇప్పటికే అడుగులు

ఇటీవలే కూటమి ప్రభుత్వం చొరవతో బల్లికురవ మండల పరిధిలో ఓ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగిన సంగతి విదితమే. ఇక బాపట్ల పరిధిలోని సూర్యలంక తీరప్రాంతంలో సదుపాయాల కల్పనకు కేంద్రం నిధులు వంద కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఓడల క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదిత స్థలం పరిశీలించడానికి కేంద్రం బృందం రానుండడంతో జిల్లాలో పారిశ్రామిక అడుగులు వేగవంతమైనట్లు అర్థమవుతుంది.

కేంద్ర బృందం పరిశీలించబోయే మోటుపల్లి తీరప్రాంతం ఇదే



- మోటుపల్లి వద్ద ఓడల తయారీ క్లస్టర్
- ఇప్పటికే ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం
- పరిశీలనకు రానున్న కేంద్ర బృందం.. ప్రజల హర్షం

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు రూ.3.09కోట్లు

1 రైతులకు లబ్ది చేకూరేలా నిధుల మంజూరు : మంత్రి గొట్టిపాటి

అద్దంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రైతులకు లబ్ధి చేకూరేలా 11 స్కీమ్‌లకు సంబంధించి రూ.3,09,41,606 బడ్జెట్ మంజూరు అయ్యాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వాప్యంగా 11 స్కీమ్‌లు ఉండగా బాపట్ల నియోజకవర్గంలో 5, అద్దంకి నియోజకవర్గంలో 4, చీరాల నియోజకవర్గంలో 1 స్కీమ్ ఉన్నాయన్నారు. ఆయా నియోజకవర్గాలలో రైతులకు వ్యవసాయ కనెక్షన్ల కోసం 56 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలో పంగుగులూరు మండలం రామకూరుకు చెందిన 9 మంది రైతులకు మూడు ట్రాన్స్‌ఫార్మర్లు, తూర్పు కొప్పెరపాడుకు చెందిన 26 మంది రైతులకు 6, కొరిశపాడు మండలం రావినూతలకు చెందిన 19 మంది రైతులకు 6, సంతమాగులూరు మండలం మిన్నెకల్లు కు చెందిన 17 మంది రైతులకు 4 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు అయ్యాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించామని మంత్రి తెలిపారు.

డీఆర్వోగా గంగాధరగౌడ్ నియామకం

1 జీపడీలో రిపోర్టులో చేయాలని సత్తిబాబుకు ఉత్తర్వులు

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బాపట్ల డీఆర్వోగా గంగాధరగౌడ్‌ను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం డీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.సత్తిబాబును జీఏడీలో రిపోర్టులో చేయాల్సిందిగా ఉత్తర్వులో పేర్కొంది. సత్తిబాబు ఎన్నికలకు ముందు బాపట్ల జిల్లా డీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు.

నెల రోజులలోపే చీరాల ఆర్డీవో..

చీరాల ఆర్డీవోగా దేవరకొండ అఖిలను నియమించి నెల రోజులు కూడా గడవక ముందే ఆమె బదిలీ జరగడం రెవెన్యూ వర్గాల్లో చర్చకు దారి తీసింది. తిరుపతి ప్రొటోకాల్ విభాగంలో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తూమాటి చంద్రశేఖర్‌నాయుడును చీరాల ఆర్డీవోగా నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. అఖిలను రామచంద్రాపురం ఆర్డీవోగా నియమించారు.

3 రోజులు.. 33 గ్రామాలు 990 అర్జీలు

రీసర్వే గ్రామాల్లో ప్రారంభమైన అభ్యంతరాల స్వీకరణ

బాపట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం జగనన్న భూ రక్ష పేరిట జిల్లా వ్యాప్తంగా 71 గ్రామాల్లో చేపట్టిన భూముల రీసర్వే లోప భూయిష్టంగా జరిగిందన్న ఫిర్యాదులతో కూటమి ప్రభుత్వం వాటిని సరి చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఈ నెల 22 నుంచి ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మూడు రోజుల వ్యవధిలో 43 గ్రామాల్లో సభలు నిర్వహించగా ఏకంగా 990 అర్జీలు వచ్చాయి. 22న 10 గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది సభలు నిర్వహించగా 501 అర్జీలు వచ్చాయి. 23న 9 గ్రామాల్లో నిర్వహించగా 279 వినతులు వచ్చాయి. గురువారం 14 గ్రామాల్లో సభలు నిర్వహించగా 210 అభ్యంతరాలు వచ్చాయి. మూడు రోజుల వ్యవధిలో 33 గ్రామాల పరిధిలోనే ఇంత పెద్ద సంఖ్యలో అర్జీలు రావడంతో రెవెన్యూ సిబ్బందే కంగుతిన్నారు. ఇంకా 38 గ్రామాల్లో సభలు నిర్వహించాల్సి ఉంది. రీసర్వే సహేతకుంగా చేపట్టలేదని, ఏవో కొన్ని చోట్ల మాత్రమే సమస్య ఉందని కూటమి ప్రభుత్వం భావిస్తూ వచ్చింది. రీ సర్వే పూర్తయిన 71 గ్రామాల పరిధిలో దాదాపుగా 400 వినతులు వచ్చే అవకాశం ఉందని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా ప్రణాళికలు రూపొందించాలని రెవెన్యూ సిబ్బందిని ప్రభుత్వం ఆదేశించింది. కానీ రీ సర్వే చేపట్టిన వాటిలో మూడొంతులు తప్పులతడకలేనని వెల్లువలా వస్తున్న అర్జీలు చెబుతున్నాయి. వాటిని పదిహేను రోజుల వ్యవధిలోనే ఎలా పరిష్కరించాలో తెలియక రెవెన్యూ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

ఎక్కువగా వస్తున్న ఫిర్యాదులు ఇవే..

పొలం విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, ఫొటోలు, పేర్లు మారిపోవడం, ఆధార్ సంఖ్యను తప్పుగా నమోదు చేయడం, చనిపోయిన వారిపేర్లను హక్కుదార్లుగా ముద్రించడం వంటివే ఈ మూడు రోజుల్లో వచ్చిన ఫిర్యాదుల్లో అధికంగా ఉన్నాయి. రీసర్వే ద్వారా ఏళ్లనాటి సమస్యలకు చెక్ పడుతుందనుకుంటే కొత్త సమస్యలను తెచ్చిపెట్టిందని రైతులు వాపోతున్నారు. రాజకీయ పరమైన ఒత్తిళ్లకు తోడు యంత్రాంగం నిర్లక్ష్యం కూడా తోడవడంతో ఈ స్థాయిలో తప్పులు జరిగినట్లు తెలుస్తోంది. కొన్ని గ్రామాల్లో అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం ఈ రీసర్వే ప్రక్రియను అస్త్రంగా వాడుకుని టీడీపీ శ్రేణులపై వేధింపులకు దిగారని తెలుస్తుంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామ సభల్లోనే తన సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే ఆశతో బాధితులు ఉన్నారు. ఊహించిన దానికంటే ఎక్కువ అర్జీలు వస్తున్నప్పటికీ అన్నింటినీ సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా తుది నిర్ణయం తీసుకుని బాధిత రైతులకు న్యాయం చేస్తామని అధికారులు చెబుతున్నారు



వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

మరణంలోనూ వీడని స్నేహం

u శ్రీనివాసనగర్ వద్ద ప్రమాదం.. ఇద్దరు కూలీల మృతి

అద్దంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పనులు చేసుకుంటూ జీవనం సాగించే ఆ స్నేహితులు మరణంలోనూ బంధం వీడలేదు. గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ మృతి చెందారు. బల్లికురవ మండలం కొప్పెరపాడుకు చెందిన షేక్ ఖాశింసైదా(52), కొమ్మినేనివారిపాలేనికి చెందిన షేక్ మీరావలి(55) స్నేహంగా ఉంటారు. కొప్పెరపాడు నుంచి అద్దంకికి వీరు మోపెడ్‌పై వెళ్తున్నారు. అదే సమయంలో అద్దంకి మండలం శ్రీనివాసనగర్ వద్ద వెనుక నుంచి పొదిలి వెళ్తున్న జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన బొలేరో వాహనం వీరిని ఢీకొట్టింది. సుమారు 200 మీటర్ల దూరం వారిని ఈడ్చుకుంటూ వెళ్లింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాలను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్‌ఐ ప్రవీణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మీరావలి కొమ్మినేనివారిపాలెంలో పంక్చర్ షాపు నిర్వహిస్తుండగా, ఖాశిం సైదా కూలి పనులు, గేదెల దళారీ పనులు చేస్తుంటాడు.



ఖాశిం సైదా మృతదేహాన్ని తరలిస్తున్న స్థానికులు (ఇన్‌సెట్లో) ప్రమాదానికి కారణమైన వాహనం

ఊపిరి పీల్చుకోండి

- గుంటూరులో కాలుష్యం కట్టడి
- సాధారణ స్థాయిలోనే శాతాల నమోదు
- మరింతగా తగ్గాలని కోరుకుంటున్న ప్రజలు
- అధిక కాలుష్య నగరాల జాబితా నుంచి బయటకు
- మిగిలిన పట్టణ ప్రాంతాల్లో అందుబాటులో లేని యంత్రాలు
- ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలతో సరి

గుంటూరు(తూర్పు), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం నమోదు అవుతున్న వాయి కాలుష్య శాతాలు గుంటూరు నగరవాసులకు ఊరటనిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేపట్టిన కార్యాచరణతో అధిక కాలుష్యం నమోదు అవుతున్న 132 నగరాల జాబితా నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రమైన గుంటూరు ఇప్పుడిప్పుడే బయటకు వస్తుంది. శబ్ధ, పరిశ్రమ, గృహ కాలుష్యాలు పెద్దగా లేనప్పటికీ వాయు కాలుష్యంతో గతంలో గుంటూరువాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. గతంలో గుంటూరులో వాయు కాలుష్యం 65-68 మైక్రోగ్రామ్స్ క్యూబిక్ క్యూడ్(ఎమ్‌జీక్యూక్యూ) ఉండేది. ఇది సాధారణ స్థాయి అంటే 60 ఎమ్‌జీక్యూక్యూ కంటే చాలా అధికం. ప్రమాదకరస్థాయిలో కాలుష్యం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి చర్యలకు ఉపక్రమించింది. నేషనల్ క్లీనింగ్ ఎయిర్ ప్రోగ్రామ్(ఎన్‌సీఏపీ), నేషనల్ యాబింగ్ ఎయిర్ క్యాలిటీ మానిటిరింగ్(న్యాప్) ద్వారా గుంటూరులో ఎప్పటికప్పుడు కాలుష్య శాతాలను నమోదు చేసుకుని వాటి తగ్గింపు చర్యలకు ప్రణాళికలు రూపొందించింది. ఈ క్రమంలో కొంతమేర వాయు కాలుష్యం తగ్గింది. వాయు కాలుష్య నియంత్రణకు అధికారులు చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు వస్తున్నాయి. నగరంలో వాయు కాలుష్య శాతాలు సాధారణ స్థాయికి చేరుకున్నాయి. ఒకప్పుడు రహదారులు సరిగా లేకపోవడం, వాటి నుంచి వచ్చే దుమ్ము, ధూళి, రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే ఉండటం వంటి కారణాలతో నగరంలో ప్రమాదకర స్థాయిలో వాయు కాలుష్యం ఉండేది. 2021 నుంచి నేటి వరకు నమోదు అవుతున్న వాయు కాలుష్య శాతాలను ఈ మధ్యనే కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసింది. వాటిలో సాధారణ శాతాలు నమోదయ్యాయి.

సమన్వయం లేకపోయినా

కాలుష్యాన్ని నియంత్రించడానికి 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం కార్తికేయ అనే ప్రత్యేక అధికారిని నియమించింది. కానీ ఆశించిన ఫలితాలు రాలేదు. దీనికి శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. సాధారణంగా ప్రతి విభాగానికి ప్రత్యేకశాఖ, యంత్రాంగం ఉంటుంది. కానీ కాలుష్య నివారణకు రవాణాశాఖ, నగర పాలక సంస్థ, పరిశ్రమలశాఖ, కాలుష్య నియంత్రణ, విజిలెన్స్ ఇలా అన్నిశాఖలు కలిసి కార్యచరణ రూపొందించాలి. ఆయా శాఖల మధ్య సమన్వయం లేకపోవడం.. కొన్ని రకాల నిబంధనలు అడ్డురావడం వంటి కారణాలతో కాలుష్య నియంత్రణ పెద్దగా జరగలేదు. దీనికి తోడు 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కాలుష్య నియంత్రణ అనే ఆలోచన పూర్తిగా అటకెక్కింది. అయినా కొంతమేర కాలుష్యం కట్టడి కావడంపై ప్రజలతో పాటు పర్యావరణవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక విభాగం ఏర్పాటు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాలుష్య నియంత్రణపై ప్రభుత్వం దృష్టి సారించింది. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసినట్లుగా ప్రత్యేక అధికారిని మళ్లీ నియమించాలని యోచిస్తుంది. నేషనల్ క్లీనింగ్ ఎయిర్ ప్రోగ్రామ్(ఎన్‌సీఏపీ), నేషనల్ యాబింగ్ ఎయిర్ క్యాలిటీ మానిటిరింగ్(న్యాప్) పథకాలను పటిష్టంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఎంపీల సహకారంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మున్సిపాలిటీలకు స్వచ్ఛత పథకాలు అమలయ్యేలా కార్యాచరణను ప్రభుత్వం రూపొందిస్తున్నది. అవసరమైతే ఇతర దేశాల్లో ఉన్నట్లుగా కాలుష్య నివారణ చర్యలపై దృష్టి సారించింది. పూర్తి అధికారాలను కేటాయిస్తూ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడానికి ఆలోచన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గాలి ఇలా శుభ్రం

- 2021-22లో కరోనా కారణంగా వాహనాలు రోడ్లపైకి రాకపోవడంతో కాలుష్యం పూర్తిగా నియంత్రణలో ఉంది.
- గుంటూరు నగరంలో 2023 నుంచి విద్యుత్ వాహనాలు కొనుగోళ్లు పెరిగాయి. నగరంలో ఉన్న వాహనాల్లో దాదాపు 3 శాతం విద్యుత్ వాహనాలే. ఈ కారణంగా కూడా కొంత మేర వాయు కాలుష్యం తగ్గిందని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు.
- భారీ జరిమానాలకు భయపడి కాలం చెల్లిన వాహనాలను నగరంలో తిప్పడానికి యజమానులు భయపడుతున్నారు. దీంతో వాయి కాలుష్యం నెమ్మదించిందని రవాణాశాఖాధికారులు చెబుతున్నారు.
- మొక్కలు నాటే కార్యక్రమాలు గత కొన్నేళ్లు పెరిగాయి. విద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, ప్రభుత్వం ఉద్యమ తరహాలో మొక్కలు నాటుతున్నాయి. వీటితో పాటు కాలుష్య రహితం కోసం అవగాహన సదస్సులతో కాలుష్యం శాంతించింది.

కార్యాలయాలతో సరి

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో ఒక్క గుంటూరునగరంలో మినహా మిగిలిన మున్సిపల్ పట్టణాల్లో కాలుష్యాన్ని లెక్కించే యంత్రాలు లేవు. ప్రస్తుతానికి జిల్లా కేంద్రాలైన నరసరావుపేట, బాపట్ల పట్టణాల్లో కాలుష్య నియంత్రణ కార్యాలయాల్ని ఏర్పాటు చేశారు. అంతే తప్ప మిగిలిన కార్యకలాపాలను రూపొందించలేదు. కేవలం కాలుష్య నియంత్రణకు సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా ప్రధాన కేంద్రాల్లో అయినా కాలుష్య నమోదు యంత్రాలను ఏర్పాటు చేసి కాలుష్యం శాతాన్ని లెక్కించి కట్టడికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

58 శాతానికి తగ్గాలి



గుంటూరులో వాయి కాలుష్యం 58శాతానికి తగ్గాలి. దీనికి అనుగుణంగా నగరపాలక సంస్థ, రవాణా, మైనింగ్ శాఖలతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వాయు కాలుష్యానికి వాహనాలతో పాటు రోడ్లపై వచ్చే దుమ్ము, నూతనంగా భవనాల నిర్మాణ సమయంలో వస్తున్న దుమ్ము మరో కారణంగా భావిస్తున్నాం. భవన నిర్మాణ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం. విజయవాడలో తరహాలో వాయు కాలుష్యాన్ని లెక్కించే యంత్రాన్ని గుంటూరులో ఏర్పాటుకు నగరపాలక సంస్థ అధికారులకు ప్రతిపాదనలు పంపాం. అనుమతి రాగానే యంత్రాన్ని ఏర్పాటు చేస్తాం. గతంలో శాంపిల్స్‌ను తీసుకుని పరిక్షించి అటుపై శాతాలను నమోదు చేసేవాళ్లం. నూతన యంత్రంతో అప్పటికప్పుడే కాలుష్యాన్ని లెక్కించి, శాతాన్ని వెంటనే తెరపై ప్రదర్శించే ఏర్పాటు చేస్తాం.

- ఎమ్డీ నజీనాబేగం, పర్యావరణ ఇంజనీర్, గుంటూరు.

ముఖాముఖి

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చీరాల ఆర్డీవో దేవరకొండ అఖిల



ప్రజలకు పారదర్శకమైన సేవలందించడమే లక్ష్యం. రెవెన్యూ గ్రామ సభలు, రెవెన్యూ కార్యాలయాలకు వచ్చేవారితో స్నేహపూర్వకంగా నడుచుకుంటాం. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఆమె గురువారం ఆంధ్రజ్యోతి ప్రతినిధితో ఇలా మాట్లాడారు.

● మీరు గతంలో ఎక్కడ పనిచేశారు?

ఆర్డీవో : వైజాగ్‌లో ఎన్‌హెచ్ విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశాను.

● చీరాల ఆర్డీవో కార్యాలయం పరిధిలో ఏఏ మండలాలు ఉన్నాయి?

ఆర్డీవో : చీరాల, వేటపాలెం, కారంచేడు, ఇంకొల్లు, చినగంజాం, అద్దంకి, కొరిశపాడు, పంగులూరు, సంతమాగులూరు, బల్లికురవ.

● రీ-సర్వే నేపథ్యంలో రైతులకు ఎక్కువగా సమస్యలు తలెత్తాయంటున్నారు?

ఆర్డీవో : రీ సర్వేకు సంబంధించి రైతులకున్న సమస్యలను రెవెన్యూ గ్రామ సభల ద్వారా పరిష్కరిస్తున్నాం. అర్జీదారులకు వారి,వారి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

● చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో ఇసుక తవ్వకాలకు ఎవరికైనా అనుమతులు ఉన్నాయా? అక్రమ తవ్వకాలు, రవాణా చేపడుతున్న వారిపై ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్డీవో : ఇప్పటి వరకు ఎవరు దరఖాస్తు చేసుకుని అనుమతి పొందలేదు. పట్టా భూములైనా అనుమతి పొందినవి మాత్రమే తవ్వకాలు, రవాణా సాగించాలి. అక్రమ తవ్వకాలు, సాగిస్తే చర్యలు తప్పవు. మైనింగ్, రెవెన్యూ, పోలీస్ ఉమ్మడి కార్యాచరణతో నిలువరిస్తాం.

● అక్రమార్కులు వాల్టా, ఎన్జీటీ ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్నారు. సొనలు, ప్రభుత్వ భూముల్లో కూడా తవ్వకాలు సాగిస్తున్నారు. వారిపై ఎలాంటి చర్యలు చేపడతారు.?

ఆర్డీవో : పట్టా భూముల్లో అనుమతి పొందిన వారైనా వాల్టా, ఎన్జీటీ నిబంధనలను పాటించాల్సిందే. ఇక సొనలు, ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు సాగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కేసులు నమోదు చేయిస్తాం. ప్రజలు సహకరించాలి. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

● ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుతున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారా?

ఆర్డీవో : తహసీల్దార్లకు నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇచ్చాం. అందుకు అనుగుణంగా నిర్ణీత కాలవ్యవధిలో సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఆర్డీవో కార్యాలయానికి వచ్చే అర్జీలను కూడా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తున్నాం. జాప్యం జరిగితే అందుకు కారణాలను వివరిస్తున్నాం. అంతిమంగా పారదర్శమైన సేవలు అందిస్తున్నాం.

రెండు గ్రామాలలో విషాదఛాయలు

కూలీల మృతితో బోరుమంటున్న కుటుంబాలు

బల్లికురవ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొమ్మినేనివారిపాలెం, కొప్పెరపాడు గ్రామాలకు చెందిన ఇద్దరు కూలీలు అద్దంకి మండలం శాంతినగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనతో రెండు గ్రామాలలో విషాదఛాయలు అలుముకొన్నాయి. కొమ్మినేనివారిపాలెంలో గాలి మిషన్ నిర్వహించే రోజువారీ కూలీ షేక్ మీరావలి (50), కొప్పెరపాడుకు చెందిన మరో కూలీ ఖాశీం సైదా(50) గురువారం మోటార్ సైకిల్‌పై ఉదయం అద్దంకి వైపు వెళుతుండగా వ్యాను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన రెండు గ్రామాల ప్రజలు వెంటనే ప్రమాద స్థలానికి వెళ్లారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీలు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

ప్రమాదంలో గాయపడిన కూలీ మృతి

బల్లికురవ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన అంబడిపూడి గ్రామానికి చెందిన బేల్దారి కూలీ కొప్పూరి కోటేశ్వరరావు రెండు రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒంగోలు వైద్యశాలలో చికిత్స పొందుతు బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం మృతదేహాన్ని అంబడిపూడి గ్రామానికి తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఒంగోలు బైకుపై వెళుతుండగా రెండు రోజుల కిందట త్రోవగుంట వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కొప్పూరి కోటేశ్వరరావు రోడ్డుపై పడి ఉన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రమాదాన్ని చూసి వెంటనే గాయపడిన కూలీని ఒంగోలు వైద్యశాలకు దగ్గర ఉండి తరలించారు. కోటేశ్వరరావుకు బలమైన గాయాలు కావడంతో అయన చికిత్స పొందుతూ మృతి చెందారు.

భిక్ష వడ్డిస్తూ గుండెపోటుతో రైతు మృతి

బల్లికురవ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో బుధవారం రాత్రి అయప్ప స్వాములకు బిక్ష వడ్డిస్తు మర్రివేముల చిన భద్రయ్య (45) అను రైతు గుండెపోటుతో కుప్పకూలి పడిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. అందిన సమాచారం మేరకు చెన్నుపల్లి గ్రామానికి చెందిన చిన భద్రయ్య కుమారుడు మణికంఠ అయ్యప్ప దీక్ష తీసుకున్నాడు. గ్రామంలోని కొందరి దీక్షధారులను తన ఇంటికి అహ్వానించి భిక్ష పెడుతుండగా చినభద్రయ్యకు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

నలుగురు జూదరుల అరెస్టు

వేటపాలెం(చీరాల), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రామానగర్ ప్రాంతంలో గురువారం పేకాట స్థావరంపై ఎస్సై వెంకటేశ్వర్లు బృందం దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2,100 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

స్వర్ణమ్మ గుడిలో చోరీ



సీసీ కెమెరాలో తాళం పగులగొట్టిన దృశ్యం

స్వర్ణ (పర్చూరు), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోని గ్రామ దేవత స్వర్ణమ్మగుడిలో బుధవారం అర్ధరాత్రి చోరీ సంఘటన చోటుచేసుకుంది. దొంగలు గుడి తాళం పగులగొట్టి అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించి హుండీని పగలుకొట్టి చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.1.5లక్షల నగదు అపహరణకు గురైనట్లు సమాచారం. చోరీ దృశ్యాలు సీసీ పుటేజ్‌లలో నమోదు అయ్యాయి. అర్చకులు, గ్రామస్థుల ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్రావు పరిశీలించారు. ఎంత నగదు పోయిందీ పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

అదుపుతప్పిన లోడు లారీ

ఈపూరుపాలెం (చీరాలటౌన్), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): భీమవరం-నెల్లూరు వైపు వెళుతున్న చేపల మేతలోడు లారీ 216 జాతీయ రహదారిలోని తోటవారిపాలెం వద్ద అదుపు తప్పింది. ఈఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం బిట్రగుంటకు చెందిన డ్రైవర్ ఇమ్రాన్ బుధవారం అర్ధరాత్రి 2:30..నిలకు భీమవరం నుంచి బయలుదేరి, గురువారం ఉదయానికి తోటవారిపాలెంకు చేరారు. రాత్రంతా నిద్రలేకుండా ప్రయాణం చేయడంతో లారీ అదుపు తప్పి రోడ్డు సైడుకు దూసుకుపోయింది. వెంటనే అప్రమత్తమై వాహనాన్ని అదుపు చేయడంతో పరిస్థితి చక్కబడింది. సమాచారం అందుకున్న ఎస్సై శివకుమార్ ఘటపా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వివరాలు నమోదు చేసుకుని లారీను అక్కడ నుంచి పంపించారు.

ట్రాక్టర్ ఢీకొట్టడంతో వృద్ధురాలి మృతి

చినగంజాం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి) : ట్రాక్టర్ ఢీకొనడంతో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పూలవారిపాలెం ఆర్‌అండ్‌బీ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ శీలం రమేష్ తెలిపిన కథనం మేరకు.. పూలవారిపాలెంకు చెందిన సోమిశెట్టి మహాలక్ష్మి (90) గురువారం బహిర్భూమికి వెళ్తుంది. ఆ సమయంలో చీరాల, ఒంగోలు ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ఆమె వెనుక వైపు వస్తున్న ట్రాక్టర్, ట్రాక్టర్‌కి వెనుక భాగంలో ఉన్న రోటావెటర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో వృద్ధురాలు కిందపడి ముఖం మీద గాయాలయ్యాయి. 108లో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఎన్నికలు జరగలేదని.. ఝలక్

- స్థానిక సంస్థలకు నిలిచిన నిధులు
- తీవ్రంగా పరిగణించిన కేంద్రం
- మూడు మున్సిపాల్టీలు, 69 పంచాయతీలకు ఆగిన నిధులు

(5వ పేజీ తరువాయి)

బాపట్లతో పాటు గుంటూరు జిల్లా పరిధిలోని పొన్నూరు మున్సిపాల్టీలకు ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. ఆయా మున్సిపాల్టీలలో పొరుగున ఉన్న పంచాయతీలను విలీనం చేసి వార్డుల సంఖ్యను పెంచారు. ఈ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని, అధికారం అండతో అధికారులపై ఒత్తిడి తెచ్చి రాజకీయ నేతలు తమకు అనుకూలంగా వార్డుల పునర్విభజన చేయించుకున్నారన్న ఆరోపణలు న్నాయి. వీటిని అధికారులు లక్ష్య పెట్టలేదు. దీంతో పలువురు కోర్టును ఆశ్రయించడంతో మున్సిపల్ ఎన్నికలు నిలిచిపోయాయి. నరసరావుపేట మున్సిపాలిటీలో 34 వార్డుల నుంచి 38 వార్డులకు పెంచే క్రమంలో ఇస్సపాలెం, లింగంగుంట్ల, యలమందల, రావిపాడు, కేశానుపల్లి పంచాయతీలను విలీనానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. పొన్నూరు మున్సిపాల్టీలో 31 వార్డులను 36కు పెంచే క్రమంలో చింతలపూడి, కాసుకర్రు, కట్టెంపూడి, ఆలూరు, పెదఇటికంపాడు, వడ్డెముక్కుల పంచాయతీలను విలీనం చేశారు. బాపట్ల మున్సిపాల్టీలో అడవి, అడవివారిపాలెం, ఈస్ట్‌బాపట్ల, కొండబొట్లవారిపాలెం, మరుప్రోలువారిపాలెం, ముత్తాయపాలెం, పిన్నిబోయినవారిపాలెం, పోతురాజకొత్తపాలెం, తూర్పు పిన్నబోయినవారిపాలెం, వెస్ట్ బాపట్ల పంచాయతీలను విలీనం చేశారు. మున్సిపాలిటీల్లో ఆయా పంచాయతీల విలీనం వల్ల నష్టం వాటిల్లుతుందని భావించిన కొందరు కోర్టును ఆశ్రయించడంతో ఆయా పంచాయతీలతో పాటు మున్సిపాల్టీకి ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. చిలకలూరిపేట మున్సిపాల్టీలో విలీనమైన దండమూడి పంచాయతీకి ఎన్నికలు జరగలేదు. గుంటూరు కార్పొరేషన్, మంగళగిరి, తాడేపల్లి, క్యాపిటల్ సిటీలో విలీనం చేసిన పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు.

రూ.కోట్లలో నిలిచిన నిధులు

2022-23 ఆర్థిక సంవత్సరం మున్సిపాల్టీలకు ఆర్థిక సంఘం నిధులు సమకూరాయి. రెండో విడత కింద నరసరావుపేటకు రూ.3.79 కోట్లు, బాపట్లకి 3.16 కోట్లు, పొన్నూరు మున్సిపాల్టీకి 1.96 కోట్లు నిధులు విడుదలయ్యాయి. మూడో విడత కూడా అదే స్థాయిలో నిధులు విడుదల కావాల్సి ఉంది. అయితే ఎన్నికలు జరగని కారణంగా నరసరావుపేట రూ.3.79 కోట్లు, బాపట్ల రూ.3.16 కోట్లు, పొన్నూరు మున్సిపాల్టీకి 1.96 కోట్లు ఆగిపోయాయి. ఈ నిధులు సమకూరి ఉంటే ఆయా పట్టణాల్లో చాలావరకు రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు అవకాశం ఉండేది. ఎన్నికలు నిర్వహించకపోవడం మున్సిపాల్టీల ఆర్థిక అవకాశాలను దెబ్బతీసింది.

పోలియోను సమష్టి కృషితో తరిమికొట్టాలి



అద్దంకిలో ర్యాలీ నిర్వహిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు



పర్చూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు

అద్దంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పోలియో మహమ్మారిని ప్రపంచ దేశాలన్నీ సమిష్టిగా కృషి చేసి తరిమి కొట్టాలని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య అన్నారు. వరల్డ్ పోలియో డే సందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో గురువారం పాతబస్టాండ్ సెంటర్‌లోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నుంచి బంగ్లా రోడ్డు మీదుగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతలు అందజేశారు. కార్యక్రమంలో చుండూరి మురళీ సుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, షేక్ మహ్మద్‌రఫీ, డాక్టర్ దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, పీఎల్‌వీ నరసింహారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి బాబురావు, నాగయ్య, పసుపులేటి ఆంజనేయులు, కొల్లా భువనేశ్వరి, గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ పర్చూరు అధ్వర్యంలో పోలియో నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పర్చూరు బాలికల పాఠశాల నుంచి బొమ్మల సెంటర్ మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ప్లకార్డులు, కరపత్రాలను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. అనంతరం బొమ్మల సెంటర్ కూడలిలో విద్యార్థులు, వైద్య సిబ్బంది, రోటరీ సభ్యులు కలిసి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, నాగబైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖర్, కోటా హరిప్రసాద్, సీహెచ్‌ఓ వరలక్ష్మి, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న కాపు టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాధవరావు

సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం

» చంద్రబాబుకు చెక్‌ను అందజేసిన కాపు టీచర్స్ ప్రతినిధి మాధవరావు

పర్చూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష విరాళాన్ని గురువారం వెలగపూడిలో సీఎం చంద్రబాబుకు అందజేశారు. రాష్ట్ర కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు హరిదాసుల లీలా మాధవరావు సీఎంకు చెక్‌ను అందజేశారు. సేవా కార్యక్రమాలలో ఏపీ కాట్వా(కెలటీఈఏ) చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు కొల్లా నారాయణరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఫణీంద్ర, ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి బంగార్రాజు, రాష్ట్ర కార్యదర్శి పోతంశెట్టి రమేష్, సుబ్బారావు పాల్గొన్నారు.



మదర్ ఫీడింగ్ గదిని ప్రారంభిస్తున్న రవిచంద్రన్

అన్నిప్రాంతాల్లో వాసవీ సేవలు

ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్

చీరాలటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : వాసవీ క్లబ్ సేవలను అన్ని ప్రాంతాలకు విస్తృతం చేసి, ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవిచంద్రన్ అన్నారు. వాసవీ క్లబ్, వనితా క్లబ్ చీరాలవారి ఆధ్వర్యంలో సుమారు రూ.5లక్షలు వ్యయంతో కూడిన పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేవిధంగా బెంచ్‌లు, బస్టాండ్‌లో మదర్ ఫీడింగ్ గది, మసీద్ సెంటర్‌లో బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుడ్‌విల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా సేవలు ప్రారంభించినట్లు వివరించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలతో పాటు తొమ్మిది రాష్ట్రాల్లో సేవల్లో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. డిపో మేనేజర్ శ్యామల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి వెంకట సూర్య ప్రకాశరావు, స్థానిక అధ్యక్షుడు వల్ల వెంకటేశ్వర్లు, సురేష్‌బాబు, బ్రహ్మానందం, సుదర్శనం, జగదీష్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.



గుంటుపల్లి పీహెచ్‌సీలో తనిఖీలు చేస్తున్న వరణ్ గైకి

గుంటుపల్లి పీహెచ్‌సీలో సెంట్రల్ హెల్త్ టీం తనిఖీ

బల్లికురవ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వసతులు కల్పించేందుకు తనిఖీలు చేస్తున్నామని సెంట్రల్ హెల్త్ మిషన్ టీం ప్రతినిధి వరుణ్ గైకి పేర్కొన్నారు. మండలంలోని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సెంట్రల్ హెల్త్ మిషన్ టీం సభ్యులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు వైద్యశాలలో అన్ని రికార్డులను, వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి సూచనలు చేశారు. ముఖ్యమంగా మాత శిశు మరణాలను తగ్గించి వారి సంరక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు. అలానే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా ఆరోగ్య శాఖ డీఐవో వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో మల్లికార్జున్, డీపీఎంవో ప్రేమ పావని, వైద్యాధికారులు రమీజ్ అహ్మద్, రవి తేజ, బారతి పాల్గొన్నారు.

గ్రామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్

మార్టూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో శిథిలమైన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ భూక్యా శాంతిబాయి అధ్యక్షతన జరిగింది. కాలనీలో వేలాడుతున్న కరెంట్ తీగలను సరిచేయాలని, 10 కొత్త స్తంభాలను మంజూరు చేయాలని బొబ్బేపల్లి ఎంపీటీసీ సభ్యుడు దండా హరిబాబు, కోలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్‌తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఏఈఈ సురేంద్రబాబు ను కోరారు. అదేవిధంగా సోలార్ సిస్టమ్‌ను ఉపయోగించుకొని, విద్యుత్ బిల్లులను ఆదా చేసుకునేలా ప్రజలకు అవగాహన కలిగించాలని ప్రజా ప్రతినిధులను కోరారు. అనంతరం ఇటీవల గ్రామాలలో ఉపాధిహామీ నిధుల ద్వారా శంకుస్థాపన చేసిన సీసీరోడ్లు, సైడు కాల్వల నిర్మాణాలను త్వరితంగా పూర్తి చేయాలని పీఆర్ ఏఈ శాస్త్రి కోరారు. సమస్యలను కార్యదర్శుల ద్వారా తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. హౌసింగ్ ఏఈ విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ గృహాల నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు. సమావేశంలో పలు శాఖలకు చెందిన అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులు కోరారు.

చెక్ డ్యాంలో కనిపించని మొసలి



రాజుగారిపాలెం చెక్ డ్యాం వద్ద గ్రామస్థులతో ఫారెస్ట్ అధికారులు

మార్టూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజుగారిపాలెం చెక్ డ్యాం వద్ద గురువారం ఉదయం గ్రామస్థులతో కలిసి ఫారెస్ట్ అధికారులు మొసలి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కానీ మొసలి కనిపించలేదు. వాస్తవంగా చెక్ డ్యాంలో నీళ్లు భారీగా ఉన్నాయి. నాలుగు రోజుల కిందట పొలాలకు వెళ్లిన రైతులకు చెక్ డ్యాంలో మొసలి కనిపించడంతో ఫారెస్ట్ అధికారులు మొసలి కోసం గాలించారు. నీరు తగ్గితే మొసలి కన్పించే అవకాశముందని అటవీ శాఖ అధికారులు భావిస్తున్నారు. డ్యాం వైపు వెళ్లొద్దని దండోరా వేయించాలని పంచాయతీ సిబ్బందిని కోరారు.

టీపీటీ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఒంగోలు విద్య, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): భాషాపండితుల శిక్షణ కోర్సు(టీపీటీ/హెచ్‌సీలు)లో ఒక సారి ఫెయిలైన వారు ఈనెల 26లోపు సం బంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళకు పరీక్ష రుసుం చెల్లించాలని ప్రభుత్వ ప రీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.

నాడు సాగు కోసం ఆక్రమణ నేడు ఇసుక తవ్వకాలు..అమ్మకాలు

» ఒక్కో ట్రాక్టర్‌కు రూ.500 నుంచి రూ.1000 అదనపు భారం
» ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు » ఉచితానికి తూట్లు » కట్టడికి చర్యలు తీసుకోవాలని వినియోగదారుల విజ్ఞప్తి


గుండ్లకమ్మ నదిలో ఆక్రమించి గతంలో పంటలు సాగు చేసి ప్రస్తుతం ఇసుక అమ్మకాలు చేస్తున్న ప్రాంతాలు

అద్దంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఉచిత ఇసుకను అమలు చేస్తున్నా అద్దంకి ప్రాంతంలో ఇసుక కొనుగోలుదారులకు మా త్రం అదనపు భారం తప్పడం లేదు. గుండ్లకమ్మనదిలో ఇసుక అయినా ఆక్రమ ణదారులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దీంతో చెంతనే ఇసుక ఉన్నా ధర మాత్రం మండిపోతుంది. అద్దంకి పట్టణం సమీపంలో గుండ్ల కమ్మ నది ప్రాంతాన్ని దశాబ్దాలుగా ఆక్రమించుకొని పంటల సాగు చేసు కుంటున్నారు. వరదలు వచ్చినప్పుడు పంటలు మునక వేసినా ఆ తరు వాత మరలా యథావిధిగా సాగు చేసుకుంటున్నారు. పంటల సాగే కదా అని అధికారులు ఉదాసీనంగా వ్యవహరించారు. ప్రస్తుతం గుండ్లకమ్మన దిలో నాణ్యమైన ఇసుక సరిపడా లేకపోవడంతో నాడు పంట పొలాలుగా వినియోగించిన భూములలో ఇసుక తవ్వకాలు చేయాల్సి వస్తుంది. ఆక్రమ ణదారులు తమ సొంత భూమిలా గిరిగీసి ఎ వరినీ రానివ్వకుండా తమకు సుంకం చెల్లిస్తేనే ఇసుక ఇస్తాం.. లేదంటే కుదరదు అన్నట్లు పెత్తనం చలా యిస్తున్నారు. కొంత మంది ఏక మొత్తంలో ఇసుక రవాణాదారులకు అమ్ముకుంటుండగా, మరి కొందరు మాత్రం ట్రాక్టర్‌ల చొప్పున ఇసుక అమ్మకాలు చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుక రూ.500 నుంచి రూ.1000


అడ్డగోలుగా ఇసుక తవ్వకాలతో గుండ్లకమ్మ నదిలో ఏర్పడిన భారీ గుంతలు

వరకు అమ్ముతున్నారు. దీంతో ఇసుక కొనుగోలుదారులకు అదనపు భారం తప్పడం లేదు. ట్రాక్టర్ ఇసుక రూ.500 రూ.1000 ఉండగా, కూలీలు జల్లెడ పట్టి లోడింగ్ చేసినందుకు రూ.800 చొప్పున వసూలు చేస్తున్నారు. ఇక రవాణా చార్జీలు మరో ఏడెనిమిది వందలు వసూలు చేస్తున్నారు. దీంతో రూ.1500 పట్టణానికి చేరాల్సిన ఇసుక రూ.2500పైనే అవుతుం దని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ఇంకొన్ని సందర్భాలలో రవాణాదారులు ఏదో ఒక సాకుతో రూ.3వేలకు కూడా అమ్ముతున్నారు. గుండ్లకమ్మలో వరద నీరు ప్రవహిస్తుండడంతో ముందస్తుగానే నిల్వ చేసిన రవాణాదారులు ఒక్కో ట్రాక్టర్ ఇసుక రూ.3వేలకు అమ్ముతున్నారు. తిమ్మా రెడ్డిపాలెం, మణికేశ్వరం వద్ద నిల్వ చేసిన ఇసుక అయితే రూ.4వేలు చొప్పున వసూలు చేస్తుండడం మరింత విమర్శలకు తావిస్తుంది. ఒక వైపు ప్రభుత్వం ఉచిత ఇసుక అందించేందుకు పలు విధాలా ప్రయత్నిస్తుండగా, ఇక్కడ అందుకు భిన్నంగా ఇసుక అమ్మకాలతో దోచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుండ్లకమ్మ నదిలో ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని ఎలాంటి అదనపు వసూలు లేకుండా చేస్తే ఒక్కో ట్రాక్టర్ ఇసుక ధర వెయ్యి రూపాయల వరకు తగ్గే అవకాశం ఉంటుందని, ఉచిత ఇసుక పథకానికి న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయప డుతున్నారు.


అవగాహన కల్పిస్తున్న ప్రకాశం జిల్లా కన్సల్టెంట్ అనిల్‌కుమార్

ఫ్లోరోసిస్‌పై అవగాహన ఉండాలి

చినగంజాం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రకాశం జిల్లా కన్సల్టెంట్ వి.అనిల్‌కుమార్ అన్నారు. పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవులదొడ్డిపాతగొల్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, గ్రామస్థులకు గురువారం ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ల్యాబ్ టెక్నీషియ న్ కె.అంజిరెడ్డి ఫ్లోరోసిస్ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఫ్లోరోసిస్ ఉన్నట్లు నిర్ధారణ అయితే విటమిన్ సీ, పాలు, పెరుగు, రాగిజావ, ఆకుకూరలు, క్యాల్షియం ఎక్కువగా ఉన్న వాటిని వాడాలని చినగంజాం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.విజ య్‌భాస్కరరావు, అనిల్‌కుమార్ తెలిపారు. అనంతరం గ్రామంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఏఎన్ఎం రమాదేవి, ఎంఎల్‌హెచ్‌సీ ప్రశాంతి, ఆశా కార్యకర్తలు, పాఠ శాల హెచ్ఎం. రోహిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి పంటనూ నమోదు చేయాలి


బల్లికురవలో వరి పంటను పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

చినగంజాం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో రైతులు వేసిన ప్రతి పంటను ఈ పంట యాప్‌లో నమోదు చేయాలని వ్యవసాయాధికారి కే భాస్క రరావు అన్నారు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పల్లెపాలెం, మోటు పల్లి గ్రామాల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పర్చూరు మార్కెట్ పరిధిలో ధాన్యం పండించే రైతులకు రైతుబంధు పథకం కింద పర్చూరు మార్కెట్ యార్డు గోడౌన్సులో ధాన్యం నిల్వచేసుకుంటే ఒక్కో రైతుకి రూ.2లక్షల వరకు రుణం మంజూరు చేస్తారని ఏఎంసీ ప్రతినిధి పోలూరి నారాయణరెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి మత్స్యకిసాన్ సమృద్ధి యోజన పథ కంపై అవగాహన కల్పించాలని మత్స్య సహాయకులు ఎస్.పుల్లారావు, కే.ప్రమీల తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు డి.కవిత, ఆర్.రేవతి, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

బల్లికురవ : పంటలో దోమల నివారణకు రైతులు సేంద్రియ పద్ధతులను పాటించాలని ప్రకృతి వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. బల్లికురవలో గురు వారం ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వరిని పరిశీలించారు. వావి లాకు కషాయాన్ని వాడితో దోమ నివారణ అవుతుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పందిరి అంజిబాబు, యూనిట్ ఇన్‌చార్జి సీహెచ్ కల్పన, సిబ్బంది సుధ, అనూష, శ్రీదేవి, రత్న పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన రెవెన్యూ సమస్యల పరిష్కారం

తహసీల్దార్ పార్వతి

వేటపాలెం (చీరాల), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రీ-సర్వే నేపథ్యంలో రైతులకు తలెత్తిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించుకునేందుకు రెవెన్యూ గ్రామ సభలు చక్కటి వేదకని తహసీల్దార్ పార్వతి చెప్పారు. మండల పరిధిలోని పందిళ్లపల్లిలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అర్జీదారులు పోటీపడ్డారు. వరుసక్రమంలో వారి సమస్యలను సావధానంగా విని, రికా ర్డులను పరిశీలించి, వాస్తవ పరిస్థితి, రీసర్వేతో నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అర్జీ దారుల సందేహాలను నివృత్తి చేశారు. కార్య క్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చీరాలటౌన్ : పారదర్శకంగా పరిశీలన చేసి భూమి యజమానుల సమస్యలు పరి ష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు దేవరకొండ అఖిల పేర్కొన్నారు. పురపాలక పరిధిలోని ఉజిలీపేట సచివాలయంలో భూ సమ స్యలపై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ గోపీకృష్ణ పాల్గొన్నారు.

పంగులూరు : రీ-సర్వే జరిగిన గ్రామా లలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ పో పూరి సింగారావు అన్నారు. తూర్పు కొప్పెర పాడు గ్రామంలో గురువారం భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన గ్రామస భలో రైతుల నుంచి సబ్ డివిజన్ కోరుతూ


అర్జీని పరిశీలిస్తున్న తహసీల్దార్ పార్వతి

4, విస్తీర్ణ వ్యత్యాసం సవరణ కోరుతూ 24, మ్యూటేషన్ కోరుతూ 6, పేరుల సవరణ కో రుతూ 2 దరఖాస్తులు అందినట్లు సర్వే యర్ సురేష్ తెలిపారు. సర్పంచ్ ఎనికపాటి కల్యాణి, నాయకులు శ్రీనివాసరావు, రామాం జనేయులు, గ్రామ సర్వేయర్ ఎలీషా, వీఆర్వో సుధాకర్ పాల్గొన్నారు.

మేదరమెట్ల : రీ సర్వేలో తలెత్తిన సమ స్యలను పరిష్కారిస్తామని తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం మండలం లోని పాసంగులపాడులో జరిగిన సభలో రైతులు సమస్యలపై అర్జీలను తహసీల్దార్‌కు అందజేశారు. పరిశీలించి పరిష్కరిస్తామని సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డీటీ రవికాంత్, సర్వేయర్ మహేష్ బాబు, ఆర్ఐ కృష్ణమోహన్, వీఆర్వో రవి, గ్రామ సర్వేయర్ పాల్గొన్నారు.

మార్టూరు : భూ సమస్యల పరి ష్కారానికే గ్రామసభలు ని ర్వహిస్తు న్నామని ఆర్డీవో గ్లోరి యా అన్నారు. మార్టూరు పంచాయతీలో జరిగిన సభలో గ్లోరియా ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు. రైతులు ఇచ్చిన దర ఖాస్తులను క్షుణ్ణంగా పరిశీ లించి వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. 112 దరఖాస్తులు వ చ్చాయని, వాటి పరిష్కారానికి కృషిచేస్తామని తహసీల్దార్ ప్రశాంతి తెలిపారు. కార్యక్ర మంలో డిప్యూటీ తహసీల్దారు నాగలక్ష్మి, ఆర్ ఐ రహమాన్ బాషా, వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్చూరు : భూ సమస్యల సత్వర పరి ష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా అన్నారు. గర్నె పూడి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆబో రైతుల నుంచి అర్జీలను స్వీక రించారు. పరిశీ లించి పరిష్కారానికి చర్యలు తీసుకుం టా మని చెప్పారు. కార్యక్ర మంలో తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, సర్వే యర్ ఎండీ అల్తాఫ్, ఇన్‌చార్జి ఆర్ఐ ప్రమ్‌కు మార్, వీర్వోలు, సిబ్బంది, రైతులు పాల్గొ న్నారు.



అర్జీని స్వీకరిస్తున్న ఆర్డీవో గ్లోరియా

తైక్వాండోలో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

ఆరు స్వర్ణాలు, ఒక వెండి పతకం

చీరాల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యా ర్థులు తైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరి చారు. ఆరు స్వర్ణ, ఒక వెండి పతకాలను సాధించారు. ఈ నేపథ్యంలో గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు విజే తలను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన జేఎన్ టీయు (కె) పరిధిలో అంతర్ కళాశాలల తైక్వాండో పోటీలు, సెలక్షన్ ట్రైల్స్ సెయింట్ ఆన్స్‌లో జరిగాయన్నారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి మొత్తం 50 మంది క్రీడా కారులు పోటీలలో పాల్గొన్నారని తెలి పారు. వారిలో తమ కళాశాలకు చెందిన ఆరుగురు స్వర్ణ పతకాలు, ఒక వెండి పతకం సాధించారని వివరిం


విజేతలతో సెయింట్ ఆన్స్ కళాశాల ప్రతినిధులు

చారు. కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ 53 కిలోల విభాగంలో పి.శ్రీ లేఖ, బంగారు పతకం (సెయింట్ ఆన్స్), 46 కేజీల విభాగంలో శ్యామలి, (రైస్ కళాశాల), 49 కేజీల విభాగంలో కె.దేవకి (చైతన్య కాలేజీ), 57 కేజీల విభాగంలో పి.బాలురేఖ (సెయింట్ ఆన్స్), 74 కేజీల విభాగంలో వి.వినీత (సెయింట్ఆన్స్) వి.పవిత్ర, బంగారు పతకాలు సాధించారు. పురుషుల విభాగంలో 54 కేజీల విభాగంలో వి.మణి దీప్ (సెయింట్ ఆన్స్), 58 కేజీల విభాగంలో షాహిద్ (సెయింట్ ఆన్స్), 63 కేజీల విభా గంలో పి.నాగశ్రీహరి, 67 కేజీల విభాగంలో యజ్ఞ, 74 కేజీల విభాగంలో ఎస్. శంకర రావు (జేఎన్‌టీయుకే), 80 కేజీల విభాగంలో చరణ్ (లెనోవా కాలేజీ), 87 కేజీల విభా గంలో షేక్ షాహిద్ (సెయింట్ ఆన్స్) బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రతిని ధులు, సహ విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో వివిధ విభాధిపతులు, అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సకాలంలో రేషన్ సరుకులు

డీఎస్‌వో విలియమ్స్

చీరాలటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : కార్డుదారులకు సకా లంలో రేషన్ సరుకులు అందాలని, ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి విలియమ్స్ పేర్కొన్నారు. తహసీ ల్దార్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం హాలులో మండల పరిధి లోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ నవంబరు నుంచి కార్డుదారులకు బి య్యం. కందిపప్పు, పంచదార అందించనున్నట్లు తెలిపారు. డీలర్లు దీనిపై దృష్టిసారించి నాణ్యమైన సేవలు అందించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గీతారాణి, డీలర్లు, కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు.


డీలర్లతో మాట్లాడుతున్న డీఎస్‌వో విలియమ్స్

చీరాల ఆర్డీవో బదిలీ

» ఈ నెల 4న బాధ్యతలు స్వీకరించిన అఖిల » రామచంద్రాపురానికి పంపిస్తూ ఉత్తర్వులు
» కేవలం 21 రోజుల వ్యవధిలో బదిలీపై రాజకీయ వర్గాలు, అధికారుల్లో చర్చ

చీరాల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం గురువారం ఆర్డీవోల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చింది. అందులో చీరాల ఆర్డీవో దేవరకొండ అఖిలను రామచంద్రాపురం ఆర్డీవోగా బదిలీ చేశారు. తిరుపతి ప్రోటోకాల్-2 డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న తుమాటి చంద్రశేఖర్‌నాయుడును చీరాల ఆర్డీవోగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈనెల 4వ తేదీన దేవరకొండ అఖిల చీరాల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించారు. గురు వారం ఆమెను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కేవలం 21 రోజుల కాలవ్యవధిలో ఆర్డీవో బదిలీ కావడంపై అటు రాజకీయ, ఇటు అధికారుల్లో చర్చ నడుస్తోంది. ఇటీవల బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన సమా వేశం అనంతరం ఓ మంత్రి ఆర్డీవో అఖిలను జాగ్రత్తగా పనిచేసుకోవాలని సూచించినట్లు సమాచారం. అయితే అఖిల బదిలీకి తానే ప్రయత్నం చేసినట్లు, ఆ క్రమంలోనే ఆమె బదిలీ జరిగినట్లు రెవెన్యూ వర్గాలు చెప్పుకుం టున్నారు. ఆర్డీవో అఖిల భర్త అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్డీవోగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో రామచంద్రాపురం బదిలీకి అవకాశం లభించడంతో ఆమె ప్రయత్నం మేరకే ఇది జరిగినట్లు తెలిసింది. అందుకు ఆ మంత్రి కూడా సహకరించినట్లు విశ్వసనీయ సమాచారం.

తూనికల్లో మోసం చేస్తే కఠిన చర్యలు

మేదరమెట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : దుకాణాల యజమానులు, తూనికలు, కొలతల విషయంలో ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం మేదరమెట్లలోని పలు దుకాణాలలో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బియ్యం బస్తాల బరువును తనిఖీ చేసి సక్రమంగానే ఉన్నట్లు తెలిపారు. ముద్రలు లేని 5 కాటాలను గుర్తించి, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తూనికలతో ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.


పోటీలను ప్రారంభిస్తున్న కారుణ్య సేవా సమితి సెక్రటరీ

రసవత్తరంగా బ్యాడ్మింటన్ పోటీలు

కొత్తపేట(చీరాల), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రావి జయలక్ష్మి, సుబ్బా రాయుడు ఇండోర్ స్టేడియంలో గురువారం ఉమ్మడి ప్రకాశం జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాడ్మింటన్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. పోటీలను కారుణ్య సేవా సమితి సెక్రటరీ గోవర్ధన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ హుమాయూన్ కబీర్ ప్రారంభించారు. అండర్-14, అండర్-17 విభాగాలలో జరిగిన ఈ పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధి లోని వివిధ స్కూల్స్ నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు హాజర య్యారు. పోటీలు ఆద్యంతం పోటాపోటీగా సాగాయి. హాజరైన వారికి నిర్వా హకులు ఉచిత భోజన, వసతి సదుపాయాలను కల్పించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలి పారు. కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు మూర్తి, ఎం.సీతాదేవి, కె.రాణి, శ్రీనివాసరావు, కోచ్ ప్రసాద్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లతో పాటు పలువురు పేరెంట్స్ క్రీడాభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు కోనసీమలోని మల్కిపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తా రని నిర్వహకులు తెలిపారు. పోటీలు ఈ నెల 28వ తేది నుంచి వచ్చేనెల 1వ తేది వరకు కొనసాగుతాయన్నారు.

అండర్ 14లో జి.షణ్ముఖవర్ధన్, చైతన్య స్కూల్, ఒంగోలు, సీహెచ్ అర్జు న్‌కుమార్, వై.పాలెం, విహాన్ జోష్, సెయింట్ఆన్స్ చీరాల, విపన్, సెయింట్ ఆన్స్, చీరాల, ఎస్.బి ఖాదర్‌బాషా, జడ్పీ పాఠశాల, మార్కాపురం, ఎస్.నిధి, అల్ఫస్ స్కూల్, చీరాల, ఎం.నవీషా, జడ్పీస్కూల్, గుంటుపల్లి, బి.పురోహితి, జడ్పీస్కూల్, గుంటుపల్లి, ఎం.మమిత, జెడ్పీస్కూల్, గుంటుపల్లి, బి. షావీలా, జెడ్పీస్కూల్, గుంటుపల్లి ఎంపికయ్యారు. అండర్ 17లో జి.నితిక, విద్యా కాలేజీ, చీరాల, సి. భువన, జడ్పీ స్కూల్, బి.పాలెం, జి. ఎష్విక, సెయింట్ ఆన్స్ చీరాల, ఎల్. లాస్య, జూనియర్ కాలేజి, బెస్తవారిపేట, జి.రిషిత, జూనియర్ కాలేజీ, బెస్తవారిపేట, ఎస్. తారకరాం, అల్ఫస్, చీరాల, వై. తారకరాం, సెయింట్ ఆన్స్, చీరాల, కె. అభిలాష్, జూనియర్ కాలేజీ, మార్కాపురం, బి.ప్రేమ్‌కుమార్, సెయింట్ ఆన్స్, చీరాల, డి.వెంకటేశ్వర్లు, శ్రీ గౌతమి, చీరాల, జెఐ ఆదిత్య, శ్రీ చైతన్య, చీరాల ఎంపికయ్యారు.

రేపటి నుంచి దీక్షధారులకు అన్నదానం

మార్టూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మార్టూరులో పడమట బజా రున శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థా నంలో శనివారం నుంచి డిసెంబరు 6వతేదీ వరకు దీక్షధారులకు అన్న దానం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ సకల ఆంజనేయులు గురువారం ప్రకటనలో తెలిపారు.

నేడు ప్రజాదర్బార్

» ఎమ్మెల్యే ఏలూరి పర్యవేక్షణ
» హాజరు కానున్న ఆరు మండలాల అధికారులు

మార్టూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యవేక్షణలో 6 మండలాలకు చెందిన అధికారులు ప్రజాదర్బార్‌లో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్ర వారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు కార్య క్రమం కొసాగుతుంది. నియోజకవర్గ ప్రజలు సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని వినియోగించుకోవాలి.

స్టాల్స్‌ను పరిశీలించిన ఆర్‌డీ హరికృష్ణ


స్టాళ్లను పరిశీలిస్తున్న ఆర్‌డీ హరికృష్ణ

అద్దంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన స్టాళ్లను మున్సిపల్ ఆర్‌డీ హరికృష్ణ పరిశీలించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు వస్తువులను తయారు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, లత, లహరి పాల్గొన్నారు.

సమస్యలు పరిస్కరించాలని డీఎంకు విజ్ఞప్తి

ఇంకొల్లు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు ప్రాంతంలో ప్రయా ణికులు ఎదుర్కొంటున్న సమస్యలను చీరాల ఆర్టీసీ డీఎం శ్యామల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం డీఎం శ్యామల బస్టాండ్‌ను పరిశీలించారు గుంటూ రు, విజయవాడకు బస్సులు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆమెకు వివరించారు. సర్వీసులు పెంచాలని ప్రయాణికుల సంఘ అధ్యక్షుడు అధ్యక్షుడు మోహనకృష్ణ విన్నవించారు.

ఆర్డీవో చొరవతో దరివాద రైతులకు సాగునీరు

కృతజ్ఞతలు తెలిపిన రైతులు

చీరాలటౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : సాగు చేసుకుంటున్న రైతులు వివాదాలతో ఇబ్బందులు పడవద్దని చీరాల ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొ న్నారు. చీరాల మండల పరిధిలోని దరివాద రైతులు సుదీర్ఘకాలంగా ఎదు ర్కొంటున్న సాగునీరు సమస్యను ఆర్డీవో పరిష్కరించారు. కొంతమంది రైతులు ఒకవైపు, మరోరైతు ఇంకోవైపు ఉంటూ పలుమార్లు గొడవలు పడ్డారు. ఈ క్రమంలో ఆ రైతు సాగు నీటికి అడ్డుగా కట్ట వేశారు. దీంతో ఆ ప్రాంత రైతులు ఆర్డీవోకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఘటనా స్థలాన్ని అఖిల పరిశీలించారు. ఇరువర్గాలతో మాట్లాడారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత రికార్డులతో కార్యాయానికి రావాలని సూచించారు. వెంటనే అడ్డుగా వేసిన కట్టను తొలగించి సాగు నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే ఈ క్రమంలో కొంత వాగ్వాదం కూడా జరిగింది. అయినా ఆర్డీవో చొరవతో సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో రైతులంతా ఆర్డీవో అఖిలకు కృతజ్ఞతలు తెలిపారు.


సమస్యను పరిష్కరించి అడ్డుకట్టను తొలగించివేస్తున్న ఆర్డీవో అఖిల



2016, డిసెంబరు 31వ తేదీన ప్రజలంతా నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఇంతలో అనుకోని ప్రమాదం. నెల్లూరు శివార్లలోని పెన్నాతీరాన పొర్లుకట్ట ప్రాంతంలో తీవ్ర విషాదం. బాణసంచా తయారు చేస్తున్న ప్రాంతంలో ఒక్కసారిగా పేలుళ్లు. దట్టమైన పొగ అలుముకుంది. ఏం జరిగిందో తెలుసుకునేలోపు సుమారు పది మంది వరకు మృత్యువాత పడ్డారు. మరో 11 మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాల య్యారు. ఇక్కడ బాణసంచా తయారీకి అనుమతి లేదని అధికారుల విచారణలో తేలింది. ఈ ఘటన ఇప్పటికీ నెల్లూరువాసుల మదిలో మెలుగుతూనే ఉంది.

ఈ ఏడాది సెప్టెంబరు 4వ తేదీ అర్ధరాత్రి నెల్లూరు శివార్లలోని కల్లూరుపల్లి వద్ద ఓ టపాసుల గోదాములో బాణసంచా పేలుడు సంభవించింది. వరండాలో నిద్రిస్తున్న వాచ్‌మన్ సజీవ దహనం కాగా, మరొకరు ప్రాణాలతో బయటపడ్డాడు.

మచ్చుకు ఈ రెండు ఘటనలే. కానీ జిల్లాలో అడపాదడపా ఎక్కడో ఒకచోట పేలుళ్లు సంభవిస్తూనే ఉన్నాయి. దీపావళి పండుగ సీజన్ ఆరంభం నుంచే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు అధికారులు హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఆ తర్వాత షరామామూలై పోయింది. అనుమతులు తీసుకోకుండా టపాసుల తయారీ చేస్తుండటం, కనీస ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇలాంటి ఘాతుకాలు జరుగుతున్నాయి.



పొర్లుకట్ట వద్ద బాణసంచా తయారుచేస్తున్న కూలీలు





నెల్లూరు శివార్లలోని కల్లూరుపల్లి వద్ద బాణసంచా పేలుడు జరిగిన గోదాము ఇదే!

ఆనందం నింపేనా..

అగ్గి రాజేసేనా!?

జిల్లావ్యాప్తంగా ఇష్టానుసారంగా బాణసంచా తయారీ కేంద్రాలు

నిర్దేశిత స్టాక్‌కు మించి నిల్వలు, విక్రయాలు

నిబంధనలు పాటించని లైసెన్స్‌దారులు

గత అనుభవాల పాఠం నేర్వని అధికార యంత్రాంగం

శాఖల మధ్య సమన్వయ లోపమే కారణమా!?

గాలిలో టపాసుల తయారీ కూలీల బతుకులు

ఇప్పటికైనా మేల్కొనకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదు!

దీపావళి వస్తోందంటే అందరికీ భలే సంబరం. పండుగ రోజున చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతిఒక్కరూ బాణాసంచా కాల్చి ఆనందంగా గడుపుతారు. ఇంతవరకు బాగానే ఉన్నా బాణాసంచా తీయారీ, గోదాముల్లో నిబంధనలు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 31వ తేదీన దీపావళి పండుగ కాగా, నెల మొదటి వారం నుంచే టపాసుల తయారీ జిల్లావ్యాప్తంగా జోరందుకుంది. చుచ్చిబుడ్డీలు, నెల్లూరు గన్‌లు, తాటాకు టపాసులు, ఇలా అనేక రకాల టపాసులను కూలీలు క్షణం తీరిక లేకుండా రాత్రింబవళ్లు పనిచేస్తూ తయారు చేస్తున్నారు. మరి తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాలు, గోదాములు అనుమతులు పొందిన ప్రాంతాల్లోనే ఉన్నాయా.. అనుమతించిన మోతాదులోనే నల్ల మందును వ్యాపారులు నిల్వ ఉంచుతున్నారా.. కూలీల భద్రత కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.. నిబంధనలు పాటిస్తున్నారా.. ఈ ప్రశ్నలన్నిటికీ అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, కమర్షియల్ ట్యాక్స్ ఇలా ఏ శాఖ అధికారుల వద్ద కూడా సమాధానం కరువవుతోంది. అసలు ఎవరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారులు నిబంధనలు గాలికి వదిలి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

● అనుమతులకు మించి నిల్వలు

అగ్నిమాపక శాఖ అధికారుల సమాచారం మేరకు నెల్లూరు నగర పరిసర ప్రాంతాల్లో 3 గోదాములు ఉన్నాయి. నగరంలోని పొర్లుకట్ట, కావలి, ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో 8 టపాసుల తయారీ కేంద్రాలు ఉన్నాయి. 16 షాపులకు రెన్యువల్ లైసెన్సులు ఉండగా పండుగకు ముందు టెంపరరీగా జిల్లావ్యాప్తంగా 400లకుపైగా దుకాణాలకు అనుమతులు ఇస్తారు. అయితే గోదాముల్లో అనుమతుల మేరకే సరుకు నిల్వ ఉంచాలి. గోదాములు, దుకాణాల్లో 10 కేజీల నుంచి 1500 కేజీల వరకు నిల్వ కోసం అధికారులు అనుమతులు ఇస్తారు. అయితే, వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తూ వేల కిలోల సరుకును నిల్వ ఉంచి అమ్మకాలు జరుపుతున్నారు. అధికారిక లెక్కల జిల్లాలో 8 తయారీ కేంద్రాలని చెబుతున్నా వాస్తవ రూపేణా పందుల సంఖ్యలోనే తయారీ కేంద్రాలు ఉన్నాయి. గుట్టుచప్పుడు కాకుండా రాత్రింబవళ్లు బాణాసంచా తయారు చేస్తున్నారు.

● అధికారుల తనిఖీలు శూన్యం

ఈ నెల మొదటి వారం నుంచే టపాసుల తయారీ కేంద్రాల్లో పనులు ప్రారంభమయ్యాయి. గోదాములు, దుకాణాల్లో టపాసుల అమ్మకాలు పది రోజుల ముందు నుంచే జోరందుకున్నాయి. అయితే, పలు శాఖల అధికారులు మాత్రం ఇప్పటివరకు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. వాస్తవంగా అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, కమర్షియల్‌ట్యాక్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి వ్యాపారులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. కానీ క్షేత్రస్థాయిలో అవేమీ జరగడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

- నెల్లూరు (క్రైం, ఆంధ్రజ్యోతి)

వలేటివారిపాలెంలోని ఓ ఆర్ఎంపీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు



కందుకూరులో డెంగ్యూ!

● నెల రోజుల్లో పదిమంది మృతి

జ్వరం అంటేనే కందుకూరువాసులు వణికిపోతున్నారు. రోజుల తరబడి జ్వరం తగ్గకపోవడంతో ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. తీరా అక్కడ జరిపిన నిర్ధారణ పరీక్షల్లో డెంగ్యూగా బయటపడుతోంది. నెలరోజుల వ్యవధిలో డెంగ్యూబారిన పడి పది మంది వరకు మృతి చెందినట్లు అంచనా. పారిశుధ్యం వ్యవస్థ అధ్వానంగా ఉండటంతోపాటు దోమల బెడద ఎక్కువగా ఉండటంతో జ్వరాలు వ్యాపిస్తున్నాయని నియోజకవర్గ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వలేటివారిపాళెంలోనూ చికెన్‌గున్యా, టైఫాయిడ్, డెంగ్యూ, సాధారణ జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు.

6



నేటి నుంచి పశుగణన

దాదాపు ఐదేళ్ల తర్వాత జిల్లాలో పశుగణన జరగనుంది. మూగజీవాల లెక్కలు తల్చేందుకు ఇంటింటికి వెళ్లి సర్వేచేసేలా కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ వివరాల ఆధారంగా పశువుల బాగోగులకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై చర్యలు తీసుకోనుంది. ఈ నేపథ్యంలో అఖిల భారత పశుగణన గోడపత్రికలను కలెక్టర్ ఆనంద్ గురువారం ఆవిష్కరించారు.



6

డ్యాం ముందు పూర్తికాని డైవర్షన్ వాల్ నిర్మాణం



ఇంకెంత కాలం!?

● 'సోమశిల'లో అభివృద్ధి పనుల సా..గదీత

అనంతసాగరం (ఆంధ్రజ్యోతి) : సోమశిల జలాశయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు సాగదీత ధోరణిలో జరుగుతున్నాయి. ఓ వైపు డ్యాంకు వరద ప్రవాహం కొనసాగుతుండగా మరోవైపు అడపాదడపా కురుస్తున్న వర్షాలతో నీటి నిల్వ 61 టీఎంసీలు దాటింది. ఇక 15 టీఎంసీలు చేరితే ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీరు దిగువకు వదలాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ తరుణంలో డ్యాం ముందు జరుగుతున్న అప్రాన్ పనుల్లో పురోగతి కనిపించడం లేదు. డైవర్షన్ వాల్ నిర్మాణం 50 శాతం కూడా పూర్తికాలేదు. రానున్న రోజుల్లో కురిసే వర్షాలతో పనులకు ఆటంకం కలిగే పరిస్థితి ఉంది. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ అభివృద్ధి పనులు త్వరితగతిన చేసేలా ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం అన్ని వర్గాల్లోనూ ఏర్పడుతోంది. కాగా, సోమశిలకు గురువారం ఉదయం 16,769 క్యూసెక్కుల వరద వస్తుండగా సాయంత్రానికి 20,207 క్యూసెక్కులుగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

డీఆర్వోగా ఉదయ భాస్కర్ రావు



నెల్లూరు (హర నాథపురం), అక్టోబరు 24 (ఆంధ్ర జ్యోతి) : జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా జే ఉదయ్ భాస్కర్ రావును నియమి స్తూ రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం డీఆర్వోగా పనిచేస్తున్న లవన్నను జీఏడీలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొనారు. ఉదయభాస్కర్ రావు పశ్చిమ గోదావరి జిల్లా డీఆర్వోగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు.

నెల్లూరులో అందరూ చూస్తుండగానే

ఆటో మెకానిక్ దారుణ హత్య

7లో



పాఠశాలల నిర్వహణకు

రూ.2.87 కోట్ల మంజూరు

విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయింపు

కేజీబీవీల్లోనూ అభివృద్ధి పనులు

38 ఎంఆర్‌సీలకు రూ.49.40 లక్షలు

ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి

6లో

డీఈవోగా బాలాజీరావు

● కృష్ణా జిల్లాకు రామారావు బదిలీ



నూతన డీఈవో బాలాజీరావు

నెల్లూరు (విద్య), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరుజిల్లా నూతన విద్యాశాఖాధికారిగా డాక్టర్ రాజా బాలాజీరావు నియమితులయ్యారు. ప్రస్తుత డీఈవో పీవీజే.రామారావును కృష్ణా జిల్లాకు బదిలీ చేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో డీఈఓగా బాధ్యతలు చేపట్టిన రామారావు పదినెలలపాటు సేవలందించారు. సాధారణ బదిలీల్లో భాగంగా రామారావును కృష్ణాకు, డాక్టర్ రాజా బాలాజీరావును నెల్లూరుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రకాశం జిల్లా కొండేపి మండలం నెన్నూరుపాడు గ్రామానికి చెందిన బాలాజీరావు పల్లిపాడు డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పదోన్నతుల్లో భాగంగా నెల్లూరు రెగ్యులర్ డీఈఓగా నియమితులైన ఆయన మరో రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా బాలాజీరావు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ పల్లిపాడు డైట్‌లో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న తనకు డీఈవోగా పదోన్నతి లభించిందని పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికకాలం పనిచేసిన అనుభవం ఉండటంతో అందరితో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. అందరి సహకారంతో జిల్లాలో పాఠశాల విద్యను బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని క్వార్ట్జ్, సిలికా క్వారీలను నడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఖనిజాలను ఇష్టానుసారంగా దోపిడీ చేయడంతో కూటమి ప్రభుత్వం అన్నీ క్వారీల్లో తవ్వకాలను నిలుపుదల చేసింది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్వారీల యజమానులు అనుమతుల కోసం ప్రభుత్వానికి పలుమార్లు విన్న వించుకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. కఠిన నిబంధనలతో అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. దీంతో ఉన్నతాధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు.

క్వార్ట్జ్, సిలికాకు

పచ్చజెండా

కఠిన నిబంధనలతో క్వారీలకు అనుమతులు

జిల్లాలో తెరుచుకోనున్న దాదాపు 150 క్వారీలు

నెల్లూరు (వెంకటేశ్వరపురం), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గూడురు, చిల్లకూరు ప్రాంతాల్లో దాదాపు 80 సిలికా క్వారీ లీజులు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 180 క్వార్ట్జ్ లీజులు ఉన్నాయి. వైసీపీ హయాంలో ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపినందుకు పలు క్వారీల యజమానులకు రూ.కోట్లలో పెనాల్టీ వేశారు. కొందరిపై కేసులూ నమోదు చేశారు. ఇలాంటి క్వారీలకు ప్రస్తుతం కూడా అనుమతులు ఇచ్చేది లేదని ఉత్వర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 30 క్వారీలపై పలు కేసులు, పెనాల్టీలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని మినహాయిస్తే క్వార్ట్జ్ 150, సిలికా 80 క్వారీలకు కొన్ని రోజుల్లో అనుమతులు ఇవ్వనున్నారు.

● పరిశీలనకు నాలుగు బృందాలు

ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న సిలికా, క్వార్ట్జ్ క్వారీల పరిశీలనకు ప్రభుత్వం నాలుగు బృందాలను నియమించింది. ఇతర జిల్లాల అధికారులతో కూడిన ఈ బృందాలు రెండు రోజుల్లో జిల్లాలో పర్యటించనున్నాయి. సిలికా క్వారీల రెండు బృందాలు, క్వార్ట్జ్ క్వారీలను మరో రెండు బృందాలు

- మిగతా 6లో



మైనింగ్‌ను పరిశీలిస్తున్న రెవెన్యూ, పోలీస్ శాఖాధికారులు

ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్

రెవెన్యూ, పోలీసుల దాడులు

వాహనాల సీజ్, 12 మందిపై కేసు

తెర వెనుక రాజకీయ నేతల మద్దతు

సైదాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామసాగరం గ్రామ ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై గురువారం రెవెన్యూ, పోలీస్ అధికారులు దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా తెల్లరాయి వెలికి తీసేందుకు సిద్ధంగా ఉన్న హిటాచీ మిషన్, జేసీబీ,

- మిగతా 6లో



ప్రతిష్ఠకు పెన్నా జలాలు

నెల్లూరులోని పప్పులవీధిలో నూతనంగా నిర్మించిన సౌభాగ్య సరస్వతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు గురువారం ఉదయం తీర్థ సంగ్రహణం వైభవంగా జరిగింది. 600 మందికిపైగా మహిళా భక్తులు తల్పగిరి రంగనాథస్వామి ఆలయ ఘాట్ నుంచి కలిశాల్లో పెన్నాజలాలు నింపుకుని మేళతాళాలతో ఊరేగింపుగా సౌభాగ్య సరస్వతి ఆలయానికి చేరుకున్నారు. కలిశాల్లోని పెన్నా జలాలతో నూతన విగ్రహాలకు అభిషేకాలు చేశారు. కాగా, ప్రతిష్ఠ ఉత్సవాలకు గురువారం రాత్రి అంకురార్పణ జరిగింది. స్వామి అనుజ్ఞ, మహాసంకల్పం, గణపతి పూజ, పుణ్యాహావచనం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్తికా పూజ, అఖండ దీపస్థాపన, జల, క్షీరాధివాసాలు జరిగాయి. అనంతరం కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి, తిరుపతి శక్తి పీఠాధిపతి రమ్యానంద భారతీ అనుగ్రహ సంభాషణం జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయ ప్రధాన అర్చకులు మాచవోలు రమేష్‌శర్మ, మేనేజర్ మాచవోలు అనురాధ, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

- నెల్లూరు సాంస్కృతికం,(ఆంధ్రజ్యోతి)

నీరు ఇలా.. వెళ్లేదెలా!?

చాగొల్లు రైల్వే గేటు వద్ద నిర్మించిన అండర్ పాస్ బ్రిడ్జి ఇటీవల కురిసిన వర్షాలతో నిండిపోయింది. సుమారు బ్రిడ్జి నిండా 5 అడుగుల మేర నీరు నిలిచింది. ఈ సమస్యతో రైతులు గేటు ఆవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. దుక్కిదున్ని వరి నార్లు పోసుకునే సమయంలో ట్రాక్టర్లు వెళ్లాలంటే నీటిలో మునిగిపోతాయని ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి నిర్మించారు కానీ వర్షపు నీరు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లే వెసులుబాటు కల్పించలేదని రైతులు రైల్వే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- ఉలవపాడు, (ఆంధ్రజ్యోతి)



నీళ్లతో నిండిన రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి

మత్స్యకారుల వెలుగు జువ్వలదిన్నె

● హార్బర్ నిర్మాణంతో బహుళ ప్రయోజనాలు ● మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు ● స్థానికులకు ఉపాధి, ఆర్థిక పురోభివృద్ధి



జువ్వలదిన్నె వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మాణ ప్రాంతం (ఫైల్)

కావలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారుల చిరకాల వాంఛ బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అందుబాటులోకి రానుంది. 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వంలో పురుడు పోసుకున్న ఈ పనులు మరలా కూటమి ప్రభుత్వంలోనే ప్రారంభం అయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.288 కోట్లను మంజూరు చేశాయి. నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు కేంద్రం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం 70ఎకరాల భూమిని సేకరించి నిర్మాణానికి అప్పగించింది. 2019, జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హార్బర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఐదేళ్లకు నిర్మాణం దాదాపు పూర్తి చేసుకోవటంతో ఆగస్టు 30న ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఈ హార్బర్‌ను ప్రారంభించారు.

● ప్రయోజనాలు ఇలా..

జువ్వలదిన్నెలో హార్బర్‌తో మత్స్యసంపదను నిల్వ చేసేందుకు శీతల గిడ్డంగులు, పడవలకు అవసరమైన డీజిల్ సరఫరాకు పెట్రోల్ బంకు ఏర్పాటు, చేపలు ఆరబోసుకునేందుకు ప్లాట్‌ఫారాలు, వాటిని నిల్వ చేసుకునేందుకు గోదాములు, మత్స్యకారులు విశ్రాంతి గదులను నిర్మించారు. అంతేగాక మత్స్య సంపదను విక్రయించేందుకు వీలుగా హార్బర్ జెట్టీ వద్దకు వేట పడవలను తీసుకొని రావచ్చు. వేట సాగించి అలసిన మత్స్యకారులు అక్కడే విశ్రాంతి తీసుకోవచ్చు. అంతేకాదు.. ఈ ప్రాంత మత్స్యకారులు ఇతర రాష్ట్రాల పడవలకు డ్రైవర్లుగా కూడా వెళ్లవచ్చు. హార్బర్ వద్ద కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు చూసుకుని వెళ్లవచ్చు. మత్స్యసంపద అంతా ఒకే ప్రాంతంలో ఉండటంతో వ్యాపారులు అధికసంఖ్యలో కొనుగోలు చేసే అవకాశం ఉంది. పోటీతత్వంతో మత్స్యసంపదకు గిట్టుబాటు ధర లభిస్తుంది. ధర లేకుంటే శీతల గిడ్డంగులలో నిల్వ చేసుకోవచ్చు. ఇలా ప్రత్యక్షంగా.. పరోక్షంగా 10 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. బోట్ల కొనుగోలుకు బ్యాంకు రుణాలతోపాటు రాయితీ అవకాశాలు కూడా ఉన్నాయి.



జెట్టీ వద్ద వలలు అల్లుకుంటున్న స్థానిక మత్స్యకారులు

మత్స్యకారులకు ఓ వరం

జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం జిల్లా మత్స్య కారులకు ఓ వరం. పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే మత్స్యకారుల పడవలు నిలుపుకో వటమేగాక అదనపు అవకాశాలు లభిస్తాయి. మత్స్యసంపదను తెచ్చుకుని గిట్టుబాటు ధరలు వచ్చే వరకు నిల్వ చేసుకోవచ్చు. రాయితీపై పడవలు, వలలు, ఇంజన్లు అందించే అవకాశంతో అభివృద్ధి చెందుతారు.



- కొండూరు పోలిశెట్టి, ఆఫ్కాబ్ మాజీ చైర్మన్, ఇస్కపల్లి

ఉపాధితో వలసలు నివారణ



ప్రస్తుతం గంగపుత్రులు జీవనోపాధికి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. హార్బర్ నిర్మాణంతో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి వలసలు నివారించవచ్చు. మత్స్యసంపదకు గిట్టుబాటు ధరలు లభిస్తే మత్స్యకారుల జీవనవిధానంలో వెలుగులు రానున్నాయి.

- వాయిల చిట్టిబాబు, తాటిచెట్లపాలెం



జెట్టీ వద్ద స్థానిక పడవలు



జెట్టీ వద్ద ఆగి ఉన్న ఇతర ప్రాంతాల బోట్లు

● 21 నుంచి వినియోగంలోకి..

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జెట్టీని 1250 బోట్లు ఆగేలా నిర్మించారు. ప్రస్తుతం అక్కడ బోట్లు తాత్కా లికంగా ఆగు తున్నా.. తుది నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదు. మత్స్యకారుల దినోత్సవం నవంబరు 21నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు, పాలకులు ఉన్నారు. పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే మత్స్యకారుల మత్స్యసంపదకు గిట్టుబాటు ధర లభ్యమై ఆర్థిక పురోభివృద్ధి చెందుతారు. ఈ హార్బర్‌లోనే మత్స్యసం పద వ్యాపారానికి వసతులు సమకూర్చుతుండటంతో వారి జీవన విధానంలో మార్పులొస్తాయి.

కష్టాలు తీరిపోతాయి

సముద్రంలో వేటకు వెళ్లి పడవలను ఒడ్డుకు చేర్చుకోవాలన్నా.. మత్స్యసంపదను తీసుకరావాలన్నా మత్స్యకారులు యజ్ఞం చేయాల్సి ఉండేది. హార్బర్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే మత్స్యకారుల కష్టాలు తొలగి గిట్టుబాటు ధర లభిస్తోంది. వేటలో మత్స్య సంపద తక్కువగా వస్తే అమ్ముకునేందుకు ఇబ్బందులు ఉండేవి. హార్బర్‌తో ఎంత మత్స్య సంపద వచ్చినా అక్కడే అమ్ముకునే వెసులుబాటు ఉంది.



- వాయిల శ్రీనుబాబు, తుమ్మలపెంట



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన పశుసంవర్థక శాఖ అధికారులు

నేటి నుంచి పశుగణన

● 15 అంశాలపై సర్వే ● అధికారులకు పూర్తయిన శిక్షణ

నెల్లూరు (వ్యవసాయం, ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శుక్రవారం నుంచి పశుగణన ప్రా రంభం కానుంది. 2019లో సర్వే జరగ్గా ఐదేళ్ల తర్వాత ఇప్పుడు జరగనుంది. ఇప్పటికే జిల్లాలో 70 మంది సూపర్వైజర్లు శిక్షణ పొందారు. ఒక్కొక్కరు గ్రా మాల్లో రెండు వేల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో 3వేల ఇళ్లు సర్వే చేయాలనేది లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఒక్కో సూపర్వైజర్ ఐదుగురు ఎన్యూమరేట ర్లను పర్యవేక్షిస్తారు. పాలు, కోడిగుడ్లు, మాంసం, వంటి దిగుబడి ఇలా 15 అంశాలపై సమాచారం సేకరిస్తారు. సచివాలయాల్లోని పశుసంవర్థక శాఖ సహాయకులు, పశువైద్యులు, గోపాలమిత్రలు కూడా సర్వే అధికారులతో ఉంటారు.

● సమగ్ర సమాచారం అందించాలి

పశువుల సమగ్ర సమాచారం అందించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. పశుసంవర్థక శాఖ రూపొందించిన గోడపత్రికలను గురువారం ఆయన తన చాంబర్‌లో ఆవిష్కరించి, మాట్లాడారు. పశుగణన కు సంబంధించి దేశం మొత్తం ప్రతి ఐదేళ్లకు ఒకసారి సర్వే జరుగుతుందని చెప్పారు. పశుసంవర్థక శాఖ జేడీ రమేష్ నాయక్ మాట్లాడుతూ పశుగణనతో పథ కాల రూపకల్పన జరుగుతుందని, అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ అధికారులు సోమయ్య, నాగమణి, రామ చంద్రారెడ్డి, మంజునాథ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే పరిహారం

● టీజీపీ రాపూరు ఎస్‌డీసీ ప్రేమ్‌కుమార్

నెల్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : భూసేకరణ చట్టం-2013, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మాత్రమే కండలేరు ముంపు ప్రాంతమైన గుండవోలు గ్రామంలోని సీజేఎఫ్ఎస్, డీకేటీ భూములకు పరిహారం చెల్లిస్తామని టీజీపీ రాపూరు యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్‌కుమార్ ఓ ప్రక టనలో తెలిపారు. 'ఇదేం వింత సామీ' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో మంగళ వారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. 99.56 ఎకరాలకు కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చామని, అందులో 78.14 ఎకరాలు నూతనంగా ముంపునకు గురవుతున్నట్లు టీజీపీ ఎస్ఈ రిక్విజిషన్ ఇచ్చినట్లు వెల్లడిం చారు. మరో 29.50 ఎకరాలకు గతంలోనే రిక్విజిషన్ ఇచ్చినప్పటికీ పరి హారం మాత్రం ఇవ్వలేదని రికార్డుల ఆధారం తెలుస్తోందని వివరించారు. ఇందుకు సంబంధించి రైతులు పరిహారం కోసం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారని, పట్టా భూములతో సమానంగా పరిహారం చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ భూములకు సంబంధించి ప్రాథమిక ప్రకటనను పారదర్శకంగా జారీ చేశామని, ఎవరికైనా వీటిపై అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లో తెలియజేయవచ్చునని సూచిం చారు. ఎటువంటి అభ్యంతరాలు లేని భూములకు మాత్రమే చివరగా అవార్డు చేసి పరిహారం చెల్లిస్తామని ఎస్‌డీసీ స్పష్టం చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్

(5వ పేజీ తరువాయి)

రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. అక్కడ పని చేస్తున్న 12మందిపై పోలీస్‌లకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ఐ కాంతి కుమార్ మాట్లాడుతూ వాహనాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న అమర్‌నాథ్‌రెడ్డితో పాటు మరో 11 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వైసీపీకి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి వెనుక నెల్లూరుకు చెందిన గతంలో వైసీపీలో ఉండి ప్రస్తుతం టీడీపీలో ఉన్న ఓ నేత మద్దతుతోనే ఈ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

పచ్చజెండా

(5వ పేజీ తరువాయి)

పరిశీలించేట్లు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న క్వారీల్లో ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది? అనేది పరిశీలించనున్నారు. అలాగే, ప్రతీ క్వారీ దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం, ఖనిజాలు తరలించే వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ ఏర్పాటు వంటి నిబంధనలను ఈ బృందాలు అమలు చేయించనున్నాయి. చిన్న...చిన్న అపరాధ రుసుములు చెల్లించాల్సి క్వారీలతో వాటిని కట్టించి అనుమతులు ఇచ్చేలా కూడా ఈ బృందాలు పనిచేయనున్నాయి. అన్నీ క్వారీల పరిశీలన పూర్తయిన తరువాత నివేదికను రాష్ట్ర ఉన్నతా ధికారులకు అందజేస్తారు. ఆ తరువాత క్వారీలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయనుంది. కాగా, కొన్ని నెలలుగా మూతపడిన క్వారీలు తిరిగి తెరుచుకోనుండటంతో క్వారీల యజమానుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

కందుకూరును వణికిస్తున్న డెంగ్యూ

● పెరుగుతున్న బాధితులు, మృతుల సంఖ్య

● కానరాని నియంత్రణ చర్యలు ● గ్రామాల్లో అధ్వానంగా పారిశుధ్యం



కందుకూరులో చేతిపంపు వద్ద మురుగు

కందుకూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : డెంగ్యూ వణికిస్తోంది. జ్వరం అంటేనే ప్రజలు హడలిపోతు న్నారు. కందుకూరు నియోజకవర్గంలో నెలరోజుల వ్యవధిలో పది మందికిపైగా డెంగ్యూ లక్ష ణాలతో మృత్యువాత పడ్డారు. సాధారణ జ్వరంగా మొదలై నాలుగైదు రోజుల్లో డెంగ్యూ లక్షణాలు బయటపడుతున్నాయి. ఇటీవల కందుకూరు మండలం కంచరగుంట గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఇంటూరి వెంకటేశ్వర్లు, పందలపాడు గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి, కందుకూరు లోని దర్గాసెంటర్‌లో ఐదేళ్ల చిన్నారి డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. 15 రోజుల వ్యవధిలో పట్టణంలోని పలుప్రాంతాలలో మరో ముగ్గురు డెంగ్యూ లక్షణాలతోనే మృతి చెందారు. డెంగ్యూ లక్షణాలు ప్రారంభమయ్యాక శరీరంలోని అవయవాలు ఒక్కొక్కటి దెబ్బతింటూ మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీస్తున్నాయని దీంతో ఎంతప్రయ త్నించినా ప్రాణాలు కాపాడలేకపోతున్నట్లు డాక్టర్లు చెబుతున్నా రు. డెంగ్యూకు కారణమయ్యే దోమల్లోనే మల్టీ ఆర్గాన్ ఫెయి ల్యూర్‌కు దారితీసే వైరస్ ఉంటున్నట్లు వివరిస్తు న్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యపరీక్షలు, మందుల పేరుతో కనీసం ఆరేడు వేల రూపాయ లకు తక్కువ కాకుండా బిల్లులు వేస్తున్నారని సామాన్య ప్రజా నీకం వాపోతోంది. దీంతో ఆర్ఎం పీలు, పీఎంపీలపైనే ఆధారపడు తుండటం కూడా తీవ్రతను పెంచుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

● నివారణ చర్యలు శూన్యం

జ్వరపీడితులు విపరీతంగా ఉండటమేగాక డెంగ్యూ లక్షణాలతో మరణాలు సంభవిస్తున్నా నివారణ చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయి. పారిశుధ్యం మెరుగు, దోమల నివారణ చర్యలు చేపట్టడం లేదు. డెంగ్యూకు కారణమయ్యే దోమల లార్వా నిర్మూల నకు కనీసచర్యలు చేపట్టడం లేదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామ పంచాయతీలకు ఇటీవల ఆర్థిక సంఘం నిధులు విడుదలైనా ప్రజా ప్రతినిధులు పారి శుధ్యం గురించి పట్టించు కుంటున్న దాఖలాలు లేవు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పారి శుధ్య పరిస్థితులు మెరుగుపరచటం, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిం చటం వంటి కార్యక్రమాలు కూడా చేపట్టడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నియోజకవర్గంలో పారిశుధ్య మెరు గునకు చర్యలు చేపట్టడంతో పాటు దోమల నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వణికిపోతున్న వలేటివారిపాళెం!



వలేటి వారిపాలెం (ఆంధ్రజ్యోతి) : కాకర్లవారిపాలెం, చిన్నఅమ్మపాలెం చుండి గ్రామాలలో చికిన్‌గున్యా, టైఫాయిడ్, డెంగ్యూ, సాధారణ జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అమ్మపాలెం, కాకర్లవారిపాలెం గ్రామాల్లో ఏ ఇంటిలో చూపినా ఒకరిద్దరు జ్వరపీడితులు మంచం పట్టారు. వలేటివారిపాలెంలో ఉన్న ఆర్ఎంపీ ఆసుపత్రులు జ్వరపీడుతులతో కిటకిటలాడుతున్నాయి. తీవ్ర జ్వరంతోపాటు కీళ్లనొప్పులు, ఒంటి నొప్పులు, దద్దుర్లతో జనం అల్లాడిపోతున్నారు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నా పెద్దా తేడా లేకుడా వైరల్, చికిన్ గున్యా జ్వరాలు చుట్టుముట్టాయి. ఇంట్లో ఒకరికి జ్వరం సోకితే ఇంటిల్లపాదికి వ్యాపిస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కాకర్లవారిపాలెం, అమ్మపాలెం గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. కాలువల్లో మోకాలి లోతున పచ్చిగడ్డి పెరిగి మురుగు నీరు ముందుకు కదలడంలేదు. అంతేగాక ఇళ్ల ముందున్న కుంటలు దోమలకు ఆవాసాలుగా మారిపోయాయి. కాకర్లవారిపాలెంలో వైద్యాధికారులు తూతూమాత్రంగా వైద్యశిబిరం నిర్వహించి చేతులు దులుపేసుకుంటున్నారు. కనీసం నిర్ధారణ పరీక్షలు కూడా చేయడం లేదు. అలాగే, ప్రజలకు అవగాహన కల్పించిన దాఖలాలూ లేవు. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి అమ్మపాలెం, కాకర్లవారిపాలెం, చుండి గ్రామాల్లో వైద్యశిబిరం నిర్వహించి, జ్వరాలను అదుపులోకి తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలల నిర్వహణకు

రూ.2.87 కోట్ల మంజూరు

● కేజీబీవీల్లోనూ అభివృద్ధి పనులు

● ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి

నెల్లూరు(విద్య), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పాఠశాలల నిర్వహ ణకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని సమగ్ర శిక్షాభియాన్ అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సీహెచ్.ఉషారాణి తెలిపారు. గురువారం ఎస్ఎస్ఏ కార్యాలయంలో ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. జిల్లాలోని 2,498 పాఠ శాలలకు రూ.2,87,35,000 విడుదలై నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలకు నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. అలాగే 38 ఎంఆర్‌సీలకు ఒక్కో దానికి రూ.1.30 లక్షల చొప్పున మొత్తం 49.40 లక్షలు విడు దలై నట్లు తెలిపారు. 'ఈ నిధులను ఎమ్మార్సీ నిల్వ ఖాతాకు రూ.30 వేలు, కంటిం జెన్సీ కింద రూ.40 వేలు, టీఎల్ఎం గ్రాంట్ కు రూ.30వేలు, మీటింగ్ టీఏకు రూ.30వేలు కేటాయించారు. కేటాయించిన వాటిని కరెంట్ బిల్లుల చెల్లిం పులు, ఎమ్మార్సీల నిర్వహణ, మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్వహణకు వినియోగించాలి. అలాగే టీఎల్ఎం గ్రాంట్‌ను పుస్తకాలు కొనుగోలుకు, మం డల స్థాయిల్లో కార్యక్రమాలు, పోటీల నిర్వహణకు ఉపయోగించాలి. కంటింజెన్సీ గ్రాంట్‌ను ఇంటర్నెట్ చార్జీల చెల్లింపులు, అవసరమైన సామగ్రి కొనుగోలుకు, మైనర్ రిపేర్లకు విని యోగించాలి. అలాగే సీతారామ పురం, లింగసముద్రం, కావలి, కలిగిరి, వివిపాళెం, ఏఎస్‌పేట, ఉలవపాడు, మర్రిపాడు, గుడ్లూరులలోని కేజీబీవీల్లో నూతన కంప్యూటర్ గదులు నిర్మాణానికి ఒక్కొక్క దానికి రూ.18.50లక్షలు కేటాయించారు. వీటితోపాటు వీవీపాళెం, గుడ్లూరు, కావలి, మర్రిపాడు కేజీబీవీల్లో లైబ్రరీ గదుల నిర్మాణానికి ఒక్కొక్కదానికి రూ.23.10 లక్షలు, వీవీపాళెం కేజీబీవీకి సైన్స్‌ల్యాబ్ నిర్మాణానికి రూ.18.50 లక్షలను కేటాయించారు. ఈ నిధులతో పనులన్నీ వేగవంతం చేసి నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశాం' అని ఆమె అన్నారు.



అధ్వానంగా ఆర్అండ్‌బీ, పీఆర్ రోడ్లు

- మట్టిరోడ్లను తలపిస్తున్నవైనం
- తరచూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- తాత్కాలిక మరమ్మతులు చేయాలంటున్న మండల ప్రజలు

జలదంకి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లపై ఉన్న గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జలదంకి-తెల్లపాడు ఆర్అండ్‌బీ రోడ్డు రెండులైన్ల రోడ్డుగా మార్పు చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టరు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మధ్యలోనే పనులు నిలిపివేశారు. రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఉండటంతో ప్రయాణికులు నరకం చూస్తున్నారు. బ్రాహ్మణక్రాక నుండి కమ్మవారిపాలెం, చామదల గ్రామాలకు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుపై ప్రయాణం ప్రయాణికులకు కన్నీళ్లు తెప్పిస్తోంది. మరమ్మతులకు నోచుకోకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే 11వమైలు నుండి బ్రాహ్మణక్రాకు వెళ్లే పీఆర్ రోడ్డు అయితే మరీ అధ్వానంగా ఉంది. తారురోడ్డు కాస్తా మట్టిరోడ్డుగా మారిపోయింది. జలదంకి నుండి ఎల్.ఆర్అగ్రహారంకు వెళ్లాలంటే 167 బిజి నెంబరు జాతీయ రహదారి పరిస్థితి అలాగే ఉంది. జలదంకిలోని గట్టుపల్లి రోడ్డు సమీపంలో కావలి-ఉదయగిరి ఆర్అండ్‌బీ రోడ్డుపైన అడుగులోతున పెద్ద గుంత ఏర్పడింది. చాలారోజులు అవుతున్నా ఆర్అండ్‌బీ అధికారులు దీన్ని పూడ్చే ఏర్పాటు చేయడం లేదు. కనీసం ప్రమాద సూచిక కూడా ఏర్పాటు చేయలేదు. ఇటీవల కురిసిన వర్షంతో అందులో నీరునిలిచి మరింత ప్రమాదకరంగా ఉంది. 9వమైలు నుండి బ్రాహ్మణక్రాక వరకు ఇలానే ఉంటే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో తాత్కాలిక మరమ్మతు చేపట్టడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఈ గుంటలను పూడ్చాలని ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు.


ఎల్ఆర్ అగ్రహారం రోడ్డు మలుపు వద్ద ఏర్పడిన పెద్ద గుంత

పొగాకు నష్టాలపై అవగాహన

సీతారామపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పొగాకు వాడితేకలిగే నష్టాలపై పీహెచ్‌సీ వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో గోడ పత్రికలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం రత్తమ్మ, హెచ్ఎం శ్రీనివాసులు, ఆశా వర్కర్ వసంత పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పని చేయాలి

లింగసముద్రం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేస్తే ప్రభుత్వం నిర్దేశించిన రూ.300ల కూలీ డబ్బులు వస్తాయని కందుకూరు ఉపాధిహామీ ఏపీడీ బాబూరావు తెలిపారు. గురువారం ఆయన ఎర్రారెడ్డిపాలెంలో కుంట పూడికతీత, పెంట్రాల పంచాయతీ చీమలపెంటలో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను ఆయన ఏపీఓ షేక్ నమీర్‌బాషాతో కలిపి పరిశీలించారు. బోగస్ మస్టర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈసీ చిన కోటయ్య, ఎఫ్ఏలు నారాయణ, దార్ల మధు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

ఉలవపాడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):రాజుపాలెం జంక్షన్ వద్ద చిన పట్టపుపాలెం ప్రయళకావేరి శివ మద్యం అమ్ముతుండగా అతని వద్ద నుంచి 54 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అంకమ్మ తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేశామన్నారు.

నష్టపోయిన వారందరికీ పరిహారం: ఎమ్మెల్యే కాకర్ల

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): 167-బీజీ జాతీయ రహదారి నిర్మాణంలో ఇళ్లు, స్థలాలు నష్టపోయిన వారందరికీ సకాలంలో నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం దుత్తలూరు సెంటర్‌లో సీతారామపురం-దుత్తలూరు వరకు జరుగుతున్న జాతీయ రహదారి, ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కాకర్ల మధు, లింగాల నాగిరెడ్డి, వెంకటేశ్వ రరెడ్డి, హనుమంతు నాయుడు, తహసీల్దారు నాగరాజు పాల్గొన్నారు.

- కలిగిరి : పట్టణానికి కూడా బైపాస్ మార్గం ఏర్పాటు చేయాలని టీడీపీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన బైపాస్ మార్గానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి, బి.వి రామారావు, పూసాల వెంగపనాయుడు, మొక్కా హజరత్ బాబు, బుజ్జయ్య పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకర్ల

పనితీరును బట్టి పార్టీ పదవుల్లో ప్రాధాన్యం : ఎమ్మెల్యే దగుమాటి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

కావలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కోసం ఎక్కువగా కృషి చేసిన వారికి పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడి పిలుపును అదృష్టంగా భావించి ప్రతిఒక్కరూ తమ పరిధిలోని ఓటర్లలో 50శాతం లక్ష్యంగా టీడీపీ సభ్యత్వం చేసి రాష్ట్రంలోనే కావలి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండేలా చూడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని నారాయణ కల్యాణ మండపంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలకు టీడీపీ సభ్యత్వ నమోదుపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నవారికి పార్టీపరంగా కలుగు ఉపయోగాలను క్యాడర్‌కు తెలియచేస్తూ ఎవరి స్థాయిలో వారు సభ్యత్వ నమోదు చేయించాలన్నారు.

- **గత పాలకులతో నిర్లక్ష్యంతో..**

జాతీయ రహదారి, సముద్ర తీరం వెంబడి ఉన్న కావలి నియోజకవర్గానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదంటే గత పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో కలిసి కావలిని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పార్లమెంట్ పరిశీలకుడు కార్తీక్ సభ్యత్వ నమోదుపై డిజిటల్ స్క్రీన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బీద గిరిధర్, అన్నదాత మణి, పమిడి రవికుమార్‌చౌదరి, గుత్తికొండ క్రిషోర్, జ్యోతిబాబూరావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పాలిశెట్టి, పోతుగంటి అలేఖ్య, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మలిశెట్టి విజయలక్ష్మీ, ఆవుల రామకృష్ణ, మొగిలి కల్లయ్య, మాలేపాటి నాగేశ్వరరావు, హనుమంతరావు , బండి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల మెగా రక్తదాన శిబిరం

కావలి, అక్టోబరు24 (ఆంధ్రజ్యోతి): పోలీస్‌అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం కావలి డీఎస్పీ కార్యాలయంలో వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పోలీస్‌లు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో మీసేవ షౌండేషన్, రహీం చారిటబుల్ ట్రస్ట్, గుడ్‌మెన్స్ చారిటబుల్ ట్రస్ట్, ప్రియదర్శిని మహిళామండలి సభ్యులు పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు 150మంది పాల్గొని రక్తదానం చేశారు. ఏరియావైద్యశాల రక్తనిధి కేంద్ర సిబ్బంది, రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్ర సిబ్బంది రక్తసేకరణ చేపట్టారు. ప్రతి ఏటా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐలు ఎండీ ఫిరోజ్, శ్రీనివాస రావు, రాజేశ్వరరావు, పాపారావు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు వినయకుమార్, మహ్మద్ అబ్దుల్ హలీమ్, సోమిశెట్టి బ్రహ్మయ్య, ఎస్‌కే ఖాదర్‌బాషా, రెడ్‌క్రాస్ కన్వీనర్ రవిప్రకాష్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, డాక్టర్ విజయరాణి పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో కావలి డీఎస్పీ తదితరులు

బీజేపీలోకి అమరా సుబ్బారావు


అమరా సుబ్బారావుకు బీజేపీ కండువా కప్పుతున్న బ్రహ్మానందం, సత్యం

కావలి టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ వస్త్ర వ్యాపారి ఏపీ జీఎస్టీ గ్రీవెన్స్ సెల్ మెంబర్ అమరా సుబ్బారావు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ సముదాయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం, నియోజకవర్గ కన్వీనర్ సీవీసీ సత్యంల సమక్షంలో ఆయన 30మంది అనుచరులుతో కలిసి బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో నేతలు సుధీర్, కిరణ్ పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన

ఉలవపాడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహార పెరటి తోటల పెంపకంతో కలిగే ప్రయోజనాలను కందుకూరు కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త నిహారిక వివరించారు. గురువారం కరేడు అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు సమతుల్య ఆహారం వాటి పోషక విలువ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆకుకూరలు, కూరగాయ విత్తనాలు, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో అరుణ, సూపర్‌వైజర్ నాగలక్ష్మీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

దుంపవారిల్లిలో పశు వైద్యశిబిరం

ఉదయగిరి రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): దుంపవారిపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా గురువారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులు, కోళ్లకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, జిల్లా పశు గణాభి వృద్ధి సంస్థ ఈవో శ్రీనివాసరావు, ఉదయగిరి ఏడీ శశిధర్, గండిపాళెం, పెద్దిరెడ్డిపల్లి అనూష, రాఘ వేంద్ర శర్మ, పశు సంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటిని సరఫరా చేయండి

- మున్సిపల్ కమిషనర్‌కు 36వ వార్డు ప్రజల వినతి

కావలి టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా తమ కాలనీకి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని తక్షణమే నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని 36వ వార్డు (వైకుంఠపురం) ప్రజలు గురువారం ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వైకుంఠపురం పెంకులఫ్యాక్టరీ రోడ్డు పరిసరాల్లో 200కు పైగా కుటుంబాలు నివాసముంటున్నామని చెప్పారు. అందరూ కూలీపనులు చేసుకునేవాళ్లమన్నారు. మున్సిపల్ ట్యాంకర్లతో జరిగే నీటి సరఫరా వారం నుంచి నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వీరి వెంట సీపీఎం నేతలు పెంచులయ్య, కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

'ప్రకాశం' విద్యార్థుల ప్రతిభ

కందుకూరు, అక్టోబరు 24: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఫైనలియర్ విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగాల ఎంపికలో ప్రతిభ చూపినట్లు కళాశాల టెక్నికల్ డైరక్టర్ విజయ్‌శ్రీనివాస్ గురువారం తెలిపారు. కళాశాలలో క్యూ స్పైడర్స్ కంపెనీ నిర్వ హించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో 31మంది ఉ ద్యోగాలకు ఎంపిక అవడం హర్షనీయం అని పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఎంపికల కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు సీహెచ్ రవికుమార్, డాక్టరు ఎం. లక్ష్మణరావు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జి మాధవరావు, మీరావలి, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పులు సవరించుకోండి

అల్లూరు, అక్టోబరు 24: రీసర్వే ప్రక్రియలో చోటు చేసుకున్న తప్పులను సవరించుకోవాలని తహసీల్దారు లక్ష్మీ నారాయణ తెలిపారు. నార్తుమోపూరులో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గతంలో చేపట్టిన రీసర్వే ప్రక్రియతో అనేక సమస్యలు ఏర్పడినట్లు ప్రజలు గ్రామసభల దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. వీటిని ఉన్నతాధికారుల వద్దకు తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు


రైతులకు ఈ-క్రాప్ నమోదు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఏడీఏ దేవసేనమ్మ

ఆత్మకూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మకూరు వ్యవసాయ సహాయ ఉప సంచాలకులు దేవసేనమ్మ తెలిపారు. ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాళెం, బట్టేపాడు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రస్తుత రబీ సీజన్‌కు అనువైన వరి రకాలు, విత్తనశుద్ధి, నారుమడుల పెంపకం, ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ-క్రాప్ నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు వ్యవసాయ సహాయకులు అర్చన, జాన్సీరాణి పాల్గొన్నారు.

కనుపూరు కాలువ రెగ్యులేటర్ పరిశీలన


కనుపూరు కాలువ పాత రెగ్యులేటర్‌ను పరిశీలిస్తున్న డీఈ అనిల్ కుమార్‌రెడ్డి

సంగం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సంగం బ్యారేజీకి దక్షిణం వైపు ఉన్న కనుపూరు కాలువ పాత హెడ్ రెగ్యులేటర్‌ను డీఈ అనిల్‌కుమార్‌రెడ్డి గురువారం పరిశీలించారు. రెగ్యులేటర్ ప్రారంభం వద్ద నీటి విడుదలకు అడ్డంకిగా ఉన్న మట్టికట్టలను పరిశీలించి తొలగించాలని ఏఈ బాలుకు సూచించారు. రైతులకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా కాలువను పరిశీలించినట్లు తెలిపారు. కాలువలో గుర్రపుడెక్క, పూడిక తొలగించేందుకు ఓఅండ్ఎం నిధుల కింద ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈ వినయ్ కుమార్, ఏఈ బాలు, సిబ్బంది ఉన్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి

ఉదయగిరి రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో అభ్యసన, పఠన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈవోలు మస్తాన్‌వలి, శ్రీనివాసులు సూచించారు. గురువారం పట్టణంలోని షబ్బీర్ కాలనీ ఉర్దూ, మండలంలోని అప్పసముద్రం ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మన బడి-మన భవిష్యత్తు పనులు, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేసి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, లియాఖత్ పాల్గొన్నారు.

ప్రజావేదిక ఏర్పాట్ల పరిశీలన


అధికారులు, నాయకులకు సూచనలిస్తున్న ఇన్‌చార్జి సీఈవో

అనంతసాగరం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనంతసాగరంలో ఈనెల 28న చేపడుతున్న ప్రజావేదిక పనులను జిల్లా ఇన్‌చార్జి సీఈవో మోహన్‌రావు గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమానికి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి హాజరుకానుండగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజలు సమస్యలు పరిష్కరించుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, టీడీపీ నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా
సబ్సిడీపై విత్తనాలు

- వడ్డి రాము, కందుకూరు మండల వ్యవసాయాధికారి



కందుకూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎరువుల కొరతను అధిగమించడంతోపాటు సబ్సిడీపై విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని కందుకూరు వ్యవసాయ అధికారి వడ్డి రాము అన్నారు.

? రబీ సీజన్‌లో రైతులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు

! మినుములో వీబీఎన్8 కరం మినీ కిట్లు కూడా ఉచితంగా అందజేస్తున్నాం. మండలానికి 4కిలోల మినీకిట్లు 380రాగా చేశాం. విత్తనశుద్ధికి సబ్సి డీపై 200 కిలోల ట్రైకోడెర్మావి రిడి సిద్ధం చేశాం. సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీకి సిద్ధం చేశాం

? శనగ సాగుకు ఇంకా సమయం ఉంది కదా ?

! ఈ ఏడాది మంచి అదనులో వర్షాలు కురిసి నందున నీరునిలిచే పల్లపు నేలల్లో మినహా మిగిలిన మిగిలిన నేలల్లో సాగు చే స్తే దిగుబడులొస్తాయి.

? మందుల సమస్య

! యూరియా, డీఏపీ నిల్వలు పెంచేలా చర్య తీసుకుంటున్నాం. పీఏసీ ఎస్‌ల కోటాను రైతుసేవా కేంద్రా లకు వచ్చేలా ఉన్నతాధికారులను ఒప్పించాం.

న్యూస్ బాక్స్

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ఆత్మకూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీకి సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు, అర్హులైన వారు శుక్రవారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యువో ఆదిలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆన్‌లైన్‌లో నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన వారిని ఎంపికచేసి మూడు నెలలు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమన్వయంతో సభ్యత్వ నమోదు

కందుకూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నుంచి ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమన్వయంతో చేయాలని ముస్లిం మైనారిటీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణ

కందుకూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక కృషి విజ్ఞానకేంద్రంలో నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం (డీఆర్‌సీ) ఆధ్వర్యంలో గురువారం గ్రామ రైతుసేవా కేంద్రాల సిబ్బందికి రబీ పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు ఏడీఏ డాక్టరు అనసూయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టరు ప్రసాద్‌బాబు, డీఆర్‌సీ ఏడీఏ లక్ష్మీ మాధవి, డీఎస్‌ఓ కల్లూరి శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు వెంకటేష్, జ్యోతి, వివేక్, శ్రీరంగ, ఏఓలు వి.రాము, హేమంత్ భరత్ కుమార్, రవికుమార్, గీతాకుమారి పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినం

కందుకూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు ఏడుకొండలు నరేంద్ర అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు రాజగోపాలబాబు, రామాంజనేయులు, షహనాజ్‌బేగం, నరేష్ రాజ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీ

వింజమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బొమ్మరాచెరువులో గురువారం నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రఘునాథ్, సచివాలయ పశు వైద్య అసిస్టెంట్ వీరశేఖర్ పాల్గొన్నారు.

నేటి నుంచి పశుగణన సర్వే

వరికుంటపాడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో శుక్రవారం నుంచి జాతీయ పశుగణన సర్వే నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి రాఘవేంద్రశర్మ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పశువులు, కుక్కలు, కోళ్ల వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.

రుణాల వసూళ్లపై దృష్టి

ఉదయగిరి రూరల్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొదుపు సంఘాల్లో పనిచేసే సీసీలు, వీవోఏలు, సంఘబంధ అధ్యక్షులు రుణాల వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలని ఏపీఎం సయ్యద్ ఖాజారంతుల్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి మరొకరికి అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో స్టేట్‌బ్యాంకు మేనేజర్ శివకృష్ణ, సీసీలు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

వరికుంటపాడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రావు తెలిపారు. ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశం జరుగుతుందన్నారు.